అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 22-3-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 29 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50







గంటలు

15 ప్రశ్నలు

మూడోసారి కవితను విచారించిన ఈడీ

న్యూఢిల్లీ : మద్యం కుంభకోణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను దాదాపు పది గంటలకు పైగా సుదీర్ఘంగా ఈడీ అధికారులు విచారించారు. మంగళవారం ఉదయం తుగ్లక్ రోడ్డులోని సీఎం కేసీఆర్ నివాసం నుంచి కవిత బయలుదేరుతూ పది ఫోన్లను, వాటికి సంబంధించిన ఐఎంఈఐ నెంబర్లను మీడియాకు చూపించారు. అక్కడ నుంచి కవిత ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈడీ కార్యాలయంలోని మూడో అంతస్తులో ఆమెను ఐదుగురు ఈడీ అధికారుల బృందం విచారించింది. కవిత విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. పోలీస్ బలగాలు మోహరించాయి.

ఉదయం 11.30 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు ఈడీ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. మొత్తం పది గంటలకు పైగా కవితను అధికారులు ప్రశ్నించారు. కవితపై రెండోరోజు 20 ప్రశ్నలు సంధించగా.. మంగళవారం 15 ప్రశ్నలు అడిగినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. కవిత వాడిన ఫోన్లను అధికారులకు అందజేయాలని కవితను సోమవారం నాడు ఈడీ అధికారులు ఆదేశించారు. దీంతో కవిత ఆ పది ఫోన్లను ఈడీకి సమర్పించారు. ఆ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాక.. అధికారులు అడిగిన ఫోన్లు ఇవేనా కాదా..? కవిత అవే ఫోన్లు తీసుకొచ్చారా..? లేదా అనేదానిపై మంగళవారం మొత్తం సెల్ ఫోన్ల గురించే విచారణ జరిగినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

సెప్టెంబర్ 2021 నుంచి ఆగస్టు 2022 వరకు కవిత 10 ఫోన్లు వాడి, ధ్వంసం కూడా చేసినట్టు ఈడీ అభియోగం ఉంది. ఈ కేసులో మొత్తం 36 మంది 170 ఫోన్లు మార్చారని ఈడీ అభియోగాలు ఉన్నాయి. స్పెషల్ కోర్టుకు దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ కంప్లైంట్‌లో కవిత 10 ఫోన్లు వాడినట్టు ఈడీ స్పష్టంగా తెలిపింది. అందుకే ఈడీ అభియోగం మేరకు కవిత 10 ఫోన్లను ఇవాళ అధికారులుకు ఇచ్చేశారు. రాత్రి 8 గంటల సమయంలో ...2లో

భారత వ్యతిరేక ముఠా..అంటూ కిరణ్ రిజిజు తీవ్రవ్యాఖ్యలు
లక్ష్మణరేఖ దాటుతోందని బెదిరింపు..
సీఈసీ నియామకాలపై సుప్రీం తీర్పుతో రగడ మొదలు..
రిటైర్డ్ జడ్జీలపైనా వివాదాస్పద వ్యాఖ్యలు

లక్ష్మణరేఖ

దాటుతున్నదెవరు?

న్యాయవ్యవస్థతో బాహాబాహీకి దిగిన కేంద్రం

భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టుతో మోడీ సర్కార్ బాహాబాహీకి దిగుతోంది. సందర్భం దొరికితే చాలు... న్యాయ వ్యవస్థపై నిందలు వేస్తోంది. కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటోందని సుప్రీంకోర్టుపై మాటల దాడి పెంచింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు ఎక్కడికి వెళ్లినా.. సుప్రీంకోర్టుపై విమర్శలు ఎక్కుపెట్టడమే పనిగా వ్యవహరిస్తున్నారు. సీఈసీ (చీఫ్ ఎలక్షన్ కమిషనర్), ఇతర సభ్యుల నియామకంపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడ్డాక, తన మాటల దాడిని కిరణ్ రిజిజు మరింత పెంచారు. పలు మార్లు 'సుప్రీంకోర్టు'ను టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు.





> ట్రిబ్యునల్స్ విషయంలో సుప్రీంకోర్టు విజయవంతమైన తీర్పులు వెలువరించింది. వీటిని కేంద్రం గాలికి వదిలేసింది. ట్రిబ్యునల్స్ ఏర్పాటు, సభ్యుల ఎంపిక, వాటి పాలనపై జాతీయ ట్రిబ్యునల్ కమిషన్ ఏర్పాటు చేయాలని సుప్రీం మూడు తీర్పులు వెలువరించినా, కేంద్రంలో చలనం లేదు.

న్యూఢిల్లీ : ఈనెల మార్చి 18న న్యాయవ్యవస్థపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు గర్హనీయం. రిటైర్డ్ జడ్జీలంతా భారత వ్యతిరేక ముఠాగా తయారయ్యారని, వారిని వదిలిపెట్టమంటూ బెదిరింపులకు దిగారు. "కార్యనిర్వాహక వ్యవస్థలో న్యాయమూర్తులు తలదూర్చితే, నియా మకాలు చేపడితే..న్యాయ వ్యవస్థ పని ఎవరు చూస్తారు?" అని కిరణ్ రిజిజు ప్రశ్నించారు. సుప్రీంకోర్టు లక్ష్మణరేఖ దాటుతుందని అన్నారు. ఒక కేంద్ర మంత్రి...న్యాయవ్యవస్థపై ఈ విధంగా మాటల దాడికి దిగిన సందర్భం గతంలో ఎన్న డూ లేదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాం శమైంది.

ఈసీ విశ్వసనీయత పెంచాలనటం తప్పా?

కేంద్ర ఎన్నికల సంఘం మోడీ ...9లో

న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసేలా

ట్రిబ్యునల్స్, న్యాయపరమైన విధులను నిర్వర్తించే విషయంలో సంస్కరణలపై సుప్రీం ఆరు తీర్పులను వెలువరించింది. అయితే కేంద్రం ఆ తీర్పులను అమలుజేసేందుకు సుముఖంగా లేదు. న్యాయవ్యవస్థ స్వతంత్రను దెబ్బతీసే నిబంధనల్ని కొట్టేసిన ప్రతిసారీ, సుప్రీం తీర్పులను కేంద్రం అపహాస్యం చేస్తోంది. 'కొలీజియం' కాకుండా జాతీయ న్యాయ నియామకాల కమిషన్‌ను 2015లో కేంద్రం తీసుకొచ్చింది. ఇందుకోసం భారత రాజ్యాంగ చట్టాలను సవరించింది. అయితే ఈ కమిషన్ ఏర్పాటు చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. సుప్రీం కొలీజియం జాబితాపై రాష్ట్రపతి ఆమోదముద్ర వేయటం ద్వారా న్యాయ నియామకాలు జరుగుతాయని తెలిపింది. ఈ తీర్పును కేంద్రం గౌరవించటం లేదు. కొలీజియం సిఫారసులను పదే పదే తిరస్కరిస్తోంది. లేదంటే పెండింగ్‌లో పెడుతోంది.

వుయ్ వాంట్ జేపీసీ.. 9లో..
అదానీ వ్యవహారంపై ప్రతిపక్షాల ఆందోళన

దళితులపై దాడులు, నేరాలు.. 9లో..
2018 నుంచి 189000 కేసులు : కేంద్రం

ప్రగతిశీల ముఖ్యమంత్రుల వేదిక ! 2లో..
గ్రూప్ 8 ఏర్పాటుకు కేజ్రీవాల్ ప్రతిపాదన

కనీస మద్దతు ధర లేకపోతే దేశ ఆహార భద్రతకు ముప్పు
ప్రముఖ ఆర్థిక వేత్త ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ 9లో..

బీసీ జనగణన చెయ్యరేం?

జనచైతన్య యాత్రలో కేంద్రానికి తమ్మినేని ప్రశ్న



- చాయ్ అమ్మిన బీసీ ప్రధాని ఆ జాతికోసం ఏం చేశారు?
- మనువాద, మతోన్మాద బీజేపీని తిరస్కరించండి
- మనుస్మృతి దగ్ధం చేస్తాం... పాల్గొనే ధైర్యం ఉందా?
- బీజేపీ నేతలకు సవాల్
- యాత్రకు అడుగడుగునా ఘన స్వాగతం
- సంఘీభావం తెలిపిన సీపీఐ, టీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలోని బలహీనవర్గాల స్థితిగతుల అధ్యయనం కోసం బీసీ జనగణనను కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఎందుకు చేయట్లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రశ్నించారు. బీసీ జనగణన చేయాలని పార్లమెంటులో అన్ని ప్రతిపక్షపార్టీలు డిమాండ్ చేస్తుంటే, అలాంటి పని తాము చెయ్యబోమని బీజేపీ నేతలు తేల్చిచెప్తున్నారనీ, దీన్నిబట్టే దేశంలోని బలహీనవర్గాల పట్ల ఆపార్టీ వైఖరి స్పష్టమవుతున్నదని అన్నారు. సీపీఐ(ఎం) జనచైతన్యయాత్రలో భాగంగా ...2లో

పేపర్ లీకేజీ కేసులో సిట్ దూకుడు

ఏకకాలంలో మూడు చోట్ల సోదాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో సిట్ దూకుడు పెంచింది. అధికారులు మూడు ప్రత్యేక బృందాలుగా విడిపోయి విచారణ కొనసాగించారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్ సిట్ కార్యాలయం ముందు మంగళవారం హడావిడి నెలకొంది. బడంగ్‌పేట్‌లో ప్రవీణ్, మణికొండలో రాజశేఖర్, రేణుక ఇండ్లల్లో సిట్ ...9లో

జీహెచ్ఎంసీ పరిధిలో

1,540 ఆశా వర్కర్ల పోస్టుల భర్తీకి అనుమతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీహెచ్ఎంసీ పరిధిలో 1,540 ఆశా వర్కర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జిల్లాలో 323, మేడ్చల్ జిల్లాలో 974, రంగారెడ్డి జిల్లా పరిధిలో 243 పోస్టుల భర్తీ చేయనున్నారు. ఈ ఆశా వర్కర్లను జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయనున్నారు.

రైతుల పట్ల బ్యాంకులు ఉదారంగా వ్యవహరించాలి



ఎస్ఎల్‌బీసీ సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

వివరాలు 9లో..



దిగజారుతున్న సీసీఐ ప్రతిష్ట!

వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర

కేంద్రం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)కి స్పాట్ పెట్టినట్లుంది. సంస్థ ఆధ్వర్యంలో ఏటేటా పత్తి కొనుగోళ్లు పడిపోతున్నాయి. రెండేండ్ల నుంచి కొన్ని జిల్లాల్లో అస్సలు కొనుగోళ్లే చేయలేదు. ఈ ఏడాది అన్‌సీజన్‌లో ధర తగ్గడంతో సగానికి పైగా నిల్వలు ఇండ్లలోనే ఉన్నాయి.

- పత్తి ధరలు పడిపోతున్నా మద్దతు ధర పెంచక చోద్యం
- జనవరి నాటికి అమ్మాల్సింది.. ఏప్రిల్ వస్తున్నా ఇండ్లలోనే సగం పత్తి
- కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కొనసాగుతున్న సీపీఐ(ఎం) జన చైతన్యయాత్రలు





నవతెలంగాణ- ఖమ్మం
ప్రాంతీయ ప్రతినిధి (కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి)

భారత పత్తి సంస్థ (సీసీఐ) రాష్ట్రవ్యాప్తంగా 121 మార్కెట్‌యార్డుల్లో కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాల్సిందిగా వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి గతేడాది అక్టోబర్ 9వ తేదీన ఆదేశాలు జారీ చేశారు. 313 జిన్నింగ్ మిల్లులనూ నోటిఫై చేస్తూ కలెక్టర్‌లకు ఆదేశాలిచ్చారు. కొనుగోళ్లను పరిశీలించేందుకు రాష్ట్ర, జిల్లాస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని కూడా మంత్రి సెలవిచ్చారు. అయితే, రాష్ట్రవ్యాప్తంగా ...2లో

దిగజారుతున్న సీసీఐ ప్రతిష్ట!



(మొదటిపేజీ తరువాయి)

ఏ ఒక్కచోటా సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించలేదు. గతేడాది ఖరీఫ్‌లో రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. సెప్టెంబర్ నుంచే పంట దిగుబడి ప్రారంభమైంది. క్వింటాకు రూ.6,380 మద్దతు ధరగా కేంద్రం నిర్ణయించింది. కానీ సీజన్ ఆరంభంలో బహిరంగ మార్కెట్లో క్వింటాల్ రూ.8,500 పైగా ధర పలకడంతో సీసీఐ కన్నా ప్రయివేటు ట్రేడర్లు అధిక రేటు చెల్లిస్తుండటాన్ని సాకుగా చూపి కార్పొరేషన్ కొనుగోళ్లు చేపట్టలేదు. సీజన్‌లోనే ధర ఆశాజనకంగా ఉండటంతో అన్‌సీజన్‌లో ధర ఇంకా పెరుగుతుందనే ఆలోచనతో రైతులు కూడా సరుకు నిల్వ చేసుకున్నారు. కానీ దీనికి భిన్న పరిస్థితి నెలకొన్నా కేంద్రం మాత్రం సీసీఐని రంగంలోకి దించి రైతులను ఆదుకోవ డం లేదు. మద్దతు ధరను సవరించి క్వింటాల్‌కు ఓ రూ.2000 పెంచాలనే ఆలోచన కూడా చేయ ట్లేదు. కార్పొ రేట్ల కోసం ఎన్నో సానుకూల నిర్ణయా లు తీసుకున్నప్పుడు...రైతుల కోసం చిన్న వెసులుబాటు కల్పించాలనే ధోరణి మోడీ ప్రభుత్వానికి లేదని రైతులు, రైతుసంఘాలు విమర్శిస్తున్నాయి.

తూకం తగ్గుతుంది.. ధర లేదు..

మొత్తం ఐదు ఎకరాల్లో పత్తి వేసిన. మొదట్లో కొన్నిరోజులు ధర బాగుంది. ఇంకా పెరుగుద్దని అనడంతో అప్పుడు అమ్మలే. ఐదునెలల నుంచి అమ్ముదామని చూస్తున్నా ధర పెరగట్లేదు. రోజురోజుకు పత్తి తూకం తగ్గుతోంది. బేరగాళ్లు వచ్చి అమ్మమంటున్నరు కానీ రూ.6వేల లోపే అడుగుతున్నరు. సీసీఐ నన్ను దింపి కొంటరంటే అదీ వచ్చేటట్టు లేదు.


- కొండమీది ఏసు, పమ్మి, ముదిగొండ మండలం

కేంద్రానికి రైతు శ్రేయస్సుకన్నా.. కార్పొరేట్లే మిన్న

మద్దతు ధరల నిర్ణయాధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలోనే ఉంటుంది. భారత పత్తి సంస్థ కూడా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థే. ఏటేటా పత్తి విస్తీర్ణం పెరుగుతున్నా.. దిగుబడులు పడిపోతున్నాయి. పెట్టుబడులు పెరుగుతున్నాయి. ధరలు కూడా క్షీణిస్తున్నాయి. ఎకరానికి 4 నుంచి 8 క్వింటాళ్లలోపే దిగుబడి వస్తోంది. కేంద్రం అధీనంలోనే ఉండే ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు 10 నుంచి 60శాతం వరకూ పెంచిన దృష్ట్యా పత్తికి మరింత ధర లభించేలా ఎందుకు చర్యలు తీసుకోదూ అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతోంది. గతంలో పత్తికి ఎకరానికి రూ.15 నుంచి రూ.20వేల పెట్టుబడి అయితే ఇప్పుడది రూ.25 వేల నుంచి రూ.30వేలకు చేరింది. ఎకరానికి నాలుగు క్విం టాళ్ల దిగుబడి వచ్చి రూ. 10 వేల ధర పలికినా రైతుకు పత్తి మీద మిగిలేది కేవలం రూ.10వేలే. మరో క్వింటా దిగుబడి తగ్గితే ఆ కొంచెం కూడా లాభం లేకపోగా నష్టపోవాల్సి ఉంటుందని రైతులు వాపోతున్నారు. ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్లలో సీసీఐ భాగస్వామ్యం రెండేండ్లుగా అస్సలు లేదు. సీసీఐ అందుబాటులో ఉన్న 2019-20, 2020-21లో రైతులు సద్వినియోగం చేసుకున్నారు. 2019లో ప్రయివేటుకు 9.22 లక్షల క్వింటాళ్లు అమ్మితే సీసీఐకి 10.07 లక్షలు, 2020లో 2 లక్షలు ప్రయివేటు, 8.07 లక్షలు సీసీఐకి అమ్మారు. ఇప్పుడు గ్రామాల్లోకి వెళ్తే పత్తి పండించే ప్రతి మూడిండ్లకు ఓ ఇంట్లో నిల్వలున్నాయి. ప్రతియేటా జనవరి నాటికి పత్తి లేకుండా అమ్ముకునే రైతులు ఈఏడాది మాత్రం ఏప్రిల్ వస్తున్నా పిడికెడు కూడా అమ్మని వారున్నారు.

2022-23లో సోమవారం వరకు 6,53,595 క్వింటాళ్లు మాత్రమే విక్రయించారు. రోజుల తరబడి నిల్వ ఉంచడంతో తూకం తగ్గుతుందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుత మార్కెట్లో గరిష్ఠ ధర రూ.7వేల వరకు లభిస్తోంది. ప్రయివేటు వ్యాపారులు నాణ్యత పేరుతో రూ.5 నుంచి రూ.6వేల లోపే ధర పెడుతున్నారు. ఈ పరిస్థితుల్లోనైనా రైతులను ఆదుకోవాలనే ఆలోచన కేంద్రం చేయట్లేదు.

వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర



ప్రయివేటు ట్రేడర్లకు దీటుగా పత్తి సంస్థ మార్కెట్లో ఉంటే రైతులకు మేలు జరుగుతుంది. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలనే కుట్రలో భాగంగానే కేంద్రం ఇలా వ్యవహరిస్తోంది. వ్యవసాయ చట్టాలను తెచ్చి ఆ కాంక్ష నెరవేర్చుకోవాలనుకుంది. కానీ రైతుల పోరాట ఫలితంగా అది నెరవేరక పోవడంతో వ్యవసాయానికి ఊతం ఇచ్చే సంస్థలు, పథకాలను కేంద్రం నిర్వీర్యం చేసి రైతులను లోబర్చుకోవాలని చూస్తోంది. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రలు నిర్వహిస్తోంది.

- పోతినేని సుదర్శన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు

బిజినెస్



భారత ఐటీ పరిశ్రమపై విదేశీ బ్యాంక్‌ల ప్రభావం

ముంబయి : విదేశీ బ్యాంక్‌లు ఒక్కొక్కటిగా దివాళా తీయడం లేదా వాటి ఆర్థిక పరిస్థితి తీవ్ర ఒత్తిడిలోకి జారుకోవడంతో ఆ ప్రభావం భారత ఐటీ పరిశ్రమపై పడొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. నాస్కామ్ గణంకాల ప్రకారం.. భారత ఐటీ పరిశ్రమకు బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగం అతిపెద్ద ఖాతాదారుగా ఉంది. 2022-23లో ఈ విభాగం నుంచే 41 శాతం రెవెన్యూ సమకూరింది. ప్రస్తుత పరిణామాలు ఐటీ పరిశ్రమ ఆదాయాన్ని దెబ్బతీయడంతో పాటుగా.. ఆయా కంపెనీలు విదేశీ బ్యాంక్‌ల్లో పెట్టిన పెట్టుబడులు ఐటీ పరిశ్రమను ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నలాజీస్, ఎంఫాసిస్, ఎల్‌టిఐమైండ్‌ట్రీ తదితర భారత ఐటీ కంపెనీలు కొన్ని అనిశ్చిత్తిలోని గ్లోబల్ బ్యాంక్‌లకు నిధులను అందించాయి.

సిలికాన్ వ్యాలీ బ్యాంక్, క్రెడిట్ సుస్సె, యుబిఎస్‌ల్లో టీసీఎస్ నగదు ఉంది. ఎస్‌వీబీ ఇప్పటికే దివాళా తీసినట్లు నోటీసులు ఇచ్చింది. దీంతో టీసీఎస్, ఇన్ఫోసిస్ కంపెనీల తమ మార్చి త్రైమాసికం ఫలితాల్లో ప్రొవిజన్స్ చేయాల్సి రావొచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఐటి పరిశ్రమ మధ్య, స్వల్ప కాలానికి పెను సవాలేనని పేర్కొంటున్నారు. వచ్చే త్రైమాసికంలో ఐటి కంపెనీలపై మరింత ఒత్తిడి ఉండొచ్చని ఎఐఐఆర్ సీఈఓ పరీక్ జైన్ పేర్కొన్నారు. అమెరికాలో ఇటీవల చోటు చేసుకున్న సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌వీబీ) సంక్షోభం ప్రపంచ వ్యాప్తంగా దిగ్గజ బ్యాంక్‌లను, ఐటీ కంపెనీలను కలవరానికి గురి చేస్తున్న విషయం తెలిసిందే.

20 ఏండ్లలో 31వేల పైలెట్లు అవసరం

న్యూఢిల్లీ: వచ్చే 20 ఏళ్లలో భారత్‌కు 31,000 మంది పైలెట్లు అవసరం అవుతారని అమెరికా విమానయాన తయారీ కంపెనీ బోయింగ్ అంచనా వేసింది. ఎయిర్‌క్రాఫ్ట్‌లకు భారీగా ఆర్డర్లు పెరుగుతున్నాయని బోయింగ్ ఇండియా ప్రెసిడెంట్ సలీల్ గుప్తే పేర్కొన్నారు. మంగళవారం ఆయన సీఐఐ కార్యక్రమంలో మాట్లాడుతూ.. భారత విమానయాన రంగం వేగంగా పెరుగుతుందన్నారు. 20 ఏళ్లలో ఈ పరిశ్రమకు 26వేల మెకానిక్‌లు అవసరం కావొచ్చన్నారు. గత నెలలో ఎయిరిండియా పలు కంపెనీలకు 470 విమానాలకు ఆర్డర్ ఇచ్చింది.

మాంద్యంలోనూ ప్రీమియం ఫోన్లకు డిమాండ్

- సామ్‌సంగ్ హెడ్ వెల్లడి



గుర్గావ్ : ఆర్థిక మాంద్యంలోనూ ప్రీమియం ఫోన్లకు డిమాండ్ పెరుగుతోందని సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ హెడ్ టిఎం రోహ్ పేర్కొన్నారు. మందగమనంలోనూ భారత్‌లో ప్రీమియం స్మార్ట్‌ఫోన్ మార్కెట్ వృద్ధి చెందుతుందన్నారు.

5జి స్మార్ట్‌ఫోన్లకు పెరుగుతున్న ఆదరణ వృద్ధికి దారితీస్తుందన్నారు. 2023లో 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 60 శాతానికి పైగా, ప్రీమియం స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 30 శాతం పైనా వృద్ధిని చవి చూడనుందని అంచనా వేశారు. దేశంలో 24 గంటల్లోనే ప్రీమియం గెలాక్సీ ఎస్23 సిరీస్ కోసం 1.40 లక్షల బుకింగ్స్ వచ్చాయన్నారు. ఇది గతేడాది గెలాక్సీ ఎస్22 సిరీస్ కొరకు అందిపుచ్చుకున్న ప్రీ బుకింగ్స్ కన్నా రెండింతలు ఎక్కువన్నారు. 2026 నాటికి దేశంలో స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు 100 కోట్లకు చేరుకోవచ్చన్నారు.

దుర్వాసనరహిత మార్టిన్ స్మార్ట్ ఆవిష్కరణ

హైదరాబాద్ : నివాసాల్లో ఉపయోగించే కీటకనాశిని ఉత్పత్తుల సంస్థ రెకిట్ తన బ్రాండ్ మార్టిన్‌లో కొత్తగా దుర్వాసనరహిత మార్టిన్ స్మార్ట్‌ను ఆవిష్కరించినట్టు ప్రకటించింది. దోమల వల్ల ఏటా మలేరియా, డెంగీ వంటి వ్యాధుల కేసుల సంఖ్య పెరుగుతోందని రెకిట్ హైజిన్ దక్షిణాసియా రీజినల్ మార్కెటింగ్ డైరెక్టర్ సౌరభ్ జైన్ తెలిపారు. దోమల నివారణకు మార్టిన్ స్మార్ట్ మెరుగ్గా పని చేస్తుందన్నారు. దీన్ని గురుగావ్‌లోని మార్టిన్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ల్యాబ్‌లో పరీక్షించామన్నారు. శాస్త్రీయంగా నిరూపించబడిందన్నారు. 2030 నాటికి దేశాన్ని మలేరియారహితంగా చేయాలనే తమ లక్ష్యానికి మరో అడుగు దగ్గర పడిందన్నారు.

కియా నుంచి కొత్తతరం వాహనాలు

హైదరాబాద్: కియా ఇండియా కొత్తగా బీఎస్6 ఫేస్2 నిబంధనలతో నూతన వాహనాలను ఆవిష్కరించినట్టు ప్రకటించింది. సెల్టోస్, సోనెట్, కరెన్స్ వాహనాల్లో అదనపు ఫీచర్లతో పాటుగా బిఎస్6 ఫేస్2 సాంకేతికను అందుబాటులోకి తెచ్చినట్టు పేర్కొంది. నూతన ఆర్‌డిఈ అనుకూల వాహనాల ధరలను రూ.7.79 లక్షల నుంచి రూ.10.89 లక్షలుగా నిర్ణయించింది. 2025 నాటికి భారత్‌లో విద్యుత్ వాహనాలకు ప్రధాన కేంద్రంగా మారనుందని.. తాము కూడా ఇవి6 కార్లను తీసుకురానున్నామని కియా ఇండియా ఎండీ, సీఈఓ టయి జిన్ పార్క్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రస్తుతం ఆర్‌డిఈ నిబంధనలతో వాహనాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు.

బీసీ జనగణన చెయ్యరేం?

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్, జూలూరుపాడులో జరిగిన బహిరంగసభల్లో మాట్లాడారు. అక్కడ నుంచి ఖమ్మంజిల్లా ఏన్కూరు, తల్లాడ మండల కేంద్రాలకు యాత్ర చేరుకుంది. అక్కడ జరిగిన బహిరంగసభల్లో కూడా తమ్మినేని మాట్లాడారు. బీసీ కులంలో పుట్టి, చాయ్ అమ్మి ప్రధానమంత్రి అయ్యాననీ, హిందువులకు ప్రతినిధి అని చెప్పుకుంటున్న నరేంద్రమోడీ, అదే హిందువుల్లో మెజారిటీ ప్రజలుగా ఉన్న బీసీల కోసం ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. బీసీ జనగణన జరిగితే జనాభా దామాషా ప్రకారం తమకు రావల్సిన ప్రయోజనాల కోసం ఎక్కడ నిలదీస్తారో అనే భయం బీజేపీని వెంటాడుతుందని అన్నారు. ఉపాధిహామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించాలని తాము డిమాండ్ చేస్తుంటే, గ్రామీణంలో ఈ పథకానికి నిధుల్లో కోత విధించారని తెలిపారు. మనువాద, బ్రాహ్మణవాద, మతోన్మాద బీజేపీని ప్రజలు తిరస్కరించాలనీ, మరోసారి ఆపార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశం ఛిన్నాభిన్నం అవుతుందని హెచ్చరించారు. ఎల్ఐసీ, రైల్వే వంటి ప్రభుత్వరంగ సంస్థల్ని అమ్మేస్తున్నారన్నారు. భూపోరాటంలో గుడిసెలు వేసుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఇండ్ల పట్టాలు ఇవ్వాలనీ, ఇండ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం వారికి రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్థిక నేరగాడు గౌతం అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి కేంద్రానికి ఉన్న ఇబ్బందులు ఏంటని అడిగారు. ఉత్తరాదిలో బీజేపీ బలహీనపడుతున్న విషయం గ్రహించి, ఇప్పుడు దక్షిణాదిపై ఆపార్టీ దృష్టి పెట్టిందనీ, దానికోసం ప్రజల్ని కులమతాల పేరుతో విభజించి, పాలించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నదని చెప్పారు. బీజేపీని నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ పేరులో సేవ ఉందేతప్ప, ఏనాడూ ఆ సంస్థ ప్రజలకు చేసిందేమీలేదన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటీష్‌వారి తొత్తులుగా వారు పనిచేశారంటూ పలు ఉదాహరణలు చెప్పారు. బీజేపీ ఒకే దేశం...ఒకే కులం అని ఎందుకు అనట్లేదని నిలదీశారు. మనుధర్మశాస్త్రాన్ని తాము అమలు చేయబోమని ఆపార్టీ నేతలు ధైర్యంగా చెప్తే, తల్లాడలో తెల్లారే మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేసే కార్యక్రమం నిర్వహిస్తామనీ, బీజేపీ నేతలకు దానిలో పాల్గొనే ధైర్యం ఉందా...అని సవాలు విసిరారు. అలాంటి పని బీజేపీ నేతలు చేస్తే, ఆర్ఎస్ఎస్ వారిని అణచివేస్తుందనీ, దాని మూలాలు అక్కడే ఉన్నాయని స్పష్టం చేశారు.

పరిహారం ఇవ్వండి

అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.20వేలు నష్టపరిహారం ఇవ్వాలని తమ్మినేని డిమాండ్ చేశారు. వడగళ్ల వానతో రాష్ట్రంలో పంటలకు తీవ్రంగా నష్టం జరిగిందనీ, 'చర్ల'లో మిర్చిరైతులు అధికంగా నష్టపోయారన్నారు. పంటనష్టం అంచనా వేయాలనీ, కేంద్ర ప్రభుత్వం కూడా నిధులు ఇవ్వాలని కోరారు.

విచారణ జరపండి

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై సక్రమంగా సమగ్ర విచారణ జరపాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. విచారణలో దోషులు ఎవరో తేలితే ఆ విషయం ప్రజలకు వెల్లడించాలని చెప్పారు.

సంఘీభావం

సీపీఐ(ఎం) జనచైతన్యయాత్రకు అడుగడుగునా ప్రజల నుంచి స్వాగతం లభించింది. పాల్వంచలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తోపాటు ఆపార్టీ నేతలు యాత్ర బృందాన్ని కలిసి సంఘీభావం తెలిపారు. తమ్మినేని వీరభద్రంతో కూనంనేని మాట్లాడారు. అలాగే పలు ప్రాంతాల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ స్థానిక నాయకులు యాత్రకు సంఘీభావం తెలిపారు. తల్లాడలో జరిగిన బహిరంగ సభలో స్థానిక శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య ,సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,పాలడుగు భాస్కర్ పాల్గొని మాట్లాడారు.

ప్రగతిశీల ముఖ్యమంత్రుల వేదిక !

న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), తృణమూల్ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కలిసి బీజేపీయేతర, కాంగ్రెస్సేతర కూటమిని ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. బీజేపీయేతర, కాంగ్రెస్సేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో భారత ప్రగతిశీల ముఖ్యమంత్రుల వేదిక (గ్రూప్ 8) ఏర్పాటుకు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తెలంగాణ (కె చంద్రశేఖరరావు), తమిళనాడు (ఎంకె స్టాలిన్), కేరళ (పినరయి విజయన్), జార్ఖండ్ (హేమంత్ సోరేన్), పంజాబ్ (భగవంత్ సింగ్ మన్) తదితరులకు ఆయన ఇటీవల ఒక లేఖ కూడా రాసినట్టు తెలిసింది. 'మనమంతా కలిసి ప్రగతిశీల ముఖ్యమంత్రుల వేదిక (గ్రూప్ 8)గా కూటమి కడదాం' అని ఆయన లేఖలో ప్రతిపాదించినట్టు సమాచారం. అయితే ఇదే అంశంపై చర్చలు జరిపేందుకు ఢిల్లీలో విందుకు రావాల్సిందిగా ఇదివరకే కేజ్రీవాల్ పలువురు ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. అయితే ఆ కార్యక్రమం కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు మళ్లీ గ్రూప్ 8 వేదికను ఆయన తెరపైకి తీసుకురావడం విశేషం. కాగా సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్న తీరుపై గ్రూప్ 8 తొలి చర్యగా ఒక ఉమ్మడి పిటిషన్ దాఖలు చేయాలని కూడా కేజ్రీవాల్ తాజా లేఖలో ప్రతిపాదించినట్టు సమాచారం. అయితే కేజ్రీవాల్ తాజా ప్రతిపాదనలకు సంబంధిత పక్షాలన్నీ అంగీకరించాయా లేదా అన్నది స్పష్టత లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై ఉమ్మడి ఫిర్యాదు ఇవ్వడానికి టీఎంసీ, బీఆర్ఎస్, ఆప్ ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. సుప్రీంకోర్టు లేదా ఢిల్లీ హైకోర్టులో ఈ ఉమ్మడి పిటిషన్ దాఖలు చేసే వీలుందని ఆప్ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

పది గంటలు..15 ప్రశ్నలు

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తితో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్‌ను ఈడీ కార్యాలయానికి అధికారాలు పిలిపించారు. ఆయన ఆథరైజేషన్ కోసం సంతకాలు తీసుకున్నారు. అనంతరం ఈడీ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన కవిత అందరికీ అభివాదం చేస్తూ నేరుగా సీఎం కేసీఆర్ నివాసానికి వెళ్లారు.

ఈడీ స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించడం దురదృష్టకరం

ఈడీ స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాలకనుగుణంగా వ్యవహరించడం దురదష్టకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేంద్రకు కవిత లేఖ రాశారు. "దర్యాప్తు సంస్థ చర్యలు దుర్వినియోగంగా ఉన్నప్పటికీ తదుపరి విచారణల్లో సహకరించడానికి మీరు కోరిన విధంగా గతంలో వినియోగించిన ఫోన్లు అన్నీ అందిస్తున్నాను. నా హక్కులకు భంగం కలిగిస్తున్నా ఎలాంటి పక్షపాతం లేకుండా అందజేస్తున్నా. అయితే మహిళ ఫోను స్వాధీనం చేసుకోవడం గోప్యత హక్కుకు భంగం కలిగించినట్టు కాదా?. 2022 నవంబరులో పలువురు నిందితుల విచారణలో ఫోన్లు ధ్వంసం అయ్యాయని స్టేట్‌మెంట్ ఇచ్చారని, దీన్ని నాకు కూడా ఆపాదిస్తూ చేసిన అసంబద్ధ ఆరోపణలు ప్రశ్నలించాలనుకుంటున్నా. నాకు సమన్లు జారీ చేయకుండా, నన్ను ప్రశ్నించకుండా దర్యాప్తు సంస్థ ఈ విధమైన ఆరోపణలు ఎలా చేస్తుంది? తొలిసారిగా 2022 మార్చిలో విచారణ నిమిత్తం నాకు సమన్లు జారీ చేశారు. గతేడాది నవంబరులోనే ఫోన్లు ధ్వంసం చేశానని ఆరోపించడం దురుద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేయడం కాదా? అంతేకాకుండా ఉద్దేశపూర్వకంగా వాస్తవాలకు విరుద్ధంగా లీకులు ఇవ్వడం వల్ల రాజకీయ ప్రత్యర్థులు నన్ను నిందిస్తున్నారు. తద్వారా నా ప్రతిష్టకు తీవ్ర భంగం కలగడంతోపాటు నా పరువు, పార్టీ ప్రతిష్టను ప్రజల్లో తగ్గించే యత్నం జరిగింది. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలన్న విధిని తొక్కిపెట్టి ఈడి వంటి ఉన్నతమైన దర్యాప్తు సంస్థ స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించడం దురదృష్టకరం. దీంతో నాపై వ్యతిరేక అభిప్రాయాలు సృష్టించడానికి దర్యాప్తు సంస్థ చేస్తున్న యత్నాలు తిప్పికొట్టడానికి ఫోన్లు అన్నీ ఇస్తున్నా" అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖలో పేర్కొన్నారు.

సిసోడియా బెయిల్‌పై విచారణ 24కి వాయిదా

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణం కేసులో ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు మరోసారి నిరాశ ఎదురైంది. బెయిలుపై వాదనలు విన్న ప్రత్యేక కోర్టు సీబీఐని లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మార్చి 24కి వాయిదా వేసింది. సిసోడియా కస్టడీని ఇప్పటికే రెండుసార్లు సీబీఐ కోర్టు పొడిగించింది. సిసోడియా బెయిలు అభ్యర్థనపై ఢిల్లీ కోర్టు మంగళవారంనాడు విచారణ చేపట్టింది. మద్యం కేసులో సీబీఐ విచారణకు సిసోడియా సహకరిస్తున్నారని, సీబీఐ సోదాల్లో ఆయనకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు సీబీఐకి లభ్యం కాలేదని సిసోడియా తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ఆయన కస్టోడియల్ ఇంటరేగేషన్‌కు ఇంకా పొడిగింపు అవసరం లేదనీ, విచారణ నుంచి ఆయన ఎక్కడకీ తప్పించుకుపోవడం లేదని వాదించారు. సిసోడియా లంచం తీసుకున్నారడానికి ఎలాంటి డాక్యుమెంటరీ ఆధారాలు లేవని, ఎక్సైజ్ పాలసీలో మార్పులు చేయడం సాధారణ ప్రక్రియలో భాగమేనని అన్నారు. ఎక్సైజ్ పాలసీలో మార్పుల వ్యవహారం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, ఫైనాన్స్ సెక్రెటరీకి దృష్టికి కూడా వెళ్లిందని చెప్పారు. సిసోడియా భార్యకు ఆరోగ్యం బాగోలేకపోవడమే కాకుండా ఆయన కుమారుడు విదేశాల్లో చదువుతున్నారని, దీంతో ఆమెను చూసుకునేందుకు ఎవరూ లేరని చెప్పారు. దీనిపై సీబీఐ తన వాదన వినిపిస్తూ సిసోడియాను విడుదల చేస్తే ఆయన సాక్ష్యాలను ప్రభావితం చేయడంతో పాటు, వాటిని ధ్వంసం చేసే అవకాశం ఖచ్చితంగా ఉందని తెలిపింది. 60 రోజుల్లోగా దర్యాప్తు సంస్థ చార్జిషీటు దాఖలు చేయాల్సి ఉంటుందని, సిసోడియా బయటకు వస్తే విచారణ విషయంలో రాజీపడాల్సి వస్తుందని పేర్కొంది. సిసోడియా తరచు ఫోన్లు మార్చడం అమాయకమైన చర్య ఏమీ కాదని, సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకే అలా చేశారని సీబీఐ వాదించింది.

భారత్‌లో గత ముప్పై ఏండ్లలో ఎన్నడూలేనంతగా అడవుల నరికివేత



ఇంటర్నెట్‌డెస్క్ : ప్రపంచవ్యాప్తంగా అటవీ నిర్మూలన దేశాల్లో భారత్ రెండో స్థానంలో నిలిచింది. బ్రెజిల్ మొదటి స్థానంలో ఉంటే... భారత్ తరువాతి స్థానంలో నిలిచినట్టు తాజాగా యుటిలిటి బిడ్డర్ అనే నివేదిక వెల్లడించింది. భారత్‌లో గత 30 ఏండ్లలో ఎన్నడూలేనంతగా అడవుల నరికివేత పెరిగిందని ఈ నివేదిక తెలిపింది. 1990-2000 మధ్యకాలంలో భారత్‌లో 384,000 హెక్టార్ల అడవులను కోల్పోగా.. దానికంటే రెట్టింపుగా 2015-2020 మధ్యకాలంలో 668,400 హెక్టార్ల అడవీ నిర్మూలన జరిగినట్టు ఈ నివేదిక పేర్కొంది. ఇక 2015-2020 మధ్య ఐదేండ్ల కాలంలో బ్రెజిల్ 2,559,100 హెక్టార్ల అడవుల్ని కోల్పోయినట్టు బిడ్డర్ నివేదిక తెలిపింది.కాగా, భారత్ మాత్రమే కాకుండా అటవీ నిర్మూలన దేశాల్లో జాంబియా కూడా నిలిచింది. 1990-2020 మధ్యకాలంలో 36,250 హెక్టార్ల అడవులను కోల్పోయిన జాంబియా 2015- 2020 మధ్యకాలంలో 18,710 హెక్టార్ల అటవీ నిర్మూలన జరిగింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండవ దేశంగా భారత్ ఉంది. నివాసితుల పెరుగుదలతో భారత్‌లో అడవులను కోల్పోవలసి వచ్చిందని ఈ నివేదిక పేర్కొంది.

హర్ష మందర్ ఎన్‌జీఓపై సీబీఐ విచారణ

- కేంద్రం ఆదేశం



న్యూఢిల్లీ: ప్రముఖ రచయిత, కాలమిస్ట్, కార్యకర్త హర్ష్ మందర్ నడుపుతున్న ఎన్‌జీఓపై కేంద్రం మంగళవారం సీబీఐ విచారణకు ఆదేశించింది. హర్ష మందర్‌కు చెందిన ఎన్‌జీఓ 'అమన్ బిరాదారి' విదేశీ నిధుల నిబంధనలను ఉల్లంఘించిందని కేంద్రం ఆరోపించింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం కింద రిజిస్టర్ చేయకుండా అమన్ బిరాదారి సంస్థ విదేశీ సంస్థలైన ఆక్స్‌ఫామ్, యాక్షన్ ఎయిడ్ నుంచి రూ.2 కోట్ల విలువైన విరాళాలను పొందినట్టు కేంద్రం ఆరోపించింది. 2002 గుజరాత్ మారణహోమం అనంతరం స్థాపించిన ఈ సంస్థ మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నది. దీంతో ఈ సంస్థపై హోం మంత్రి అమిత్‌షా విచారణకు ఆదేశించినట్టు తెలుస్తున్నది.

మాందర్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న 'సెంటర్ ఫర్ ఈక్విటీ స్టడీస్' సంస్థ మత మార్పిడి వంటి అక్రమ కార్యకలాపాల కోసం భారీగా నిధులు సేకరిస్తున్నదని కేంద్రం ఆరోపించింది. గతంలో మనీలాండరింగ్ ఆరోపణల కింద హర్ష ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణను కూడా ఎదుర్కొన్నారు. 2021 సెప్టెంబర్‌లో ఈడీ ఢిల్లీలోని వసంత్‌కుంజ్ ప్రాంతంలోని ఆయన నివాసం, కార్యాలయంతోపాటు అమన్ బిరాదారీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉమీద్ అనే చైల్డ్ కేర్ సంస్థపైనా దాడులు చేపట్టింది.

31న 12 మందికి తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏటా వివిధ రంగాల్లో విశేషమైన కృషిచేసిన 12 మంది ప్రముఖులను ప్రతిభా పురస్కారాలతో సత్కరిస్తున్నది. ఈనెల 31న మధ్యాహ్నం మూడు గంటలకు హైదరాబాద్‌లోని తమ వర్సిటీలో నిర్వహించే ప్రత్యేక ఉత్సవంలో ఈ పురస్కారాలు ప్రదానం చేస్తామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ భట్టు రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ వై రామకృష్ణారావు (కవిత), డాక్టర్ లింగంపల్లి రామచంద్ర (విమర్శ), సాజిద్ బిన్ అమర్ (చిత్రలేఖనం), ఎంవి రమణారెడ్డి (శిల్పం), డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి (నృత్యం), ధూళిపాళ శ్రీనివాస్ (సంగీతం), దామెర్ల సాయిబాబ (పత్రికారంగం), బబ్బెళ్లపాటి శ్రీగోపాలకృష్ణసాయి (నాటకం), కిన్నెర బ్రహ్మయ్య (జానపద కళారంగం), డాక్టర్ చిర్రావూరి శివరామకృష్ణశర్మ (అవధానం), డాక్టర్ బండ సరోజన (ఉత్తమ రచయిత్రి), విహారి (నవల/కథ) పురస్కారాలకు ఎంపికయ్యారని వివరించారు. ఒక్కొక్కరికీ రూ. 20,116 నగదు అందజేసి సత్కరిస్తామని తెలిపారు.



తెలంగాణ ఆడబిడ్డపై ప్రతాపమా? : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

న్యూఢిల్లీ : తెలంగాణ ఆడబిడ్డ కవితపై ప్రతాపం చూపిస్తారా? కక్షసాధింపు చర్యలకు పాల్పడతారా? అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో ఎమ్మెల్సీ కవిత సెల్‌ఫోన్లను ధ్వంసం చేశారని గతంలో చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఈడీ విచారణలో భాగంగా మంగళవారం గతంలో ఉపయోగించిన 10 సెల్‌ఫోన్లను ఎమ్మెల్సీ కవిత ఈడీ అధికారులకు సమర్పించినందున... కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కవితకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం నాడిక్కడ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గొప్ప గొప్ప మాటలు చెప్పే కిషన్‌రెడ్డి... ఏ ఆధారాలు లేకుండా ఊహించుకొని అబద్ధాలతో ఒక మహిళ ప్రతిష్టను దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవకాశం ఇచ్చారు కదా అని ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే తెలంగాణ ప్రజలు సహించరన్న విషయాన్ని కిషన్‌రెడ్డి గుర్తుంచుకోవాలని మంత్రి హితవు పలికారు.

తెలంగాణ ఆడబిడ్డ కవితపై తమ ప్రతాపం చూపిస్తున్నారని, కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. దేశంలో లక్షల కోట్లు ప్రజాధనాన్ని దోచుకొని విదేశాలకు పారిపోయిన అవినీతిపరులను కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టుకోవట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక లక్షల కోట్లు కొల్లగొట్టిన వారిని వదిలిపెట్టి, ఉల్లిగడ్డపై పొట్టు మాదిరి లాంటి రూ.100 కోట్ల స్కామ్ అనే పేరుతో లేని అధారాలను సృష్టించి కవితను వేధిస్తూ అప్రతిష్టపాలు చేయాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అనవసర వ్యాఖ్యలు చేస్తూ పైశాచికానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటల పాటు విచారణ చేస్తూ సాక్షాలను తారుమారు చేసే ప్రయత్నం జరుగుతోందని మంత్రి ఆరోపించారు. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని కేంద్రంలోని బీజేపీ గుర్తుంచుకోవాలనీ, ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని మండిపడ్డారు. అసలు జరగని కుంభకోణం గురించి ఒక ఆడపిల్లను ఏడిపిస్తే, వేధిస్తే తగిన శాస్తి జరుగుతుందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎంపీలు వెంకటేష్ నేత, బడుగు లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వరరెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, న్యాయవాది, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ పాల్గొన్నారు.

అంతర్జాతీయస్థాయిలో ప్రతిభ చాటేందుకు సహకరిస్తాం

- క్రీడా శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర క్రీడా శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 25 మీటర్ల గన్ షూటింగ్‌లో జాతీయ స్థాయిలో రాపిడ్ ఈవెంట్, స్టాడర్డ్ ఈవెంట్‌లో వెండి పతకం సాధించిన కె తనిష్కను, ఖేలో ఇండియా తరపున ఢిల్లీలో పాల్గొని షార్ట్ గన్ స్కేట్‌లో ఏషియన్ వెండి పతకం సాధించిన రష్మీ రాథోడ్‌ను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని పథకాలను సాధించడం పట్ల ఆయన క్రీడాకారులను అభినందించారు.

పంట నష్టంపై కేంద్రం సహాయం సున్న

బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎంత ఇచ్చారో ఆత్మవిమర్శ చేసుకోవాలి

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1.11 లక్షల ఎకరాల్లో పంట నష్టం:పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీలో మంత్రి ఎర్రబెల్లి
- రాష్ట్రంలో మొదటిసారిగా పంటనష్టపరిహారం చెక్కుల పంపిణీ





నవతెలంగాణ-నర్సంపేట

పంట నష్టంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం సహాయం చేయడం లేదని, రైతులను ఆదుకోవడంలో సీఎం కేసీఆర్ ఘనుడని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం వరంగల్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 2022 పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ ప్రక్రియను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గతేడాది నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వడం నర్సంపేట నియోజకవర్గం నుంచే ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న రైతులకు భరోసానివ్వడంలో తెలంగాణ ప్రభుత్వం ముందు వరుసలో ఉందన్నారు. గతేడాది ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వడగండ్ల వానకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, దాన్ని అంచనాలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదించినా.. ఇప్పటివరకు నయా పైసా సహాయం చేసిందిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాదీ వడగండ్ల వర్షాలు కురిసి పంటలు దెబ్బతిని రైతులు భారీగా నష్టాన్ని చవిచూశారని ఆందోళన వ్యక్తం చేశారు. 1,11,235 ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రాథమిక అంచనాలు వేశారని తెలిపారు. దాదాపు 71వేల మంది రైతులు నష్టపోయారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో అధికంగా పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఇంతటి నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని, ప్రభుత్వ నిబంధనల మేరకు నష్టపరిహారం అందిస్తుందని తెలిపారు. నష్ట పరిహారంపై కాంగ్రెస్, బీజేపీలు రాజకీయాలు చేస్తున్నాయని, సమీప ఛత్తీస్‌గడ్‌లో కాంగ్రెస్, కర్నాటకలో బీజేపీ ప్రభుత్వాలు రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని గుర్తించాలన్నారు. ముందుగా అక్కడ పరిహారం చెల్లించి మాట్లాడాలని హితవు పలికారు. గతేడాది జరిగిన నష్టంపై ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుంచి జిల్లాలో రూ.13.86 కోట్ల నష్టపరిహారం విడుదలైందని, 15 రోజుల్లోపు 17 వేల మంది రైతులకు చెక్కులను అందజేయనున్నారని తెలిపారు.

వరి, మిర్చి, పత్తి పంటలపై హెక్టార్‌కు రూ.13,500, మొక్కజొన్నకు రూ.8,333 పరిహారం అందిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే అడిగిన వెంటనే నర్సంపేటకు రోడ్లు, వివిధ అభివృద్ధి పనులకు రూ.200 కోట్లు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జెడ్పీ వైఎస్ చైర్మెన్ ఆకుల శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ చైర్మెన్ గుగులోత్ రామస్వామి నాయక్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, ఏడీఏ అవినాష్ వర్మ, ఉద్యానవన డివిజన్ అధికారి జ్యోతి, ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైరెన్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు: టీడీపీ అధ్యక్షులు కాసాని

నవతెలంగాణ - హైదరాబాద్

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శోభకృత్ నామ సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో ఉగాది పండుగను జరుపుకోవాలన్నారు. ఉగాది పండుగ నేపథ్యంలో బుధవారం ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో పంచాంగశ్రవణం జరుగుతుందని అన్నారు. పార్టీ శ్రేణులంతా హాజరు కావాలని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జనరిక్ మందులను ప్రచారంలోకి తీసుకురావాలి

- ఫార్మా కంపెనీల దోపిడీని అరికట్టాలి
- ఎస్వీకే ఇన్‌చార్జి ఎస్.వినయకుమార్



నవతెలంగాణ - భువనగిరి

మార్కెట్‌లో ఫార్మా కంపెనీల దోపిడీ విచ్చలవిడిగా పెరిగిందని, జనరిక్ మందుల వాడకంపై ప్రభుత్వం ప్రచారం చేపట్టాలని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఇన్‌చార్జి ఎస్.వినయకుమార్ అన్నారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో జనరిక్ మెడిసిన్‌పై ట్రస్ట్ అధ్యక్షులు గూడూరు అంజిరెడ్డి అధ్యక్షతన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వినయకుమార్ మాట్లాడారు. ఫార్మా కంపెనీలు మందుల వ్యాపారం పేరుతో యథేచ్ఛగా దోపిడీ కొనసాగిస్తున్నాయన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఫార్మా కంపెనీలకు స్వేచ్ఛనివ్వడంతో విచ్చలవిడి ధరలతో ఒక మాఫియా లాగా మందుల అమ్మకం జరుగుతోందన్నారు. జనరిక్ మందులు కూడా ఇతర మందుల్లాగే పనిచేస్తున్నాయని, వీటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వాటిని ప్రచారంలో పెట్టడంలో ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఫార్మా కంపెనీల దోపిడీని అరికట్టి జనరిక్ మందుల ప్రచారాన్ని.. వాటి ప్రత్యేకతలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎండి.జహంగీర్, ట్రస్టు సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సంగు నరేందర్, గద్దె నర్సింహ, ఎదునూరి మల్లేశం, దయ్యాల నర్సింహ, ఎంఎ.ఇక్బాల్, గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-కుబేర్ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- యూఎస్‌పీసీ ధర్నాలకు సంపూర్ణ మద్దతు : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ-కుబేర్ పెండింగ్ బిల్లుల చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులు, లెక్చరర్ల మూడు నెలల జీతాలు, కాంట్రాక్టు లెక్చరర్ల జీతాలు, పీఆర్సీ బకాయిలు, ప్రావిడెంట్ ఫండ్ రుణాలు, పార్ట్ ఫైనల్స్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, మైనార్టీ గురుకుల టీచర్ల పీఆర్సీ బకాయిల బిల్లులు ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉండటం వల్ల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ-కుబేర్‌లతోని పెండింగ్ బిల్లులను ఈనెల 23వ తేదీలోగా చెల్లించకుంటే 24న జిల్లా ట్రెజరీ కార్యాలయాల ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో ధర్నా చేస్తామంటూ పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సంఘం చేపట్టే ధర్నా చాలా సమంజసమైందని పేర్కొన్నారు. ఆ కార్యక్రమాలకు తాను సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఈనెల 23వ తేదీలోగా ఈ-కుబేర్ పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. లేదంటే ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులందరూ 24న జరిగే ధర్నాలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని గతనెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలిలో తాను ప్రస్తావించానని గుర్తు చేశారు. ఆ తర్వాత రెండు సార్లు లేఖ ద్వారా ఆర్థిక మంత్రి దృష్టికి తెచ్చానని తెలిపారు. అయినా పెండింగ్ బిల్లుల చెల్లింపులు కాలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లుల చెల్లింపుల జాప్యాన్ని నివారించాలని సూచించారు. వెంటనే ఆ బిల్లులను చెల్లించాలని కోరారు.

ఇంటర్ పరీక్షలకు 15,720 మంది గైర్హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల్లో భాగంగా మంగళవారం మ్యాథమెటిక్స్ పేపర్-2ఏ, బాటనీ పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2 సబ్జెక్టులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రాశారని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 4,44,384 మంది దరఖాస్తు చేసుకున్నారనీ, వారిలో 4,28,664 (96.5 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. 15,720 (3.5 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. బి సెట్ ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశామని వివరించారు. నల్లగొండ, మెదక్, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వరంగల్, హైదరాబాద్ జిల్లాల్లో ఇంటర్ బోర్డు పరిశీలకులు పర్యటించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారని తెలిపారు. నల్లగొండలో ఇద్దరు, వనపర్తిలో ఒకరు ఒకరు చొప్పున ముగ్గురిపై మాల్‌ప్రాక్టీస్ కింద కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు.

ఆయుర్వేద వైద్యం ఆరోగ్యానికి ఎంతో మేలు

- వనమూలికా వైద్యసేవలు ప్రశంసనీయం
- హోంమంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ - హైదరాబాద్

ఆయుర్వేద డాక్టర్ జమాల్‌ఖాన్ ఔషధ వనమూలికల వైద్య సేవలను రాష్ట్ర హోంశాఖా మంత్రి మహ్మద్ మహమూద్ అలీ ప్రశంసిం చారు. మంగళవారం డాక్టర్ జమాల్ ఖాన్‌ను హైదరా బాద్‌లోని తన నివాసానికి ఆహ్వానించారు. ఆయన వైద్య సేవలను కొని యాడుతూ శాలువా కప్పి ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా డాక్టర్‌తో హోం మంత్రి మాట్లాడుతూ వనమూ లిక వైద్యం ఎంతో విశిష్టతతో కూడుకున్నదన్నారు. పురాతన కాలం నుంచి మానవాళికి ఉపయోగపడే ఆయుర్వేద వైద్య విధానం గూర్చి ప్రజలకు అవగా హన కలిగించాలని అభిప్రాయ పడ్డారు. గ్లోబల్ వార్మింగ్ రోజు రోజుకు వాతావరణం వేడెక్కి భూమిపై జీవరాశి మనుగడకే సవాల్‌గా మారిందన్నారు. మనిషి స్వార్థానికి అడవులను విచక్షణారహితంగా నరికి వేయడంతో ఎంతో విలువైన ఔషధ మొక్కలు అంతరించి పోతున్నాయని చెప్పారు. మానవ మనుగడకు అవసరమయ్యే వనమూలికా ఔషధ మొక్క లు నాటి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి భావితరాలకు ప్రాణ వాయు వును అందించాలన్నారు. ఇందుకు డాక్టర్ జామాల్‌ఖాన్ స్పందిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో వనమూలికల కొరత ఎక్కువగా ఉంటున్నదని అన్నారు. తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ విష సర్పాల బారినపడి మత్యువుకు చేరువవుతున్న దశలో వేలాది మందిని పాము కాటు బాధి తులను ఉచితంగా మందులను అందించారని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మానే రామకష్ణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ కర్ర అనిల్‌రెడ్డి. ఎస్కే షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

- నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం :రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్



రైతును ఓదార్చుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ-చొప్పదండి

రెండు, మూడ్రోజులుగా కురుస్తున్న వడగండ్ల వానతో పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతునూ ఆదుకుంటామని, ఎవరూ అధైర్య పడొద్దని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పలి వినోద్‌కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని చొప్పదండి మండలం మంగళపల్లె, రామడుగు మండలం వెంకట్రావుపల్లి, రామచంద్రపూర్, దత్తోజిపేట, లక్ష్మీపూర్ గ్రామాల్లో దెబ్బతిన్న వరి, మొక్కజొన్న, కర్బూజ, ఇతర పంటలను కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో వడగండ్ల వాన పడటంతో పెద్దఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. దాదాపు 21 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునే దిశగా చర్యలు వేగవంతం చేస్తునట్టు చెప్పారు. పంట నష్టం నివేదికను తక్షణమే సిద్ధం చేసి అందజేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించామన్నారు. నివేదిక అందిన వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రతి రైతునూ ఆదుకుంటామని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ భరోసా కల్పించారు. వారి వెంట జడ్పీ సీఈవో ప్రియాంక, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాసిరెడ్డి శ్రీధర్, తహసీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో స్వరూప, ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

మేడారం గోవింద రాజుల పూజారి దారుణ హత్య

తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ప్రముఖ పుణ్య క్షేత్రంలో విషాదం చోటుచేసుకుంది. మేడారం గోవింద రాజుల పూజారి దబ్బకట్ల రవి(45) సోమవారం సా యంత్రం దారుణ హత్యకు గుర య్యారు. ఈ ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాయి గ్రామానికి చెందిన దబ్బకట్ల రవి మేడారం అమ్మాయిని వివాహం చేసుకొని 20 ఏండ్లుగా ఇక్కడే నివసిస్తూ గోవింద రాజుల ఆలయ పూజారిగా కొనసాగుతున్నారు. కాగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అయన్ని అతి కిరాతకంగా బండరాళ్లతో మోది(గుద్ది) హత్య చేసారు. పూజారి హత్యతో స్వగ్రామం కొండాయి, మేడారం గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు తెలపడంతో స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరరావు, పస్రా సీఐ శంకర్, పోలీసులు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ పోలీసు బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అకాల వర్షానికి కరెంట్ లేకపోవడంతో సీసీ కెమెరాలు కూడా పనిచేయలేదని స్థానికులు తెలిపారు.



(ఫైల్)

కేంద్రం వల్లే తెలంగాణ యువతకు గడ్డుకాలం

- గవర్నర్ వ్యాఖ్యలపై మంత్రి సత్యవతి బహిరంగ లేఖ



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ యువత త్యాగాల వల్లనే తెలంగాణ వచ్చిందని, కానీ ప్రస్తుతం తెలంగాణ యువత గడ్డుకాలం ఎదుర్కొంటుందని, త్వరలో మంచి రోజులు వస్తాయని రాష్ట్ర గవర్నర్ తమిళిసై అన్న వ్యాఖ్యలపై గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. మంగళవారం హన్మకొండలోని హరిత హోటల్‌లో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గవర్నర్ వ్యాఖ్యలపై బహిరంగ లేఖ విడుదల చేశారు. ఉన్నతమైన పదవిలో ఉన్న గవర్నర్‌పై గిరిజన బిడ్డగా తనకు గౌరవం ఉండేదని, కానీ రోజురోజుకు తన గౌరవాన్ని దిగదార్చుకుంటున్నారన్నారు. గవర్నర్‌లా కాకుండా కేంద్ర ప్రభుత్వ ఏజెంట్‌గా మాట్లాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ యువత రాష్ట్ర ప్రభుత్వం వల్ల గడ్డు కాలం ఎదుర్కోవడం లేదని, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే యువత తీవ్ర నిరాశ నిస్పృహల మధ్య ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రతేడాది 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ కనీసం ఒక్క రోజైనా రాష్ట్రానికి రావాల్సిన నిధుల పైన విభజన హామీలపైన కేంద్రాన్ని అడిగారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లక్ష ప్రభుత్వ ఉద్యోగాల హామీని దాటి 2,30,000 పైగా ఉద్యోగాలను భర్తీ చేసామని తెలిపారు. అలాగే, తెలంగాణకు దక్కాల్సిన విద్యా సంస్థల విషయంలోనూ తీరని అన్యాయం చేస్తున్నారని, రాష్ట్రానికి ఒక నవోదయ పాఠశాల గాని మెడికల్ కాలేజీగాని ఇవ్వలేదని ఆరోపించారు. విభజన చట్టం హామీలైన గిరిజన యూనివర్సిటీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వకుండా తెలంగాణ యువతను మోసం చేసిందని అన్నారు. యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉన్నత విద్యాసంస్థలను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో తీసుకొచ్చిన యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ బిల్లును కూడా తొక్కిపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ కుడా చైర్మెన్ మర్రి యాదవరెడ్డి, జెడ్పీటీసీ పెద్ది స్వప్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కరస్పాండెంట్

- తల్లిదండ్రుల ఆందోళన
- నిందితునికి రిమాండ్



నవతెలంగాణ - భువనగిరిరూరల్

విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువుకు విపరీతపు బుద్ధి పుట్టింది.. ఓ కరస్పాండెంట్ ప్రత్యేక తరగతుల పేరిట విద్యార్థినులను పాఠశాలకు రప్పించి వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేశాడు. అతన్ని కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఈ ఘటన మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. విద్యార్థినులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూలు కరస్పాండెంట్ రఘువెంకట సురేష్‌కుమార్ ఆదివారం ప్రత్యేక తరగతుల పేరుతో 10వ తరగతి విద్యార్థినులను పాఠశాలకు రమ్మన్నాడు. ఒక్కో విద్యార్థిని తన ఛాంబర్‌కు పిలుపించుకొని అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని ఒక విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పింది. దాంతో వారు పాఠశాలకు వచ్చి కరస్పాండెంట్‌ను నిలదీశారు. పాఠశాల ఎదుట పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు ధర్నాకు దిగారు. పలువురు విద్యార్థినులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరస్పాండెంట్ తమ పట్ల ప్రవర్తించిన తీరును వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. డ్రెస్ ఇలా వేసుకోవాలి, అలా వేసుకోవాలి అంటూ విద్యార్థినుల మీద చేతులు వేస్తూ అసభ్యంగా ప్రవర్తించాడని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సైదులు, డీసీపీ, ఏసీపీలు పాఠశాల వద్దకు చేరుకొని విద్యార్థినుల నుంచి వివరాలు సేకరించారు. నిందితున్ని అరెస్టు చేసి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

మొరంచ వాగులో రైతు గల్లంతు

చిట్యాల : జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని వెంచరామి శివారు మొరంచ వాగులో మంగళవారం ఓ రైతు గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంచరామి గ్రామానికి చెందిన ఒడ్డారపు మొగిలయ్య, తోట లక్ష్మయ్య, తోట లక్ష్మణ్ వాగు అవతల ఉన్న పొలాలకు వెళ్లారు. ఈ క్రమంలో వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు మొగిలయ్య నీట మునిగాడు. తోటి రైతులు అతన్ని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. నీటి ఉధృతికి కొట్టుకుపోయాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. వాగులో గాలింపు చర్యలు చేపట్టారు. అయినా మొగిలయ్య ఆచూకీ లభించలేదు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

సంపాదకీయం

అ'న్యాయం'!

తమకు అనుకూలమైన తీర్పులిచ్చే న్యాయమూర్తులకు మాత్రం రాజ్యసభ సభ్యత్వం, గవర్నరు పదవి ఇచ్చి మోడీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోంది. ఈ సంప్రదాయం వీరి హయాంలోనే వచ్చింది కాకపోవచ్చు కానీ, నేడు మునుపెన్నడూ లేనంతగా పెచ్చరిల్లిపోయింది. అక్కడితో ఆగకుండా సుప్రీంకోర్టు న్యాయమూర్తులనే హెచ్చరించే స్థాయికి మోడీ సర్కారు చేరుకుంది. ఈ విమర్శల్లో ఆంతర్యం న్యాయవ్యవస్థను లొంగదీసుకోవడమే. సుప్రీంకోర్టు తమకు అనుకూలంగా వ్యవహరించకపోతే సహించబోమని చెప్పడమే.



కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా... వారంత దేశద్రోహులు, జాతి వ్యతిరేకులు. ప్రస్తుతం బీజేపీ పాలనలో ఇదొక అప్రకటిత శాసనంగా మారిపోయింది. పలువురు రాజకీయ నాయకులు, హక్కుల, సామాజిక కార్యకర్తలు తదితరులపై దేశద్రోహులు అంటూ ముద్ర వేస్తున్న కమలనాథులు, ఆఖరుకు న్యాయమూర్తులను కూడా వదలడం లేదు. వారు కూడా దేశ వ్యతిరేకులేనంటూ, 'యాంటి ఇండియా గ్యాంగ్' అంటూ సాక్షాత్తు కేంద్ర న్యాయశాఖ మంత్రి, బీజేపీ నేత కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. శనివారం ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న మంత్రి 'సామాజిక కార్యకర్తలుగా చెప్పుకొనే యాంటి ఇండియా గ్యాంగ్‌లో భాగమైన కొంతమంది జడ్జీలు న్యాయవ్యవస్థను ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పాత్ర పోషించేలా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు' అంటూ తీవ్రవ్యాఖ్యలే చేశారు. అంతే కాదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించడాన్ని కూడా తప్పుపట్టారు.

మొదట సుప్రీంకోర్టు రాజ్యాంగాన్ని దారి మళ్లించిందన్నారు. ఆ తరవాత న్యాయమూర్తులు ఎన్నికలలో గెలవాల్సిన అవసరం లేదు కదా! అన్నారు. ఇప్పుడు పదవీ విరమణ చేసిన తర్వాత న్యాయమూర్తులు క్రియాశీల సామాజిక కార్యకర్తలుగా వ్యవహరిస్తే వారి విషయంలో చట్టం తనపని తాను చేసుకుపోతుంది అంటూ బెరింపులకు దిగుతున్నారు. ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపితే ప్రతిపక్ష నాయకుల మీద ప్రయోగించినట్టే సీబీఐ, ఈడీలను మాజీ న్యాయమూర్తులపై కూడా ప్రయోగించక తప్పదని చెప్పకనే చెపుతున్నారు. ఇది ప్రస్తుతం బాధ్యతలలో ఉన్న న్యాయమూర్తులకు కూడా ఓ హెచ్చరికలాంటిదే. ఈ హెచ్చరిక జారీ చేసింది న్యాయవ్యవస్థతో నిరంతరం జగడం పెట్టుకుంటున్న కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజునే కావడం గమనార్హం.

ఇప్పటికే స్వతంత్ర వ్యవస్థలన్నింటినీ కబళించిన మోడీ సర్కార్, న్యాయవ్యవస్థను కూడా తమ స్వాధీనంలోకి తెచ్చుకోవాలని కృతనిశ్చయంతో ఉంది. అందుకనే న్యాయవ్యవస్థ మీద పదే పదే కిరణ్ రిజిజు ప్రతికూల వ్యాఖ్యలు చేస్తున్నారు. కొలీజియం వ్యవస్థను తప్పుపట్టిన ఆయన న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమించుకోవడం ఏమిటి అని ప్రశ్నించారు. న్యాయమూర్తులే న్యాయమూర్తులను నియమించే కొలీజియం వ్యవస్థలో ఏలిన వారి అనుయాయులు న్యాయమూర్తులయ్యే అవకాశం లేకపోవడం ప్రభుత్వాన్ని కలవర పరుస్తోంది. అధికారపార్టీ తమకు అనుకూలమైన న్యాయమూర్తులను నియమించడం అంటే న్యాయ వ్యవస్థ స్వయం ప్రతిపత్తిని, నిష్పాక్షికతను దెబ్బ తీయడమే.

ప్రభుత్వం మీద విమర్శను మోడీ పై విమర్శగా, మోడీ మీద విమర్శను దేశం మీద విమర్శగా పరిగణిస్తున్నతీరు స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. భారత న్యాయవ్యవస్థ హైజాక్‌కు గురవుతున్నదని, ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని రాహుల్ గాంధీ లేదా ఏ ఇతరులు చెప్పినా.. అది దేశ న్యాయవ్యవస్థను అణచివేసే ప్రయత్నంలో భాగమేనని రిజిజు వెల్లడించారు. అయితే, కొలీజియం, న్యాయవ్యవస్థ, జడ్జిలపై రిజిజు చేసిన వ్యాఖ్యలను ఏవిధంగా చూడాలి?

తమకు అనుకూలమైన తీర్పులిచ్చే న్యాయమూర్తులకు మాత్రం రాజ్యసభ సభ్యత్వం, గవర్నరు పదవి ఇచ్చి మోడీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోంది. ఈ సంప్రదాయం వీరి హయాంలోనే వచ్చింది కాకపోవచ్చు కానీ, నేడు మునుపెన్నడూ లేనంతగా పెచ్చరిల్లిపోయింది. అక్కడితో ఆగకుండా సుప్రీంకోర్టు న్యాయమూర్తులనే హెచ్చరించే స్థాయికి మోడీ సర్కారు చేరుకుంది. ఈ విమర్శల్లో ఆంతర్యం న్యాయవ్యవస్థను లొంగదీసుకోవడమే. సుప్రీంకోర్టు తమకు అనుకూలంగా వ్యవహరించకపోతే సహించబోమని చెప్పడమే. అరుణ్ జైట్లీ, రవిశంకర్ ప్రసాద్ న్యాయశాఖమంత్రులుగా ఉన్నప్పుడు కూడా ఇంత బాహాటంగా దాడి జరగలేదు. ప్రభుత్వాధినేత దన్ను, ప్రోద్బలం లేకుండా కిరణ్ రిజిజు ఇలాంటి సాహసం చేయగలరా? కాస్త ఎక్కువకాలం ప్రధాన న్యాయమూర్తులుగా ఉండే అవకాశం వచ్చినవారు ప్రభుత్వానికి అడుగులకు మడుగులొత్తడం లేదు. ఇది ప్రభుత్వానికి సంకటంగా మారుతోంది. సకల రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసంచేస్తున్న మోడీ సర్కారుకు సుప్రీంకోర్టు రాజ్యాంగానికి అనుగుణంగా వ్యవహరించడం మింగుడు పడటం లేదు. ఆ అసహనమే ఇలాంటి వ్యాఖ్యలకు కారణం.

ఒకప్పుడు మధ్యాహ్నం పారిశ్రామిక ప్రాంతాలు రోడ్లనిండా కార్మికులతో కళకళలాడేవి. మొదటి షిఫ్టు అయిపోయి బయటకు వచ్చేవారు కొందరైతే... రెండవ షిఫ్టు డ్యూటీలో చేరేవారు మరికొందరు. కానీ ఇప్పుడా ప్రాంతాలు మధ్యాహ్నం నిర్మానుష్యంగా, ఎడారులను తలపిస్తున్నాయి. కంపెనీలలో బందీలై కార్మికులు పనిచేస్తూనే ఉంటారు. కానీ బయటకు ఎత్తైన గోడలు, మూసివేసిన గేట్లు తప్ప ఏమీ కనిపించవు. లోపల ఏమిజరిగినా దిక్కులేదు. కార్మికశాఖ అధికారులకూ, పాలకులకూ ఇవేవీ పట్టవు.

పొట్టచేత పట్టుకుని రాష్ట్రాల సరిహద్దులు దాటి వచ్చి పనిచేస్తున్న వలస కార్మికులు తీవ్ర అభద్రతా భావంలో ఉన్నారు. ఒకవైపు యాజమాన్యాల నిర్బంధం, శ్రమదోపిడీ... మరోవైపు వీరిని తెచ్చిన ఏజెంట్లూ, స్థానిక నాయకులూ, వీరికి తోడు పోలీసుల దాడులు నిత్యకృత్యమైనాయి. రాత్రులు రోడ్ల మీద కనిపించిన వలస కార్మికులను ఐడెంటిటీ కార్డులు చూపించాలంటున్నారు. వారి దగ్గర ఏముంటుంది? అంతే... వారిని దొంగలుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా అనుమానిస్తున్నారు. వేధిస్తున్నారు. వలస కార్మికుల పరిస్థితులు, బ్రోకర్ల మాయలో పడి, అరబ్బు దేశాలలో బానిస చాకిరీ చేస్తూ చితికిపోతున్న కార్మికుల పరిస్థితులను పోలి ఉన్నాయి.

నూతన పద్ధతుల్లోనే కార్మికోద్యమ నిర్మాణం సాధ్యం

పారిశ్రామిక కార్మికుల సమస్యల మీద ఫిబ్రవరి 10 నుంచి మార్చి 5వరకు సీఐటీయూ విస్తృతమైన కాంపెయిన్ నిర్వహించింది. మార్చి 6న లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. రానున్న కాలంలో ఐక్య కార్మికోద్యమానికి ఇది ఆరంభం మాత్రమే! కనీస వేతనాలు, రోజుకు 7 గంటలు, వారానికి 5రోజుల పని డిమాండ్లు కేంద్ర బిందువుగా ఈ కృషి జరిగింది. కార్మికులలో మంచి ప్రభావం చూపింది. పారిశ్రామిక కార్మికులు సీఐటీయూను ఒక ఆశాజ్యోతిగా చూస్తున్నారు. ఎర్రజెండా వెలుగులో తమ భవిష్యత్తు నిర్మించుకోవచ్చునన్న ఆశలు వారిలో చిగురిస్తున్నాయి. ఇందుకు కారణం వారు అనుభవిస్తున్న సమస్యలే!



ఎస్. వీరయ్య

ఒకవైపు సీఐటీయూ ఈ కృషి చేస్తుంటే, మరోవైపు యాజమాన్యాల కొమ్ముకాస్తున్న బీజేపీ ఏజెంట్లు కొందరు తప్పుడు ఆరోపణలతో ప్రచారం ప్రారంభించారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.18వేలుగా నిర్ణయించిందనీ, సీఐటీయూ మాత్రం దానిని అడ్డుకున్నదనీ, 26వేలు ఇవ్వాలనే పేరుతో 18వేలు అమలు కాకుండా చేసిందనీ దుష్ప్రచారం చేశారు. దీనిని కార్మికులు నమ్మలేదు. నిజానికి జరిగిందేమిటి? 73 షెడ్యూలు రంగాలుండగా ఐదు రంగాలకు మాత్రమే రూ.18వేలు కనీస వేతనం రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాల ఒత్తిడితో అవికూడా గెజిట్ చేయకుండా ఆపింది. తక్షణం ఆ ఐదు జీఓలు అమలు చేయాలని సీఐటీయూ, ఇతర కార్మిక సంఘాలు కూడా కోరాయి. అదే సమయంలో కనీస వేతనం 24వేలు డిమాండు న్యాయబద్ధతను వివరించాయి. బిఎంఎస్ మినహా మిగిలిన సంఘాలన్నీ కలిసి ఐక్య పోరాటం కూడా చేసాయి. (ఫ్లోర్ లెవెల్ మినిమమ్ వేజ్) కనీస వేతనం కేవలం రూ.4,628గా నిర్ణయించిన కేంద్ర బీజేపీ పాలకులకు ఇది మింగుడు పడలేదు.

> ప్రయివేటు కంపెనీలే కాదు, ప్రతిష్టాత్మకమైన సింగరేణి బొగ్గు గనులలోనూ ఇదే పరిస్థితి. ఆదర్శ యజమానిగా ఉండవల్సిన సింగరేణిలో కూడా వలస కార్మికుల శ్రమదోపిడీ యధేచ్ఛగా సాగుతున్నది. ఎనిమిది వేల మంది వలస కార్మికులు, ఓపెన్ కాస్ట్ గనులలో పని చేస్తూ కంపెనీ ఆవరణలోనే బందీలై ఉన్నారు. వారి దగ్గరికి యూనియన్ల కార్యకర్తలకు ప్రవేశం లేదు. ఎన్ని రోజులు సింగరేణి కార్మికులు సమ్మె చేసినా ఉత్పత్తి సాగేలా ఈ వలస కార్మికుల చేత చేయిస్తున్నారు.

కార్యకర్తలు, నాయకులు నిర్వహించిన సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. కార్మికుల హృదయవిదారక పరిస్థితులు కనిపించాయి. మార్క్స్ కాలం నాటి ఇంగ్లండులో కార్మికుల స్థితిగతులను స్ఫురిస్తున్నాయి. ప్రపంచీకరణ మాయలో కార్మికుల జీవిత స్థితిగతుల కాలచక్రం 150ఏండ్లు వెనక్కి పోయినట్టు అనిపిస్తున్నది. పని పరిస్థితులు గానీ, కుటుంబ జీవితంగానీ, నివాస పరిస్థితులుగానీ చూస్తే పెట్టుబడిదారుల లాభతృష్ణ, అమానవీయ దోపిడీ స్పష్టమవుతుంది. నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దుచేసింది. కానీ, ఈ అధికారిక ప్రక్రియకు ముందే, కార్మికులకు, చట్టపరమైన హక్కులు అందనంత దూరం వెళ్ళిపోయాయి. వాటిని చట్టబద్ధం చేసింది కేంద్ర ప్రభుత్వం. మానవ జాతి చరిత్రలో జరిగినవన్నీ ఇంతే గదా! అమలులోకి వచ్చిన తర్వాత చట్టబద్ధమవుతాయి. ఇక్కడ కూడా అదే జరిగింది. సరళీకృత ఆర్థిక విధానాల ఫలితమిది.


ఒకప్పుడు మధ్యాహ్నం పారిశ్రామిక ప్రాంతాలు రోడ్లనిండా కార్మికులతో కళకళలాడేవి. మొదటి షిఫ్టు అయిపోయి బయటకు వచ్చేవారు కొందరైతే... రెండవ షిఫ్టు డ్యూటీలో చేరేవారు మరికొందరు. కానీ ఇప్పుడా ప్రాంతాలు మధ్యాహ్నం నిర్మానుష్యంగా, ఎడారులను తలపిస్తున్నాయి. కంపెనీలలో బందీలై కార్మికులు పనిచేస్తూనే ఉంటారు. కానీ బయటకు ఎత్తైన గోడలు, మూసివేసిన గేట్లు తప్ప ఏమీ కనిపించవు. లోపల ఏమిజరిగినా దిక్కులేదు. కార్మికశాఖ అధికారులకూ, పాలకులకూ ఇవేవీ పట్టవు. ఒక కంపెనీ సెక్యూరిటీ గార్డు పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో 8గంటల పనిదినం ఉన్న కొలువు కోసం పదిరోజులు తిరిగాడు. కాళ్ళు అరిగాయే తప్ప అలాంటి ఉద్యోగం దొరకలేదు. ఇది ఆయన ఒక్కడి పరిస్థితి కాదు. అన్ని కార్మికవాడలలో, మెజారిటీ కార్మికుల పరిస్థితి ఇదే. సూర్యోదయంతో కంపెనీలో అడుగుపెడితే సూర్యాస్తమయం తర్వాతనే బయటకు వచ్చేది. లోపలికి పోయేదైనా, బయటకు వచ్చేదైనా మసక చీకటిలోనే. కారవాన్ పారిశ్రామిక ప్రాంతంలో ఒక మహిళ రెండు నెలలు పనిచేసింది ఒక కంపెనీలో. ఉత్త చేతులతో బయటకు గెంటారు. చేసిన పనికి జీతం అడిగితే "నీవెప్పుడూ మా కంపెనీలో పనిచేయలేదు పొమ్మ"న్నారు. పని చేసినట్టు ఆధారం లేదు. అపాయింట్‌మెంట్ లెటర్ కాదు... కనీసం రిజిస్టరులో ఆరోజు పని చేసినట్టు పేరు కూడా లేదు. ఈ పరిస్థితి ఆ ఒక్క మహిళకే కాదు, వేలాది కాంట్రాక్టు, వలస కార్మికుల దుస్థితి ఇది. రెగ్యులర్ కార్మికులకుతోడు కొంతమంది తాత్కాలిక కార్మికులు పనిచేసేది ఒకప్పుడు. ఇప్పుడది తిరగబడింది. తాత్కాలిక కార్మికులకు తోడు కొద్దిమందిని మాత్రం పర్మినెంట్ కార్మికులుగా నియమిస్తున్నారు. వనపర్తి జిల్లాలో ఒక కంపెనీ యాజమాన్యం శ్రామిక మహిళలకు తాగునీరు కూడా ఇవ్వటం లేదు. నీళ్ళు తాగితే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన కోసం బాత్‌రూమ్‌కు పోతారట. ఆ మేరకు ఉత్పత్తి సమయం వృధా అవుతుందట! లాభం తగ్గుతుందట! మరో పారిశ్రామిక యజమాని మహిళల బాత్‌రూమ్ ముందు సూపర్వైజర్‌తో పర్యవేక్షణ చేయిస్తాడట! బాత్‌రూమ్‌లో ఎక్కువసేపు ఉన్నారని తలుపు కొడతాడట. లాభం కోసం పని చేయించే పెట్టుబడిదారీ ప్రపంచంలో ఒక మానవీయ విలువలకు తావెక్కడిది? రక్తం రుచిమరిగిన క్రూర మృగానికీ, లాభం రుచిమరిగిన పెట్టుబడిదారుకూ తేడా ఏమున్నది? రోబోల యుగంలో ఉన్నామంటూనే పురుషులకు రూ.415, రోజు కూలీ ఇస్తూ, మహిళలకు రూ.350 మాత్రమే ఇస్తున్నారు. సమాన పనికి సమాన చట్టం ఇక్కడ కనిపించదు. ఆధునిక పెట్టుబడిదారు లాభార్జనకు ఫ్యూడల్ పురుషాధిక్యత తోడైంది. ఏండ్ల తరబడి అప్రంటీసులుగా, ట్రెయినీలుగా పని చేయిస్తున్నారు. కరీంనగర్ గ్రానైట్ కార్మికులకు నెలకు ఒక్కరోజు, అమావాస్య రోజు మాత్రమే సెలవు ఉంటుంది. మల విసర్జనకు టాయిలెట్ సౌకర్యం లేదు. అనేక ప్రాంతాలలో సగానికి మించి వలస కార్మికులున్నారు. కానీ, వలస కార్మికుల రక్షణ చట్టమే ఈ దేశం గురించి వలసపోయినట్టున్నది. ఇదే కాదు... ఏ కార్మిక చట్టమూ అమలు కావటం లేదు.

వలస కార్మికులకు వసతి సౌకర్యం యాజమాన్యమే కల్పిస్తున్నది. పోచంపల్లి ప్రాంతంలో ఆ గదులలో నిద్రించలేక, వేసవిలో రోడ్డు పక్కన పడుకుంటున్నారు. పాములు, తేళ్ళ బారిన పడిన కార్మికులకు దిక్కులేదు. గదిలో పందికొక్కులు తవ్విన మట్టి కుప్పల మధ్య కూర్చొని అన్నంతింటున్న కార్మికులు వీరు. సంగారెడ్డి ప్రాంతంలో చిన్న చిన్న రేకుల షెడ్లలో ఒక్కొక్క గదిలో 6నుంచి 20 మందిని కుక్కుతున్నారు. అనేక కంపెనీలలో గేటులో పలనే కార్మికుల నివాసాలు. ఎవరూ వారిని కలిసే వీలులేదు. ఉత్తర భారత రాష్ట్రాల నుంచి, ఏజెంట్ల ద్వారా ఈ కార్మికులను సరఫరా చేస్తున్నారు. 3 లేదా 6 నెలలకో బ్యాచి మారుతుంది. ఎవరినీ ఏడాది పొడవునా పనిచేయనీయరు. మరోవైపు స్థానిక ప్రజాప్రతినిధులు, బూర్జువా పార్టీలనాయకులూ యాజమాన్యాల చంకలో చేరారు. ఎవరి భాగం వారికి యాజమాన్యాలు ముట్టజెబు తున్నాయి. స్థానికుల నుంచి ఈ కార్మికులకు అండదొరకకుండా, యూనియన్లు ఆ ఛాయలకు రాకుండా చేసే బాధ్యత వీరిది.

> ఇప్పుడు పారిశ్రామిక కార్మికులను సంఘటిత పరచటం ట్రేడ్ యూనియన్ నాయకులకు సవాలుగా మారింది. వారి నివాస ప్రాంతాలలో కలిసి, గంటల తరబడి వారితో గడిపి, వారిని అర్థం చేసుకున్నప్పుడే వారిని సంఘటితం చేయటం, చైతన్య పరచటం సాధ్యపడుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసి బయలుదేరి, సాయంత్రానికి ఇంటికి తిరిగి వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఈ పని సాధ్యం కాదు. విప్లవ చైతన్యంతో విప్లవ కార్మికోద్యమం నిర్మించే లక్ష్యంతో పనిచేస్తే ఇది సాధ్యం కానిదేమీ కాదు.

ప్రయివేటు కంపెనీలే కాదు, ప్రతిష్టాత్మకమైన సింగరేణి బొగ్గు గనులలోనూ ఇదే పరిస్థితి. ఆదర్శ యజమానిగా ఉండవల్సిన సింగరేణిలో కూడా వలస కార్మికుల శ్రమదోపిడీ యధేచ్ఛగా సాగుతున్నది. ఎనిమిది వేల మంది వలస కార్మికులు, ఓపెన్ కాస్ట్ గనులలో పని చేస్తూ కంపెనీ ఆవరణలోనే బందీలై ఉన్నారు. వారి దగ్గరికి యూనియన్ల కార్యకర్తలకు ప్రవేశం లేదు. ఎన్ని రోజులు సింగరేణి కార్మికులు సమ్మె చేసినా ఉత్పత్తి సాగేలా ఈ వలస కార్మికుల చేత చేయిస్తున్నారు.

పొట్టచేత పట్టుకుని రాష్ట్రాల సరిహద్దులు దాటి వచ్చి పనిచేస్తున్న వలస కార్మికులు తీవ్ర అభద్రతా భావంలో ఉన్నారు. ఒకవైపు యాజమాన్యాల నిర్బంధం, శ్రమదోపిడీ... మరోవైపు వీరిని తెచ్చిన ఏజెంట్లూ, స్థానిక నాయకులూ, వీరికి తోడు పోలీసుల దాడులు నిత్యకృత్యమైనాయి. రాత్రులు రోడ్ల మీద కనిపించిన వలస కార్మికులను ఐడెంటిటీ కార్డులు చూపించాలంటున్నారు. వారి దగ్గర ఏముంటుంది? అంతే... వారిని దొంగలుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా అనుమానిస్తున్నారు. వేధిస్తున్నారు. వలస కార్మికుల పరిస్థితులు, బ్రోకర్ల మాయలో పడి, అరబ్బు దేశాలలో బానిస చాకిరీ చేస్తూ చితికిపోతున్న కార్మికుల



పరిస్థితులను పోలి ఉన్నాయి.

హిందీ, ఒరియా వంటి భాషలలో కరపత్రం చూసిన ఈ కార్మికుల సంతోషానికి అవధులు లేవు. ఆపద్బాంధవులు తమదగ్గరికే వచ్చినట్టు భావిస్తున్నారు. ఎర్రజెండా నీడన చోటు కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ కరపత్రం అందటంతో వారి చేతికి ఏదో గొప్ప ఆయుధం దొరికినంతగా ఊపిరి పీల్చుకుంటున్నారు. తమ స్వరాష్ట్రాలోని కార్మికులకు, ఈ రాష్ట్రంలోనే ఇతర పారిశ్రామిక ప్రాంతాలలోని తమ మిత్రులకు సెల్‌ఫోన్ ద్వారా పంపిస్తున్నారు. కానీ సంతకాల సేకరణకు చేసిన ప్రయత్నాలు అంతగా ఫలించలేదు. సంతకాలు చేసేందుకు వారికి ధైర్యం చాలటం లేదు. ఎంతో కొంత ధైర్యం చేసిన చోట సభలూ, ప్రదర్శనలలో మాత్రం పాల్గొంటున్నారు. వ్యక్తిగతంగా తమ సమస్యలు వివరిస్తున్నారు.

ఇప్పుడు పారిశ్రామిక కార్మికులను సంఘటిత పరచటం ట్రేడ్ యూనియన్ నాయకులకు సవాలుగా మారింది. వారి నివాస ప్రాంతాలలో కలిసి, గంటల తరబడి వారితో గడిపి, వారిని అర్థం చేసుకున్నప్పుడే వారిని సంఘటితం చేయటం, చైతన్య పరచటం సాధ్యపడుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసి బయలుదేరి, సాయంత్రానికి ఇంటికి తిరిగి వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఈ పని సాధ్యం కాదు. విప్లవ చైతన్యంతో విప్లవ కార్మికోద్యమం నిర్మించే లక్ష్యంతో పనిచేస్తే ఇది సాధ్యం కానిదేమీ కాదు. ■



శోభకృత్ కాలానికి స్వాగతం..

కొత్త చిగుర్లు తొడుగుతోంది..
కాలమయిందని చెట్టు..
పరవశించిన ప్రకృతి మలుపు
కమ్మని కోకిల పిలుపు..
పాత కొత్తల మేలవింపుతో
"షష్టి వర్ష కాల చక్రం" మార్పును
ఆహ్వానించడమే నూతన వత్సర "ఉగాది"..
షడ్రుచుల పచ్చడి సారాన్ని ఆస్వాదిస్తూ..
మన జీవన సమ్మిళిత విశ్వాస స్ఫూర్తితో..
ఆశయ సాధనే అంతిమ లక్ష్యంగా..
నిర్భయంగా ప్రయాణాలు, ప్రయత్నాలు చేస్తాం..
అదే..జీవిత సత్యం విజయ రహస్యం..
మెరుగులకైనా, మెరుపులకైనా
"మార్పే" చక్కని మేళవింపు..
సుఖసంతోషాలకు ఏకైక నియమం..
రాత్రి ప్రశాంతంగా నిద్ర పోనియ్యని
పనులేవి పగలు చేయరాదు..
పగలు తలదించుకునే పనులను
రాత్రి తలపెట్టకూడదు..
వీటిని నిత్య జీవితంలో అమలు చేసే వారిని
కాలం కావ్య గర్భం(చరిత్ర)లో నిలుపుతుంది..
కాదంటే? కాల గర్భంలో కలుపుతుంది..
మనలోని శక్తి యుక్తులను పోగుచేసుకుని
నిన్నటి కన్నా! నేడు కొత్త తలంపుతో
నెగ్గేదాకా తగ్గేదే లేదని..
నూతన శోభకృత్ వత్సరానికి
స్వాగతం పలుకుదాం...

- మేకిరి దామోదర్,
సెల్:9573666650.

ఉక్రెయిన్ సంక్షోభం - పశ్చిమ దేశాల ఇరకాటం

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ రష్యాలో పర్యటిస్తున్నారు. తుది ప్రకటన విడుదల కాకముందే ప్రపంచ మీడియాలో పరి పరి విధాల వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. ఉక్రెయిన్ సమస్య పరిష్కారానికి 12 అంశాలతో చైనా చేసిన ప్రతిపాదన ఇప్పుడు ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి పన్నెండు అంశాలతో చైనా ఒక ప్రతిపాదనను ముందుకు తెచ్చిన పూర్వరంగంలో ఆసక్తి మరింతగా పెరిగింది. అమెరికా, ఇతర నాటో కూటమి దేశాలకు ఇది మింగా కక్కలేని పరిస్థితిని ఏర్పరచింది. చైనా ప్రతిపాదనలపై చర్చించేందుకు తమకు అభ్యంతరం లేదని రష్యా స్పష్టంగా స్పందించింది. తాము కూడా వాటిని పరిగణనలోకి తీసుకుంటామని ఉక్రెయిన్ ప్రకటించింది. ఈ అంశాలపైనే ప్రధానంగా జిన్‌పింగ్-పుతిన్ మంగళవారంనాడు నాలుగున్నర గంటల పాటు చర్చలు జరిపినట్లు వార్తలు. ఇతర అంశాలపై బుధవారంనాడు కూడా కొనసాగుతాయి. మాస్కో చర్చల గురించి అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ మాట్లాడుతూ... ఐరాస నిబంధనల ప్రకారం ఉక్రెయిన్ సంక్షోభాన్ని నివారించాలన్న చైనా ప్రతిపాదనల్లోని ఒక అంశం మీద నిజానికి చైనా దానికి కట్టుబడితే ఇదే ప్రాతిపదిక మీద వ్లదిమిర్ జెలెన్‌స్కీ, ఉక్రెయిన్‌తో కూడా షీ జిన్‌పింగ్ మాట్లాడాలని అన్నాడు. తమ మీద జరుపుతున్న దాడికి స్వస్తి పలికేందుకు చైనా తన పలుకుబడిని ఉపయోగించగలదని, జెలెన్‌స్కీ, షీ మధ్యనేరుగా చర్చలు జరపాలని ఉక్రెయిన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒలెగ్ నికొలెంకో కోరాడు. వీలైనప్పుడు తమ దేశాన్ని సందర్శించాలని పుతిన్‌ను కోరినట్లు షీ జిన్‌పింగ్ వెల్లడించాడు.



ఎం కోటేశ్వరరావు

మరియాపూల్ ప్రాంతాన్ని పుతిన్ సందర్శించారు. ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలను అందించేందుకు నాటో కూటమి పూనుకుంది. దానిలో భాగంగా గతంలో సోవియట్ నుంచి పొందిన మిగ్ 29 విమానాలను పోలాండ్, స్లోవేకియా దేశాలు ఉక్రెయిన్‌కు అందచేసి రష్యా మీదకు పురికొల్పుతున్నాయి. కిరాయి మూకల పేరుతో పోలాండ్ తన మిలిటరీని కూడా పంపినట్లు వార్తలు. ఇలాంటి వాటితో పుతిన్ సేనలు ఓటమి ఖాయమంటూ మరోవైపున ప్రచారం. చైనా బెలూన్ కూల్చివేతకు ప్రతీకారం అన్నట్లుగా అమెరికా ప్రయోగించిన ఒక నిఘా డ్రోన్లను నల్ల సముద్రంలో రష్యా విమానాలు కూల్చివేశాయి. ఫిన్లండ్ నాటోలో చేరేందుకు టర్కీ అంగీకారం తెలిపింది. ఇలా అనేక కీలక పరిణామాలు జిన్‌పింగ్ రాక ముందు జరిగాయి.

ఇరు దేశాల మధ్య స్నేహబంధం, ఇతర సంబంధాలు మరింత పటిష్టం కావించుకోవటం గురించి చివరి రోజు ఎలాగూ చెబుతారు. చైనా ముందుకు తెచ్చిన ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కార అంశాల చుట్టూ ఇప్పుడు చర్చ నడుస్తున్నది. ఈ పర్యటనతోనే అవి కొలిక్కి వచ్చే అవకాశాలు లేవు. ఇది ప్రారంభం మాత్రమే. పశ్చిమ దేశాలు నడిపే శల్యసారథ్యం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది. ఇప్పటి వరకు జరిగిన పరిణామాల్లో ఉక్రెయిన్ తొలి రోజుల్లో చర్చలకు సిద్ధపడినా అమెరికా తన పథకాన్ని అమలు జరిపేందుకు వాటిని చెడగొట్టింది. రష్యా లేవనెత్తిన తన భద్రత అంశాలను విస్మరించటమేగాక దానిపై ఆంక్షల కత్తికట్టింది. ఇతర పశ్చిమ దేశాలు వంతపాడుతున్నాయి. పుతిన్‌తో చర్చించిన తరువాత షీ జిన్‌పింగ్ అవసరమైతే ఉక్రెయిన్ కూడా వెళతారని వార్తలు. గతేడాది డిసెంబరు 30న షీ జిన్‌పింగ్‌తో పుతిన్ జరిపిన వీడియో చర్చలలో మాస్కో రావాలని పుతిన్ ఆహ్వానించినా, కేవలం వారం రోజుల ముందే షీ టూర్ ఖరారైంది. ఫిబ్రవరి 24వ తేదీన చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ శాంతి ప్రతిపాదనలను ప్రకటించింది. షీ టూర్‌కు ముందు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు(ఐసిసి) పశ్చిమ దేశాల ప్రచారదాడి పథకంలో భాగంగానే పుతిన్ మీద అరెస్టు వారంట్ ప్రకటన చేసినట్లు కనిపిస్తోంది. కోర్టు తీర్పులకు కట్టుబడి ఉంటామని అంగీకరించిన దేశాలకే దాని నిర్ణయాలు వర్తిస్తాయి ఇతర దేశాలకు కాదు. ఇది చైనా మీద ఒత్తిడి తేవటంలో భాగంగా జరిగినట్లు చెబుతున్నారు. ఐసిసిలో అమెరికా, చైనా, రష్యా



మరికొన్ని దేశాలు భాగస్వాములు కాదు. లేని మారణాయుధాలను సాకుగా చూపి ఇరాక్ మీద దాడి చేసి దాదాపు ఆరులక్షల మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న, కోట్లాది మంది జీవితాలను అతలాకుతలం గావించిన అమెరికా, దాని మిత్రదేశాల అధిపతుల మీద ఐసిసి ఇలాంటి అరెస్టు వారంట్లను జారీ చేయలేదు.

అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ప్రపంచ వ్యవస్థను కాపాడేందుకు రష్యాతో పాటు ఒక రక్షకుడిగా చైనా నిలిచేందుకు సిద్ధమని మాస్కోలో జిన్‌పింగ్ చెప్పాడు. సోమవారం రాత్రి విందుకు ముందు పుతిన్‌తో కలసి ఇష్టా గోష్టిగా విలేకర్లతో క్లుప్తంగా మాట్లాడుతూ... పుతిన్ ఆహ్వానం మేరకు మరోసారి సందర్శనకు రావటం సంతోషంగా ఉందని, ఇరుదేశాల సంబంధాలు చక్కగా, స్థిరమైన వృద్ధితో ముందుకు సాగేందుకు కొత్త ఊపు నిస్తుందని అన్నాడు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ ఉక్రెయిన్ సంక్షోభ తీవ్రత గురించి చైనా ప్రతిపాదించిన శాంతి ప్రతిపాదనలను క్షుణ్ణంగా అధ్యయనం చేశామని, వాటి గురించి చర్చిందుకు మాకు అవకాశం వచ్చిందంటూ, చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నట్లు చెప్పాడు. అంతకు ముందు పీపుల్స్ డైలీ (చైనా) పత్రికలో పుతిన్ రాసిన ఒక వ్యాసంలో ఉక్రెయిన్‌లో జరుగుతున్న పరిణామాల మీద చైనా సమతుల్య వైఖరితో ఉన్నందుకు తాము కృతజ్ఞులమై ఉంటామని, దాన్ని పరిష్కరించేందుకు ఒక నిర్మాణాత్మక పాత్రను పోషించేందుకు సుముఖంగా ఉండటాన్ని ఆహ్వానిస్తున్నామన్నాడు. ఉక్రెయిన్ అంశంలో వ్యవహార జ్ఞానంతో ఉండాలని షీ జిన్‌పింగ్ కోరినట్లు రష్యా అధికార పత్రిక రూసిసక్యా గజెటాలో ప్రచురించిన ఒక ఆర్టికల్లో పేర్కొన్నారు.

ప్రపంచ వ్యవహారాల నిర్వహణలో మరింత ప్రబలమైన పాత్ర పోషించాలని చైనా కోరుకుంటోందని దాన్ని మరింత ముందుకు నెట్టేందుకు ఈ పర్యటన కలసి వచ్చిందని పశ్చిమ దేశాలు భావిస్తున్నాయి. ఉక్రెయిన్ నుంచి పుతిన్ సేనలు వైదొలగటం, స్వాధీనం చేసుకున్న ప్రాంతాల నుంచి వెళ్లిపోవటం వంటి వాటి గురించి చైనా ప్రతిపాదనల్లో స్పష్టత లేదని, అందువలన అది ముందుకు పోదని పశ్చిమ దేశాలు చిత్రిస్తున్నాయి. చైనా ప్రతిపాదనలు ప్రమాదకర పర్యవసానాలకు దారితీస్తాయని అమెరికా పత్రిక టైమ్ ధ్వజమెత్తింది. ఈ ప్రతిపాదన ద్వారా అంతర్జాతీయ రాజకీయాల్లో కేంద్ర స్థానాన్ని ఆక్రమించేందుకు ఒక ముఖ్యమైన అడుగువేసింది. చైనా భద్రతతో నేరుగా సంబంధలేని అంశాల్లో బాధ్యత తీసుకొనేందుకు, ముప్పు ఎదుర్కొనేందుకు గతంలో దూరంగా ఉండేది. ఇప్పుడు జింపింగ్ కొత్త పద్ధతుల్లో చైనా ప్రభావాన్ని చూపేందుకు పూనుకున్నారు. శాంతి ప్రతిపాదనల్లో మొక్కుబడిగా ఉక్రెయిన్ సార్వభౌమత్వం పట్ల గౌరవం ఉందని పేర్కొన్నది. పౌరుల రక్షణ, మానవతా పూర్వసాయంపై జోక్యం చేసుకోరాదని, అణ్వాయుధా లను ఉపయోగించే అవకాశాలను ఖండించటం, ప్రపంచంలో వెల్లడైన అభిప్రాయాలను అది ప్రతిబింబించినప్పటికీ ప్రధానంగా రష్యాకు సాయపడేవిధంగా ప్రతిపాదనలు ఉన్నట్లు టైమ్స్ విశ్లేకుడు ఆరోపించాడు. వాటి ప్రకారం తక్షణమే కాల్పుల విరమణ జరిగితే రష్యా జయించింది దాని దగ్గరే ఉంటుంది. తమ ప్రాంతాలను తమకు స్వచ్ఛందంగా అప్పగించాలని పుతిన్‌ను ఉక్రెయిన్ బతిమాలుకోవాల్సి ఉంటుందని టైమ్ రెచ్చగొట్టింది. నష్టపోయేందుకు ఎవరూ సిద్ధం కానందున ఈ దశలో శాంతిపథకం విజయవంతం కాదని పేర్కొన్నది. పశ్చిమ దేశాల వ్యాఖ్యాతలు ముందుకు తెచ్చిన అంశాలు వాటి పాలకవర్గాల ఆలోచనా వైఖరిని ప్రతిబింబిస్తున్నాయి. వాటిలో చైనాను బెదిరించటం కూడా ఒకటి.

కరోనా, తరువాత ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా తలెత్తిన పరిస్థితి, పేద, వర్ధమాన దేశాలకు సంకటంగా మారింది. దాన్ని పరిష్కరించకుండా అడ్డుపడుతున్నది అమెరికా, పశ్చిమదేశాల కూటమే అని అవి భావిస్తున్నాయి. ధరల పెరుగుదల, ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం, సరఫరా సంక్షోభం వంటి తీవ్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఉక్రెయిన్ వివాదాన్ని మరింత తీవ్రంగావించే, దీర్ఘకాలం కొనసాగించే ఎత్తుగడల కారణంగా రష్యా మీద విధించిన ఆంక్షలకు అవి మద్దతు పలకకపోవటంతో అమెరికా వ్యూహవేత్తలు కంగుతిన్నారు. ఇరాన్-సౌదీ మధ్య చైనా కుదిర్చిన ఒప్పందం తరువాత ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారానికి అడ్డుపడేవారి మీద వత్తిడి పెరుగుతోంది. ఇప్పుడు చైనా ముందుకు తెచ్చిన శాంతి పథకాన్ని సూత్ర ప్రాయంగా ఏ దేశమూ కాదనలేదు. ఉక్రెయిన్‌కు బాసటగా నిలిచి చర్చలకు అడ్డుపడుతున్న పశ్చిమ దేశాల మీద మరింత ఆగ్రహం వెల్లడి అవుతోంది.

> ఉక్రెయిన్ సంక్షోభం ఏడాది క్రితం ప్రారంభమైనట్లు పైకి కనిపించినా పశ్చిమ దేశాల మద్దతుతో పది సంవత్సరాల క్రితం "యూరోమైదాన్" పేరుతో ఉక్రెయిన్లో అమలు జరిపిన కుట్ర దానికి నాంది పలికింది. అది అమెరికా-రష్యా ఘర్షణకు దారి తీసింది. రష్యా మీద అవసరమైతే దాడి చేసేందుకు అమెరికా రెండు విమానవాహక యుద్ధ నౌకలను రష్యా ముంగిట తెచ్చిపెట్టింది. దాంతో ఉక్రెయిన్ మీద పుతిన్ సైనిక చర్యకు దిగాడు. మరోవైపు డోనాల్డ్ ట్రంప్ ఏలుబడిలో చైనాతో వాణిజ్య పోరుతో ప్రారంభించి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞాన పోరు అనే మరో రెండో రంగాన్ని కూడా తెరిచారు. ఈ పూర్వరంగంలో షీ జిన్‌పింగ్ మాస్కో పర్యటన నామమాత్రం కాదు అన్నది స్పష్టం.

తమ పెత్తనానికి ఎసరు వస్తోందని, దానికి చైనా, రష్యాలే కారణమని భావిస్తున్న అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు ఇటీవలి కాలంలో అన్ని విధాలుగా పెద్ద సవాలు విసురుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు దేశాలూ తమ సంబంధాలను మరింతగా పెంచుకోవాల్సిన అవసరాన్ని ముందుకు తెచ్చాయి. ఉక్రెయిన్ సంక్షోభం ఏడాది క్రితం ప్రారంభమైనట్లు పైకి కనిపించినా పశ్చిమ దేశాల మద్దతుతో పది సంవత్సరాల క్రితం "యూరోమైదాన్" పేరుతో ఉక్రెయిన్లో అమలు జరిపిన కుట్ర దానికి నాంది పలికింది. అది అమెరికా-రష్యా ఘర్షణకు దారి తీసింది. రష్యా మీద అవసరమైతే దాడి చేసేందుకు అమెరికా రెండు విమానవాహక యుద్ధ నౌకలను రష్యా ముంగిట తెచ్చిపెట్టింది. దాంతో ఉక్రెయిన్ మీద పుతిన్ సైనిక చర్యకు దిగాడు. మరోవైపు డోనాల్డ్ ట్రంప్ ఏలుబడిలో చైనాతో వాణిజ్య పోరుతో ప్రారంభించి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞాన పోరు అనే మరో రెండో రంగాన్ని కూడా తెరిచారు. ఈ పూర్వరంగంలో షీ జిన్‌పింగ్ మాస్కో పర్యటన నామ మాత్రం కాదు అన్నది స్పష్టం. సెల్: 8331013288



కార్మిక, కర్షకుల హక్కుల సాధనకై పోరాడాలి

హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శ్రీనివాసరావు

నవ తెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

కార్మిక కర్షక హక్కుల సాధనకై పోరాడాలని హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హమాలీ వర్కర్స్ యూనియన్ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆఫీసులో హెచ్ పీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూక్య శ్రీనివాసరావు మాట్లాడుతూ. హమాలీలందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనాన్ని అమలు చేయాలని, హమాలీలందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా కేటాయించాలని, అలాగే హమాలీలు మోసే బస్తాలను 70 కేజీల నుండి 50 కేజీలకు తగ్గించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు మీనాల మల్లికార్జునరావు, హెచ్ బుజ్జి, నల్ల మాస వీరస్వామి తాళ్లూరు రామకృష్ణ, లకావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.



ఉగాది సందర్భంగా కవి సమ్మేళనం

ఎమ్మెల్యే రాములు నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-వైరా

వైరా మండల ఎంపీడీవో కార్యాలయంలో వైరా మండల ఉపాధ్యాయులు, కవులు, కళాకారులకు నూతన తెలుగు సంవత్సరాది శుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా కవి సమ్మేళనం, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, గాయకులను ప్రత్యేకంగా సన్మానించారు. అదే విధంగా వైరా మండలంలోని వివిధ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యేని ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, మార్కెట్ చైర్మన్ బీడేకే రత్నం, ఉపాధ్యాయులు నాగబత్తిన భాస్కరరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సూర్య ప్రకాశ్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, వైరా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి, వైరా పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుండి శ్రీవారి వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-ఎర్రుపాలెం



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన మహా పుణ్యక్షేత్రమైన స్వయం భుజమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సరవ సంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. 31వ తా రీకు గురువారం శ్రీ రామ నవమి వరకు అంగ రంగ వై భవంగా జరగనున్నాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ 22 తారీకు సాయంత్రం నాలుగు గంటలకు కలిశ స్థాపన, అనంతరం మంగళ వాయి ద్యములు, వేద మంత్రోచరణలతో స్వామి వారి కోనేటి నుండి తీర్థపు బిందె తెచ్చుటతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు స్థానిక శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులచే వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభం కానున్నదని తెలిపారు.



మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

అదనపు కలెక్టర్ స్నేహలత

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసిందని అదనపు కలెక్టర్ స్నేహలత అన్నారు. మండలంలోని ఎం.వెంకటాయపాలెం పీహెచ్సీలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహణ పట్ల విస్తృత ప్రచారం నిర్వహించి, మహిళలందరికీ వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు. క్లినిక్ వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్‌లో పకడ్బందీగా నమోదు చేయాలని, యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను ఆమె పరిశీలించారు. అవసరమైన వైద్య చికిత్సల కోసం రిఫరల్ చేసిన కేసులను ఆశా కార్యకర్తల ద్వారా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ కుమార్, పీహెచ్సీ వైద్యురాలు శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

మధిర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తా

ఆత్మీయ సమ్మేళనంలో అందరిని కలుపుకొని పోవాలి : బొమ్మర రామ్మూర్తి

నవతెలంగాణ - ఎర్రుపాలెం

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మూడో సారి అధికారాన్ని సాధించి హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంటుందని, ఉద్యమకారుడిగా తనకు అన్యాయం జరిగిందని, మధిర నియోజకవర్గంలో ఖచ్చితంగా పోటీ చేస్తానని బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజవర్గ మాజీ ఇంచార్జ్ ఉద్యమ కారుడు బొమ్మెర రామ్మూర్తి సోమవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంనందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు కడుపులో కత్తులు పెట్టుకొని గ్రూపు రాజకీయాలతో పని చేస్తున్నారని, వాటిని ప్రక్కన పెట్టి ఆత్మీయ సమ్మేళనాలలో పార్టీకి దూరంగా ఉన్న వాళ్లనందరిని కలుపుకొని పోవాలన్నారు. కార్యక్రమంలో పెద్ద గోపవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇనపనూరి శివాజీ, భారత జాగృతి మధిర నియోజవర్గ ఇన్చార్జి బొబ్బిళ్లపాటి బాబురావు, ఆకుల నాగేశ్వరరావు, చైతన్య, సతీష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

24న జనచైతన్య యాత్ర ముదిగొండకు రాక

ముదిగొండ : ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో కొనసాగుతున్న జనచైతన్య యాత్ర ఈనెల 24న ముదిగొండకు రానున్నదని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 24 సాయంత్రం ముదిగొండలో జరిగే భారీ బహిరంగ సభలో సిపిఐ (ఎం) పోతినేని సుదర్శన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

ఇంట్లో చోరీ.. 25 తులాల బంగారు ఆభరణాలు అపహరణ

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నగరంలోని వీడీవోస్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. నగరంలోని వీడీవోస్ కాలనీలో నివాసముండే భూక్యా ప్రసాద్ గ్రానైట్ ఫ్యాక్టరీలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుంచి కుటుంబ సభ్యులు పనులు నిమిత్తం బయటకు వెళ్లి తాళం వేశారు. పిల్లలు ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి తిరిగి మధ్యాహ్నం 12.30 గంటలకు ఇంటికి రాగా అదే రోజు రాత్రి 10.30 గంటలకు బీరువా తెరిచి చూడగా, బీరువా డోరుకు గ్యాప్ ఉంది. బీరువాలో దాచిన 25 తులాల బంగారు నగలు దొంగిలించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లే సమయంలో ఇంటి తాళం బయట షూలో పెట్టి వెళ్లగా దానితోనే ఈ దొంగతనం చేసినట్లు పేర్కొన్నారు. సంఘటనపై మంగళవారం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బిజెపి మతోన్మాద, కార్పొరేటీకరణ విధానాలతో

దేశ భవిష్యత్తుకు ముంచుకొస్తున్న ప్రమాదం

- జనచైతన్య యాత్ర, బస్సు యాత్రను జయప్రదం చేయండి
- 23న గాంధీచౌక్‌లో బహిరంగ సభ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్

మోదీ ప్రభుత్వం దేశంలో ఏక కాలంలో అనుసరిస్తున్న మతోన్మాద, కార్పోరేటీకరణ విధానాల వలన మత ఘర్షణలు, దేశ ప్రజల సంపద దోపిడీ జరుగుతుందని, ఈ విధానాలను చైతన్యంతో తిప్పి కొట్టాలని ప్రజలకు వివరిస్తూ చేపట్టిన జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని త్రీ టౌన్ ప్రాంతంలో స్థానిక సిపిఎం త్రీ టౌన్ కార్యాలయంలో మంగళవారం తుశాకుల లింగయ్య అధ్యక్షతన జరిగిన టౌన్ విస్తృత సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ. రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం బిజెపికి లేదన్నారు. రాజ్యాంగబద్ధ స్వతంత్ర సంస్థలను తమ అధికారంతో కీలు బొమ్మలు చేసి ఆడిస్తున్నారని విమర్శించారు. ఈ చర్యలపై ప్రశ్నించిన వారిని రాజ్యాంగ యంత్రాన్ని ఉపయోగించి తప్పుడు కేసులతో తీవ్ర అణిచివేతకు గురిచేస్తుందన్నారు. ఈనెల 23న సాయంత్రం 4గంటలకు ఖమ్మం గాంధీ చౌక్‌లో జరుగు జనచైతన్య యాత్ర భారీ సభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ. బిజెపికి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ సభకు బిజెపి వ్యతిరేక శక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం



చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, నాయకులు పత్తిపాక నాగసులోచన, యస్‌కె సైదులు, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, పోతురాజు జార్జి, రంగు హనుమంతాచారి, సారంగి పాపారావు, జిబి చౌదరి, పున్నయ్య చీకటిమళ్ళ శ్రీను, అలివేలు, భూక్యా సుభద్ర, బొగ్గారపు నాగేశ్వరరావు, మద్ది శ్రీను, మండల వీరస్వామి, వెంకన్న శ్రీశైలం , తదితరులు పాల్గొన్నారు.

23న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 23 గురువారం సాయంత్రం 5కు ఖమ్మం నగరం గాంధీచౌక్‌లో జరగబోయే బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. మంగళవారం ఖమ్మం సుందరయ్య భవనంలో టూ టౌన్ కమిటీ సమావేశం పి.వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మూడోవ సారి బీజెపి అధికారంలో వస్తే ఈ దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్మడం ఖాయమని ఆరోపించారు. దేశాన్ని దోచుకోవడానికి అదానీ, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు మోడీ స్వేచ్ఛ ఇచ్చాడని ఆరోపిం చారు. దేశ సంపద అంతా వారు కొల్లగొడుతున్నరని, మరోవైపు ఈ దేశంలో లౌకికతత్వానికి తూట్లు పొడవటం లాంటి పనులు బీజెపి నేతలు బాధ్యత తీసుకున్నారని విమర్శించారు. రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వాన్ని దింపకపోతే దేశం సర్వనాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజెపి దుర్మార్గాలను ప్రజలకు చెప్పడం కోసం జన చైతన్య యాత్ర ప్రారంభం అయింది అని తెలిపారు. 23న జరిగే సభలో ఖమ్మం మాజీ ఎంఎల్ఏ తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ తదితర నాయకులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, గౌస్, మచ్చా సూర్యం, భుక్యా ఉపేంద్ర, హుస్సేన్, భద్రం, కాంపాటి వెంకన్న, డి.నాగరాజు, నాగేశ్వరరావు, ఫకీరు సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లుగా మంజూరు కానీ సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్

నవతెలంగాణ - బోనకల్



ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఓ బాధితుడు 2018లో దరఖాస్తు చేసుకున్నాడు. కానీ నేటి వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కాకపోవటం విశేషం. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేస్తున్నట్లు టిఆర్ఎస్ నాయకులు పదేపదే ప్రకటిస్తున్నారు. కానీ ఓ బాధితునికి మాత్రం ఐదేళ్లయిన ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు కాకపోవడంతో బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోనే గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ 14 జులై 2018న ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఎర్ని ఆపరేషన్ చేయించుకున్నాడు. 18 జులై 2018న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఇందుకు గాను బాధితునికి రూ.72,400 ఖర్చు అయింది. ఆసుపత్రి నుంచి వచ్చిన తర్వాత వెంటనే షేక్ హుస్సేన్ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం అన్ని వివరాలతో కూడిన దరఖాస్తును ఆనాడు టిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఓ అయిదారు నెలల తర్వాత షేకు హుస్సేన్ తనకు ఇంకా ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కాలేదని పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించాడు. దీంతో క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తప్పకుండా వస్తుందని షేక్ హుస్సేన్‌కి చెప్తూ వచ్చారు. ఈ క్రమంలో మరల కొంతకాలం తర్వాత షేక్ హుస్సేన్ వెళ్లాడు. దీంతో వారు మరోసారి దరఖాస్తు ఇవ్వాలని షేక్ హుస్సేన్‌కు సూచించారు. దీంతో షేక్ హుస్సేన్ కూడా మరల దరఖాస్తు అందజేశాడు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నా నేటి వరకు మంజూరు కాకపోవటం విశేషం. తన అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తినని, అప్పుచేసి వైద్యం చేయించుకున్నానని తెలిపాడు. ఐదేళ్ల గడిచినా తనకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు ఎందుకు చేయటం లేదో తనకు అయోమయంగా ఉందని 'నవ తెలంగాణ' ముందు షేక్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా తనకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని హుస్సేన్ కోరుతున్నాడు.

కార్బోరహిత మామిడి పండ్ల మేళా

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంనగరం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ ప్రాంతంలో మంగళవారం నుండి కార్బోరహిత మామిడి పండ్ల అమ్మకాలను ప్రారంభించారు. ఈ మేళను ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి అనసూయ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతు బాణోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి నగర ప్రజలకు ఎటువంటి రసాయన పదార్థాలు వాడకుండా కార్బోరహిత మామిడి పండ్లను అందిస్తున్నామని తెలిపారు. ఈసారి మార్కెట్లోకి చిన్న రసాలు, పెద్ద రసాలు , బంగినపల్లి మామిడి పండ్ల వచ్చాయని, సుమారుగా 80 రూపాయల నుండి 100 రూపాయలు వరకు ధరలు ఉన్నాయని పేర్కొన్నారు ఉగాది సందర్భంగా ఉగాది పచ్చడ కొరకు పుల్లటి మామిడి కాయ ఒకటి ఉచితంగా ఇస్తారని పేర్కొన్నారు. గాంధీ చౌక్ మద్ది బాబు కాంప్లెక్స్ పక్కన కూడా ఈ అమ్మకాలు ఉన్నాయని అన్నారు. 9908848371, 9676828365 వివరాలకు ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - బోనకల్

సెర్ప్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాడర్, పే స్కేల్ జీవో 11 ద్వారా కల్పించినందుకు ఐకెపి సిబ్బంది శ్రీ శక్తి భవనంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. అదేవిధంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినందుకు మహిళా సంఘాల సభ్యులు కూడా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్, ఐకెపి ఎపిఎం యద్దనపూడి పద్మలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులను గుర్తించి వెంటనే జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీసీలు కే.వెంకటేశ్వర్లు, కే.పుల్లయ్య, జి శ్రీనివాసరావు, ఎల్ ఝాన్సీ, జె శోభ, అకౌంటెంట్ రత్న కుమారి, కంప్యూటర్ ఆపరేటర్ ఎండి సలాం, మండల సమాఖ్య అధ్యక్షురాలు అజ్మీర సోనీ ఎమ్మెస్ ఈసీ మెంబర్స్, సెర్ప్ సిబ్బంది, స్నేహాంజలి మండల సమైక్య ఈసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారు

నవతెలంగాణ-వైరాటౌన్



వైరా మండలం కొండకోడిమ గ్రామంలో సర్పంచ్ దొంతెబోయిన శ్రీను మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొంతెబోయిన శ్రీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యకరమైన తెలంగాణ కోసం కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేశారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, డాక్టర్ బాంధవి, ఆళ్ల నాగేశ్వరరావు, వార్డ్ మెంబర్లు, కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఎన్ఎం ఉమా, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలందరికీ మంత్రి పువ్వాడ ఉగాది శుభాకాంక్షలు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

తెలుగు నూతన సంవత్సరాది శోభకృత నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారి సతీమణి వసంతలక్ష్మి దంపతులు కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మంత్రి పువ్వాడ ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఖమ్మం జిల్లా మరింత ప్రగతి సాధించనుందని మంత్రి పువ్వాడ అన్నారు. అభివృద్ధిలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని తల్లంపాడు, ముత్తగూడెం, కాచిరాజు గూడెం, ఏదులాపురం, అరేంపుల గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించి, పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈనెల 23న యాత్ర మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామానికి, 24న తెల్దారుపల్లి గ్రామానికి సాయంత్రం 5 గంటలకు విచ్చేస్తుందని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు జరిగే బహిరంగ సభలకు మండలంలోని కమ్యూనిస్టు కార్యకర్తలు, అభ్యుదయవాదులు, మేధావులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్‌రెడ్డి, నాయకులు పి.మోహన్‌రావు, యామిని ఉపేందర్, పల్లె శ్రీనివాసరావు, వట్టికోట నరేష్, కత్రం ఉపేందర్, వల్లూరి సీతారామిరెడ్డి, వెంకటయ్య, మౌలానా, సాధిక్, గుండె తిరపయ్య, పి.రవి కుమార్, లక్ష్మయ్య, చిర్రా లాలూ, గోపి, మునిగంటి ఉపేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైరాటౌన్ : బిజెపి మతోన్మాద, కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రను, బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, వైరా రూరల్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు పిలుపు ఇచ్చారు. మంగళవారం స్థానిక బోడెపుడి భవనం నందు వారు మాట్లాడుతూ సిపిఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 17న ప్రారంభమైన జన చైతన్య యాత్ర మార్చి 22, బుధవారం వైరా పట్టణానికి చేరుకుంటున్న సందర్భంగా నేడు వైరా రింగ్ రోడ్డు సెంటరులో ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం మార్చి 22 బుధవారం వైరా పట్టణంలో సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జన చైతన్య యాత్ర బహిరంగ సభకు ఇంటికో బండి, ఇంటికో మనిషితో తరలి రావాలని కోరుతూ వైరా మండలంలోని పలు గ్రామాలలో, వైరా మున్సిపాలిటీ లోని పలు వార్డులలో పార్టీ శ్రేణులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బోనకల్: బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలనే వ్యతిరేకిస్తూ సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడుదాం అనే పిలుపుతో సిపిఎం రాష్ట్ర కమిటీ చేపట్టిన జన చైతన్య యాత్ర బుధవారం బోనకల్లు మండల కేంద్రానికి చేరుకుంటుందని సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రావినతల గ్రామంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభకు మండలం నుంచి సిపిఎం శ్రేణులు, సానుభూతిపరులు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కొణిజర్ల : వైరా నియోజకవర్గ కేంద్రానికి వస్తున్న జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు పిలుపునిచ్చారు. జనచైతన్య యాత్ర విజయవంతం కోరుతూ మండల పరిధిలోని తీగలబంజర లక్ష్మీ పురం పెద్దరాంపురం గుబ్బగుర్తి ఆంజనాపురం గద్దలగూడెం చిన్నగోపతి తనికెళ్ల తుమ్మలపల్లి గోపవరం బస్వాపురం పెద్దగోపతి సీంగరాయపాలెం సీద్దిక్ నగర్ తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కట్టా రాంబాబు మహమ్మద్ ఆలీ చింతపల్లి ప్రసాద్ హరిచంద్ నరసింహ గద్దలగూడెం సర్పంచ్ పూల్హారి వెంకటేశ్వర్లు ఐద్వా నాయకురాలు భూలక్ష్మీ అన్నారపు వెంకటేశ్వర్లు సాంబ డాక్టర్ బోయినపల్లి శ్రీనివాసరావు దానయ్య గోపయ్య ప్రతాపనేని లక్ష్మయ్య పగిడిపల్లి కాటయ్య దోడ్డపనేని క్రిష్టార్జున్ రావు మిద్దె రామారావు గాదె వెంకటరెడ్డి రోషన్ రామయ్య కనపర్తి గిరి మంగా చెన్నారావు హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్

నవ తెలంగాణ - బోనకల్

అకాలవర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం, గార్లపాడు, రామాపురం గ్రామాలలో ఈదురు గాలులు, అకాల వర్షం వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటను ఆయన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.విజయనిర్మలతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మొక్కజొన్న పంట నష్టపోయిన విధానాన్ని వారికి వివరించారు. మండలంలో దాదాపు మొక్కజొన్న పంట మొత్తం దెబ్బతిన్నదని తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు వారికి మొరపెట్టుకున్నారు. సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ జరిగిన పంట నష్టం నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన రైతులకు తెలిపారు. అకాల వర్షం వల్ల దెబ్బతిన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునే అవకాశం ఉందని, రైతుల ఎటువంటి ఆందోళన చెందవద్దని సూచించారు.ఈ



కార్యక్రమంలో ఇన్చార్జి తహశీల్దార్ సంగు శ్వేతా, మండల వ్యవసాయ అధికారి అబ్బూరి శరత్ బాబు, గిర్దావర్ జి.సత్యనారాయణ, మండల రైతు బంధు సమితి కన్వీనర్ వేమూరి ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి బండి శ్రీకాంత్, గార్లపాడు ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు సర్పంచులు గోవిందాపురం (ఎల్) ఉమ్మనేని బాబు, లక్ష్మీపురం ఇన్చార్జి సర్పంచ్ గుడ్డూరి ఉమ గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు కేతినేని సత్యనారాయణ, ఎనిగళ్ళ మురళి ఆయా గ్రామాల రైతులు ఇతరులు పాల్గొన్నారు.

రద్దయిన జిల్లా కలెక్టర్ పర్యటన

జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోనకల్లు మండలంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలిస్తున్న సమయంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ తాను కూడా బోనకల్ వస్తున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో ఆయన రాక కోసం వీరు ఎదురు చూశారు. హెలిపాడ్‌కు స్థలాన్ని కూడా చూడమని కలెక్టర్ వారికి సూచించారు. కానీ చివరకు కలెక్టర్ పర్యటన ఆగిపోయింది.

23న వ్యవసాయ శాఖ మంత్రి బోనకల్లు రాక ?

అకాల వర్షం వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించేందుకు ఈనెల 23వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బోనకల్ మండలానికి వచ్చే అవకాశం ఉందని జిల్లా యంత్రాంగం అనధికారికంగా తెలిపింది. ఇందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది.

కొణిజర్ల : ఇటీవల కురిసిన వర్షాలకు కాచారంలో దెబ్బతిన్న మొక్కజొన్న, పెసర, మిరప పంటలను జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌రావు జెడిఏ విజయనిర్మలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటనష్టం ఏ స్థాయిలో జరిగిందో అంచనా వేసేందుకు వచ్చామని, రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూరంపల్లి రామారావు, ఏవో బాలాజీ ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
6 ఖమ్మం
బుధవారం 22 మార్చి 2023

కదంతొక్కుతూ ఖమ్మంలోకి..

- జిల్లాలోకి అడుగుడిన సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర
- ఏన్కూరు మండలం హిమామ్‌నగర్‌లో ఘన స్వాగతం
- తల్లాడ బహిరంగసభకు భారీగా జనం
- సిపిఐ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల సంఘీభావం
- సంఘీభావంగా హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర
- మోడీవన్నీ దొంగ వాగ్దానాలు : పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని





నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ, ఆర్ఎస్ఎస్ ల ప్రమాదాన్ని చాటుతూ సీపీఐ (ఎం) చేపట్టిన జన చైతన్య యాత్ర మంగళవారం సాయంత్రం ఖమ్మం జిల్లాలోకి అడుగిడింది. ఈ యాత్రకు ఏన్కూరు మండలం హిమామ్ నగర్ లో ఘన స్వాగతం లభించింది. బంజారా నృత్యాలు, డప్పు దరువులతో యాత్రకు నేతృత్వం వహిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పాలడుగు భాస్కర్ లను పూలమాలలు వేసి ఆహ్వానించారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, వై విక్రం, కల్యాణం వెంకటేశ్వర్లు యాత్రను జిల్లాలోకి స్వాగతించగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, కారం పుల్లయ్య యాత్రను ఖమ్మం జిల్లా నాయకత్వానికి అప్పగించారు. అక్కడ నుంచి ఏన్కూరు వరకు రెడ్ షర్ట్ వాలంటీర్లు మోటార్ బైకులపై ర్యాలీగా యాత్రను తోడ్కొని వచ్చారు. ఏన్కూరు మండల సిపిఐ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు యాత్రకు సంఘీభావం తెలిపారు. ఏన్కూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తమ్మినేని మాట్లాడారు. అనంతరం యాత్ర ముందుకు సాగింది. తల్లాడ మండలం ప్రవేశంలో ఉన్న నరసింహారావుపేట వద్ద స్థానికులు బస్సు యాత్రను స్వాగతిస్తూ తమ్మినేని కి పూలమాలలు వేశారు. అక్కడ నుంచి నేరుగా యాత్ర తల్లాడ మండల కేంద్రానికి చేరుకుంది. ఇక్కడ యాత్రను భారీగా స్వాగతించారు. టపాసులు కాల్చుతూ యాత్రను ఆహ్వానించారు. ఈ సందర్భంగా తల్లాడ కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై సంఘీభావం ప్రకటించారు. ఏన్కూరు, తల్లాడ బహిరంగ సభల్లో తమ్మినేని మాట్లాడారు.

మోడీవన్నీ దొంగ వాగ్దానాలు: తమ్మినేని

ప్రధానమంత్రి నరేంద్ర మోడీవన్నీ దొంగ వాగ్దానాలేనని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యా అని, 9 ఏళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని డబుల్ చేస్తానన్న మోడీ వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతులను దెబ్బతీయాలని ప్రయత్నించాడన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోరాటం మొండి మోడీలో భయం పుట్టించింది అన్నారు. చట్టాలను వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు. 2022 కల్లా దేశంలో పక్క ఇల్లు లేని వారంటూ ఉండకూడదని మాట ఇచ్చిన మోడీ తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఇల్లు అయినా కట్టించాడా? అని ప్రశ్నించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని చెత్త అన్న బిజెపి మనుధర్మ శాస్త్రాన్ని చొప్పించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మహిళలు, దళితులు ఇలా అందరి స్వేచ్ఛను హరించే మనుధర్మ శాస్త్రాన్ని ఈ దేశంలో అమలుకానిచ్చే ప్రసక్తే లేదన్నారు. బిజెపి ఓ విచ్ఛిన్నకర శక్తి అన్నారు. అటువంటి పార్టీలో చేరాలనుకునేవారు పునరాలోచన చేయాలని సూచించారు. బిజెపి వ్యతిరేక పోరాటంలో కలిసి వచ్చే పార్టీలన్నింటితో కలిసి ముందుకు వెళ్తామన్నారు. విధానపరంగా బీఆర్ఎస్ తో కలిసినంత మాత్రాన కెసిఆర్ ప్రజలకు నొప్పి కలిగిస్తే పోరాటాలు తప్పవన్నారు. అందరూ బాగుండాలి... అందులో మన జిల్లా వాళ్ళూ ఉండాలి అన్నారు. తప్పు చేస్తే ఎవరైనా శిక్షార్హులేనని... 17 లక్షల కోట్లు దోచిన అదానికి ఏ శిక్ష వేశారని ప్రశ్నించారు. జిల్లాలోకి బిజెపి ప్రవేశిస్తే రాజకీయ కక్షలు పెరుగుతాయి అన్నారు. కాషాయ రాస్తా ఎన్నుకుంటే ఎవరికైనా ఉమ్మడి జిల్లాలో ఓటమి తప్పదు అన్నారు.

బిజెపిని నిరోధించాలి: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

ప్రమాదకర బిజెపిని నిరోధించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సిపిఎం చేపట్టిన జన చైతన్య యాత్రకు సంఘీభావం తెలుపుతూ తలాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటుందన్నారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేసిందని, బడా పారిశ్రామికవేత్తలకు దేశాన్ని కట్టబెట్టేందుకు పూనుకుందన్నారు. సామాజిక సమస్యల పరిష్కారానికి సమైక్యంగా కలిసి పని చేద్దామని కోరారు. ఈ కార్యక్రమాల్లో తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఏన్కూరు జడ్పిటిసి బుజ్జి, తాతా భాస్కరరావు, అయినాల రామలింగేశ్వర రావు, టిఆర్ఎస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు వెంకట్ లాల్ , రఘుపతి రెడ్డి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ ఎన్కూర్ మండల అధ్యక్షుడు సురేష్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ధర్మారావు, కాంగ్రెస్ నాయకులు నరేందర్, కృష్ణప్రసాద్, సీపీఎం, సీపీఐ ఏన్కూరు మండల కార్యదర్శులు దొంతేబోయిన నాగేశ్వరరావు, రంజిత్, సిపిఎం నాయకులు బాలాజీ, రాములు తదితరులు పాల్గొన్నారు.





గీతాంజలిలో కల్చరల్ ఫెస్టివల్ వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రముఖ సైక్రియాటిస్ ఆర్.సతీష్ బాబు

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలోని శ్రీనివాసనగర్‌లోని గీతాంజలి- పాఠశాలలో 'తరంగ- ఎ వైబ్రేషన్ ఆఫ్ మ్యూజిక్' పేరుతో కల్చరల్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సైక్రియాటిస్ ఆర్.సతీష్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆర్.సతీష్ బాబు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలని కోరారు. ఏ విషయాన్నైనా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. జీవితం చాలా - విలువైనదని, ఎలాంటి విపత్కర పరిస్థితులెదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. విద్యార్థులు మానసికంగా ఉత్సాహంగా ఉండటానికి ఇలాంటి కల్చరల్ పెస్టివల్స్ చాలా అవసరమని అన్నారు. ఈ రకమైన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న యాజమాన్యాల్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులు కూచిపూడి నృత్యాలు, జానపద నృత్యాలు, పాశ్చాత్య నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి.వి అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా న్యూఇరా 28వ వార్షికోత్సవం

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని న్యూఇరా పాఠశాలలో 28వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం పాఠశాల ఆవరణలో చిన్నారుల కేరింతలు, ఆటపాటలతో సందడిగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జులూరి గౌరి శంకర్ , జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమ శేఖర్ శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయని, ఇదే రీతిలో చదువులో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. వివిధ కళలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం అతిథులను సన్మానించారు. పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు , డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, విలువలతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అవసరమని అన్నారు. ప్రతి విద్యార్థిపై పర్యవేక్షణ ఉంటుందని, కేవలం చదువే కాక క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రాజెక్టు బేసడ్ లర్నింగ్ లాంటి అనేక అంశాల మీద కూడ పాఠశాల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం గమనార్హం అని పేర్కొన్నారు. జూనియర్ స్థాయి నుండి హైస్కూల్ వరకు విద్యార్థులు ప్రదర్శించిన అనేక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



10వ తేదీ వరకు... నీటి విడుదలను కొనసాగించండి

- చీఫ్ ఇంజనీరుని కోరిన ఎమ్మెల్యే సండ్ర

నవతెలంగాణ- సత్తుపల్లి

సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల పరిధిలో ఉన్న ఎన్ఎస్పీ ఆయకట్టు రైతులకు ఏప్రిల్ 10వ తేదీ వరకు నీటి విడుదలను కొనసాగించాలని ఇంజినీరింగ్ చీఫ్ ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ నాగేంద్రకుమార్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని చీఫ్ ఇంజినీరును ఆయన కార్యాలయంలో కలిసిన సండ్ర ఇటీవల సాగర్ ఆయకట్టు రైతులకు సంబంధిత అధికారుల సమన్వయలోపం వల్ల పంటపొలాలకు నీరు అందలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అధికార యంత్రాంగాన్ని సమన్వయపరిచి, నీటిని విడుదల చేయించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు నీటి విడుదలను కొనసాగించడం వల్ల ఆయకట్టు పంటలకు పూర్తిస్థాయిలో నీరు అందడంతో పాటు కుంటలు, చెరువులు నిండేలా చూడాలని ఎమ్మెల్యే సండ్ర చీఫ్ ఇంజినీరును కోరారు.

విద్యార్థులకు హెల్త్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ- ఖమ్మం రూరల్

మండల పరిధిలో పెద్దతండాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు ఆయుష్ హెల్త్ కిట్లను, రాగి లడ్డులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి హెూమియో వైద్యాధికారి సంఘమిత్ర మాట్లాడారు. విద్యార్థులలో జ్ఞాపక శక్తిని పెంచడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ఈ హెల్త్ కిట్లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి ఆయేషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జెసి

నవతెలంగాణ-కొణిజర్ల

ఇటీవల కురిసిన వర్షాలకు కాచారంలో దెబ్బతిన్న మొక్కజొన్న, పెసర, మిరప పంటలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌రావు జెడిఏ విజయనిర్మలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటనష్టం ఏ స్థాయిలో జరిగిందో అంచనా వేసేందుకు వచ్చామని, రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూరంపల్లి రామారావు, ఏవో బాలాజీ ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-రఘునాథపాలెం

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ యుపిహెచ్ కాలనీ ప్రభుత్వ పాఠశాల సమీపంలో మరియు 5వ డివిజన్ బాలాజీ నగర్ నందు మంగళవారం సుడా నిధుల ద్వారా మంజూరైన 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు నాగాండ్ల కోటేశ్వరరావు, దండా జ్యోతి రెడ్డి, 4, 5 డివిజన్ నాయకులు జోగుపర్తి ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, ఎడవల్లి బిక్షం, ఫ్రాన్సిస్, తొట్టి కొమరయ్య, కోలేటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

కోదండరామాలయం లో హుండీ చోరీ

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలోని న్యూలక్ష్మీపురం కోదండరామాలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయంలో చొరబడి హుండీని పగలగొట్టి సుమారు రూ.20 వేలు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్లో గ్రామసర్పంచ్ వాకదాని కన్నయ్య మంగళవారం ఫిర్యాదు చేశారు.

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సండ్ర

నవతెలంగాణ-సత్తుపల్లి

నియోజకవర్గ ప్రజలకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య శోభకృత్‌నామ తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం అంతా శుభమే జరగాలని, నియోజకవర్గంలోని ప్రతీ ఇంట్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-సత్తుపల్లి

సెర్ప్ ఉద్యోగులకు పేస్కేలు జీవో నెం11 విడుదల చేసిన సందర్భంగా మంగళవారం సత్తుపల్లి సెర్ప్ ఉద్యోగులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం కేవీ సుబ్బారావు, సీసీలు పి.రామారావు, ఎం.శ్రీనివాస్, పి.కృష్ణయ్య, ఎస్.నరేందర్, గురవయ్య, ఇందిరా, ఎంఎస్ ప్రెసిడెంట్, ఎల్.వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

ఎయిడెడ్ జీతాలు, పెండింగ్ బిల్లుల మంజూరు చేయాలి

24న జిల్లా ట్రెజరీ వద్ద నిరసన ప్రదర్శన

యుయస్పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు



నవతెలంగాణ- ఖమ్మం

ఎయిడెడ్ జీతాలు, పెండింగ్ బిల్లుల మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 24న జిల్లా ట్రెజరీ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించినట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పీసీ) జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని జడ్పీ మీటింగ్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బడ్జెట్ కేటాయించినప్పటికీ గత మూడు నెలలుగా ఎయిడెడ్ టీచర్లకు వేతనాలు ఇవ్వడం లేదని, సప్లిమెంటరీ వేతనాలు, సెలవు జీతాలు, టిఎస్ జిఎల్ఐ, జిపిఎఫ్ క్లైమ్లు, పిఆర్సీ బకాయిలు, మెడికల్ రీయింబర్స్మెంట్, పెన్షన్ బకాయిలు, బిల్లులన్నీ నెలల తరబడి మంజూరు కావటం లేదని, ఉపాధ్యాయ సంఘాలు పదే పదే ప్రాతినిధ్యం చేసినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. ఈనెల23వ తేదీ లోపు ఎయిడెడ్ జీతాలు, పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయకుంటే, యుయస్పీసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు ఈనెల24 న జిల్లా ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని, అప్పటికీ బిల్లుల మంజూరులో పురోగతి లేకుంటే, 28న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి మహాధర్నాకు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు వడ్డె వెంకటేశ్వరరావు, సలవాది విజయ్, మన్సూర్, యాదగిరి, హసేన్, రామకృష్ణ, బాబురావు, అజ్మీరా.బన్సీలాల్, ఆకుల నాగేశ్వరరావు, పోతగాని వెంకన్న, లక్ష్మీనారాయణ, షేక్.ఉద్దండ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

'బ్లూమింగ్ మైండ్స్'లో 12వ వార్షికోత్సవ వేడుకలు





నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంకార్పొరేషన్ పరిధిలోని బ్లూమింగ్ మైండ్స్, జూనియర్ కళాశాల 12వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లి దండ్రులను, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సమిత కర్కి, ఖమ్మం జిల్లా డిఈఓ సోమ శేఖర శర్మ, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ హాజరై మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు కోసం విలువైన ప్రసంగం చేశారు. విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ముఖ్యమన్నారు. పిల్లల చదువులో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. చదువు పట్ల తల్లి దండ్రులు ఇంటి వద్ద శ్రద్ధ తీసుకుంటే ఉత్తమ విద్యార్థులుగా తయారవుతారన్నారు. క్రమశిక్షణతో పాటు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి సోమ శేఖర శర్మ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించి తల్లిదండ్రుల ఆశలు వమ్ము గాకుండా చూడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డీకె, టిల్లు, నాటు నాటు వంటి పాటపై చిన్నారులు వేసిన స్టెప్పులు చాలా బాగా వేశారన్నారు. ఈ వార్షికోత్సవంలో కనపరిచిన విద్యార్థులకు మెమొంటాను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్ గౌతం రెడ్డి, అశోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి ప్రసాద్ పాల్గొన్నారు.

ఉగాది వేడుకలు

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని శ్రీనివాసనగర్‌లో రెజినెన్స్ ఎస్విఎం పాఠశాలలో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్, డైరెక్టర్ ఆర్వి.నాగేంద్రకుమార్, నీలిమా మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖ సంతో షాలలో ఉండాలనీ, సంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రసాద్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వజ్ఞలో

నగరంలోని విడిఓస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో ఉగాది వేడుకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులు సంప్రదాయ వస్త్రాలతో పాల్గొని పాఠశాల ప్రాంగణాని పసుపు, కుంకుమ, పూలు, మామిడి తోరణాలతో అలకరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్వి.నాగేంద్రకుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిపాలన, భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెజొనెన్స్ ఇన్ఫో

వీడిఓస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, నీలిమ, కె.శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉగాది శుభాకాంక్షలు అందించారు. ఈ వేడుకలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలల

నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ విజయకుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రెజొనెన్స్ పాఠశాలలో

నగరంలోని శ్రీనగర్ కాలనీలో రెజొనెన్స్ పాఠశాలలో తెలుగు సంవత్సరాది (ఉగాది) వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది పాల్గొన్నారు.

త్రివేణి పాఠశాలలో

నగరంలోని త్రివేణి పాఠశాలలో ఉగాది సందర్భంగా ఒకరోజు ముందుగానే పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఉగాది ప్రత్యేకతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, త్రివేణి పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.















కొత్తగూడెంలో మాట్లాడుతున్న తమ్మినేని



కొత్తగూడెంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న పోతినేని



బీజేపీ బండారం తెలిపేందుకే....

ప్రజా చైతన్య యాత్ర

యాత్రకు విశేష స్పందన

- ప్రశ్నాపత్రం లీకేజీలో బాధ్యులు ఎవరైనా కఠినంగా శిక్షించాలి
- భద్రాచలానికి ప్రభుత్వ హామీలు ఏమైనవి...?
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పోటీకి ఛాన్స్
- భద్రాచలం నుంచి సీపీఐ(ఎం) పోటీ..
- విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ-భద్రాచలం

బీజేపీ అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజలను మోసం చేస్తూ పలు ఎన్నికల్లో గెలుస్తూ వస్తోందని, బీజేపీ పాలన దేశానికి సురక్షితం కాదని అందుకు బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు, ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. భద్రాచలం పట్టణంలో పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ హయాంలో దేశంలో సురక్షిత పాలన లేదన్నారు. సెంటిమెంటుతో నిత్యం ప్రజలను బిజెపి మోసగిస్తూ వస్తోందని అన్నారు. బీజేపీని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బిజెపి విధానాలను ఎండ గడుతూ... సిపిఐ(ఎం) చేపట్టిన ప్రజా చైతన్య యాత్రకు రాష్ట్రంలో విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇప్పటివరకు సాగిన ఈ చైతన్య యాత్రలో ప్రజలు విశేషంగా పాల్గొన్నారన్నారు. టీఎస్‌పీఎస్సీ గ్రూప్ 1 పేపరు లీకేజ్ వ్యవహారంలో బాధ్యులు ఎంతమంది ఉన్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇంత భారీ లీకేజీ జరిగితే, అది ఒకరిద్దరి వల్లో సాధ్యం కాదని, గుమస్తాలను బాధ్యులుగా చూపి, అసలు కారకులను విడిచి పెట్టడం సరికాదని, లీకేజీ వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపి అసలు నేరస్తుల పేర్లు బయటపెట్టాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం అభివృద్ధికి సీఎం ప్రకటించిన వరాల పరిస్థితి ఏమిటి అని తమ్మినేని ప్రశ్నించారు. రూ.100 కోట్లు, రూ.1000 కోట్లు ఏమయ్యాయని అడిగారు. భద్రాచలం అభివృద్ధికి వంద రూపాయలు కూడా కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. తక్షణమే భద్రాచలం అభివృద్ధిని చేపట్టాలని కోరారు.భద్రాచలం కరకట్ట ఎత్తు పెంచాలని,ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణకు తీసుకురావాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వామపక్షాల బలాన్ని నిరూపిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వామపక్షాలు బిఆర్ఎస్ తో కలిసి పోటీ చేసే అవకాశం ఉందని తమ్మినేని వెల్లడించారు. బిజెపిని రాష్ట్రంలోకి రానివ్వకుండా ఉండటమే తమ పార్టీ ఉద్దేశం అన్నారు. పొత్తుల విషయం త్వరలోనే స్పష్టత వస్తుందని తెలిపారు. భద్రాచలంలో సీపీఐఎం తప్పక పోటీ చేస్తుందని వెల్లడించారు. గతంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో ఏడుసార్లు సిపిఎం అభ్యర్థులు గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన కుంజా బొజ్జి, సున్నం రాజయ్య ఇక్కడ ఎమ్మెల్యేలుగా ఆదర్శవంతమైన సేవలు అందించారని గుర్తు చేశారు. వారి సేవలు స్థానికుల్లో చిరస్మరణీయంగా మిగులుతాయని తెలిపారు.అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ... ఇప్పటివరకు సిపిఐఎం ప్రజా చైతన్య యాత్ర భద్రాచలం వరకు 400 కిలోమీటర్ల సాగిందని తెలిపారు. బిజెపి పాలన వైఫల్యాలను ఎండగడుతూ... సాగుతున్న ఈ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. దేశ ప్రజలను బిజెపి బడా మోసం చేస్తుందని ఆరోపించారు. భద్రాచలం అభివద్ధిలో అందరూ మోసం చేశారని గుర్తు చేశారు.రామ జపం చేయటమే తప్ప,రాముని ప్రాంతం భద్రాచలానికి బిజెపి చేసింది ఏమీ లేదని తెలిపారు.

విజ్ఞులైన ప్రజలు బిజెపి మోసాలను గుర్తించి, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి తగు బుద్ధి చెప్పాలని గుర్తు చేశారు. భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబురావు మాట్లాడుతూ...పోడు భూములకు పట్టాలివ్వాలని కోరారు.సిపిఎం ప్రజా చైతన్య యాత్ర విజయవంతంకు ప్రతి ఒక్కరు చేయాలని ఆకాంక్షించారు. ఈ విలేకరుల సమావేశంలో... సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.బ్రహ్మాచారి, ఎంబీ నర్సారెడ్డి, సిపిఎం భద్రాచలం మండల కార్యదర్శి గడ్డం స్వామి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, వై..వెంకటరామారావు, పి.సంతోష్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీ

- రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి బీజేపీ కుట్రలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- కొత్తగూడెం, పాల్వంచలో జన చైతన్య యాత్రకు ఘన స్వాగతం



పాల్వంచలో మాట్లాడుతున్న తమ్మినేని



పాల్వంచలో బైక్ ర్యాలీ దృశ్యం

నవతెలంగాణ-కొత్తగూడెం/పాల్వంచ

ప్రజా సమస్యలు గాలికివదిలేసి ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ బీజేపీ పాలన సాగిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర మంగళవారం కొత్తగూడెం, పాల్వంచ మండలాల్లో సాగింది. ఆయా సెంటర్లలో జరిగిన బహిరంగ సభలో తమ్మినేని మాట్లాడుతూ.. లౌకిక భావాల వ్యాప్తి కోసం ప్రజలను చైతన్యం చేయడానికే జన చైతన్య యాత్ర జరుగుతుందన్నారు. కేంద్రంలో రెండో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన, వంటి అంశాలపై దాడి చేస్తుందని ఆయన ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో పరిపాలన చేస్తున్న బిజెపి తన అసలు ఏజెండా అయినా హిందుత్వ రాష్ట్ర స్థాపన కోసం హిందూ, ముస్లింలు, క్రైస్తవుల మధ్య మత ఘర్షణ సృష్టించి తమ రాజకీయ లక్ష్యం నెరవేర్చుకునేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తోందని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనుస్మృతిని రాజ్యాంగంగా తీసుకొచ్చేందుకు కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు.

దేశ సంపదను కార్పొరేట్లకు... పోతినేని సుదర్శన్‌రావు

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవినీతి పరులకు అరాచక శక్తులకు అండగా ఉంటుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ పెదలపై భారాలు మోపుతుందనీ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ విమర్శించారు.

కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కీ బాలరాజు అధ్యక్షతన సభ జరిగింది. అదే విధంగా పాల్వంచ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్ అధ్యక్షతన సభ జరిగింది. పాల్వంచలో జనచైతన్య యాత్రకు సిపిఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా, మండల కార్యదర్శి పూర్ణ చంద్రరావు సంఘీభావం తెలిపి ప్రసంగించారు.

ఆయా కేంద్రాల్లో యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. వందలాది ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే. రమేష్, కె.పుల్లయ్య యంబి.నర్సారెడ్డి, బ్రహ్మచారి, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, రేపాకుల శ్రీనివాస్, దొడ్డా రవికుమార్, నభి, భూక్యా రమేష్, యు.నాగేశ్వరరావు, కొండబోయిన వెంకటేశ్వర్లు, ఎం.జ్యోతి ఎండి నర్సారెడ్డి కొక్కరపాటి పుల్లయ్య కే బ్రహ్మాచారి, ముదిగొండ రాంబాబు, అన్నవరపు సత్యనారాయణ, వెంకటేశ్వర్ల, టౌన్ కమిటీ సభ్యులు కే సత్య వాణి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



దేశాన్ని పాలించే అర్హత బీజేపీకి లేదు : తమ్మినేని

సుజాతనగర్ : దేశాన్ని పాలించే అర్హత బీజేపీకి లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం జన చైతన్య యాత్ర మండలంలోకి ప్రవేశించిన సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి బీజేపీ కుట్ర పన్నుతోందని అన్నారు. హిందుత్వ ఎజెండాతో హిందువులు, ముస్లింలు, క్రైస్తవుల మధ్య చిచ్చుపెట్టి తన రాజకీయ ఆకాంక్షను నెరవేర్చుకోవాలని చూస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను లూటీ చేస్తున్నారని అన్నారు. నిత్యాసరాల ధరలను రోజురోజుకి పెంచుతూ సామాన్యుడి మీద పెనుబారం మోపుతు న్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనక య్య, మచ్చా వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి వీర్ల రమేష్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని తరిమికొట్టడమే లక్ష్యం



జూలురుపాడు : రాష్ట్రంలో బీజేపీని రానివ్వకపోవడమే లక్ష్యంగా చేపట్టిన జనచైతన్య యాత్ర మంగళవారం మండలం చేరుకుంది. 500 ద్విచక్ర వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి యాస నరేష్ అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీని అడుగుపెట్టనివ్వకపోవడమే లక్ష్యంగా యాత్ర సాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాత్ర రథసారధి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, సీనియర్ రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, మండల కార్యదర్శి యాస నరేష్, వందలాదిమంది జనం పాల్గొన్నారు.

జన చైతన్య యాత్ర బృందానికి ఘనస్వాగతం



బూర్గంపాడు : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర బృందానికి బూర్గంపాడు మండలంలోని సారపాక ప్రధాన సెంటర్లో మంగళవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం 10 గంటలకు మండలంలోకి జన చైతన్య యాత్ర ప్రవేశించింది. ఈ సందర్భంగా మోటార్ సైకిల్ ర్యాలీ వచ్చిన సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు సారపాక సెంటర్లో మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పూలమాల వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, కౌవులూరి నాగమణి, కమటం మరియమ్మ, హారతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎంబి నర్సారెడ్డి, నాయకులు భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, గుంటక కృష్ణ, తిరపతయ్య, పి.వేణు, ప్రభాకర్, పి.చంద్రరావు, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు : మార్చి 17న హన్మకొండ నుండి బయలదేరిన జన చైతన్య యాత్ర మంగళవారం కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా యాత్రా బృందానికి స్వాగతం పలుకుటకు ఇల్లందు సీపీఐ(ఎం) మండల కమిటీ బృందం ర్యాలీ నిర్వహించారు. పార్టీ సీనియర్ నేత కూకట్ల శంకర్, మన్యం మోహన్ రావులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో మండల కార్యదర్శి అబ్దుల్ నబి, అలేటి కిరణ్, వాసం రాము, దారవత్ రాందాస్, అబ్బాస్, కొడెం బోస్, వెంకన్న, వీరాస్వామి, సోమ కృష్ణ, కోటేశ్వరరావు, సత్యనారాయణ కోరి, వెంకన్న కుమార్, గొబ్రీయా, తదితరులు పాల్గొన్నారు.



మణుగూరు : జనచైతన్య యాత్రలో పాల్గొనేందుకు మణుగూరు నుండి మోటార్ సైకిల్ ర్యాలీ బయలుదేరింది. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. మంగళవారం ఉదయం పినపాక నియోజకవర్గంలో సారపాకలో ప్రవేశిస్తుంది. యాత్రకు స్వాగతం పలికేందుకు మణుగూరు నుండి వారి మోటార్ సైకిల్ ర్యాలీ సారపాక వరకు వెళ్ళింది. సారపాక, బూర్గంపాడు, బంజారా, పాల్వంచ, కొత్తగూడం వరకు రెండు బహిరంగ సభలో పాల్గొంటారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు లెనిన్ బాబు, ప్రసాద్, నరసింహారావు,పాల్గొన్నారు.

నియోజక వర్గ అభివృద్ధి కోసమే నా తపన

- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు




నవతెలంగాణ-అశ్వారావుపేట

నాకు ఉన్న ప్రతీ అవకాశాన్ని నియోజక వర్గం అభివృద్ధి కోసమే వెచ్చిస్తున్నానని, గతంలో ఎమ్మెల్యేలు చేయలేని ఎన్నో పనులు ప్రస్తుతం నా హయాంలో జరుగుతున్నాయని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం అశ్వారావుపేటలో గల గిరిజన భవన్‌లో తహశీల్దార్ గెడ్డం లూదర్ విల్సన్ అధ్యక్షతన ఏర్పాటు అయిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లబ్దిదారుల చెక్కులు పంపిణీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామాలను కలుపుతూ వ్యవసాయ క్షేత్రాలు మీదుగా రహదారులు, పట్టణంలో మాదిరిగా పల్లెల్లోనూ సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నాని తెలిపారు. అశ్వారావుపేటతో సహా నియోజక వర్గం ప్రతీ మండలం కేంద్రంలో నూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు కానున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి,వైస్ ఎంపీపీ ఫణీంద్ర, ఎంపీటీసీలు భారతి, సత్యవరపు తిరుమల, వగ్గెల అనసూయ, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి పుల్లా రావు, కార్యదర్శి వెంకన్న బాబు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మల్లాయి గూడెం సర్పంచ్ నారం రాజశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ ద్వారా 1575 మందికి లబ్ధి : మెచ్చా

అశ్వారావుపేటలోని 30 పంచాయతీల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 1575 మందికి లబ్ధి చేకూరిందని, ఇందుకోసం రూ.14 కోట్ల 95 లక్షల 58 వేల 972లు అక్షరాలా చెక్కులు రూపంలో పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం స్థానిక గిరిజన భవన్‌లో చెక్కులు పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2017 నుండి నేటి వరకు ఈ పథకం ద్వారా 232 మంది దళితులు, 596 మంది గిరిజనులు, 651 మంది వెనుకబడిన తరగతులు/ఆర్ధికంగా బలహీన వర్గాలు వారు, ముస్లింలు 96 మంది లబ్ధి పొందారని వివరించారు.

జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : రేగా



మణుగూరు : జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలను విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలియజేశారు. శుభకృత్ నామ సంవత్సరం సందర్భంగా అందరికీ మేలు జరగాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సాధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో అన్ని రంగాలలో దూసుకెళు ందని, ఈ తెలుగు నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి శుభాలు జరగాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు.

జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు : కలెక్టర్

నవతెలంగాణ-పాల్వంచ



కలెక్టర్ అనుదీప్ జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి పండుగలన్ని చాలా అద్భుతంగా ఉంటాయని, వాటిలో ఉగాది పండుగ ఎంతో గొప్ప పండుగని చెప్పారు. ఉగాది పండుగ రోజున తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారంతో తయారు చేసిన పచ్చడిని ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారని చెప్పారు. ఉగాది పచ్చడిలాగే మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టాలు, సుఖాలు, ఆనందాలు, బాధలన్నిటికీ పచ్చడి ప్రతీక అని చెప్పారు. ఉగాది పేరులోనే యుగ ఆది అనే అర్థం ఉందని, అనగా ఈ ఏడాది ప్రారంభమని చెప్పారు. తెలుగువారికి ఉగాది పండుగతోనే సంవత్సరం ప్రారంభం అవుతుందని, సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి, చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందని ఆయన చెప్పారు. ప్రజలు సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని, అభివృద్ధిలో మన జిల్లా రోల్ మోడల్‌గా, ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీని సాగనంపుదాం

- సీబీఐ, ఈడీలు మోడీకి పెంపుడు కుక్కల మారాయి
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాషాయ పార్టీకి స్థానం లేదు
- ఏప్రిల్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తి యాత్రలు
- జిల్లా విస్తృత సమావేశంలో కూనంనేని



నవతెలంగాణ-పాల్వంచ

జాతి సంపదను దోచిపెడుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్‌ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంకావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. పాల్వంచ మండలం, జగన్నాథపురంలో మంగళవారం ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న రైల్వే, ఎల్ఐసి, బ్యాంకులు, బొగ్గు గనులు, విమానయానం వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టి దేశాన్ని దివాలా అంచుకు చేర్చారని, కార్పొరేట్ల జపం జేస్తూ ప్రజలను, దేశాన్ని ఆదోగతి పాలు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలను అణచివేయాలనే కుట్రతోనే వారిపై అవినీతి ఆరోపణలు రుద్దతూ ఈడీ, సీబీఐ, ఇన్ కంటాక్స్ సంస్థలను ఉసిగొల్పుతున్నారని, ఈ సంస్థలు మోడీకి పెంపుడు కుక్కల మారాయి విమర్శించారు. కమ్యూనిస్టులు బలంగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిజెపిని అడుగు పెట్ట నియబోమని పునరుద్ఘాటించారు. జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్ధించి ఏండ్లు గడుస్తున్నా స్వరాష్ట్ర ఫలాలు పూర్తిస్థాయిలో ప్రజల దరిచేరలేదన్నారు. రాష్ట్ర కార్యవర్గం సభ్యులు బి.అయోధ్యలి మాట్లాడుతూ జిల్లా నిర్వహించ యాత్ర పాలకులకు కనువిప్పు కలిగించే విధంగా చేపట్టాలని, కేంద్ర, రాష్ట్ర పాలకుల వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మిర్యాల రంగయ్య, బందెల నర్సయ్య, సత్యనారాయణ, సారయ్య, కల్లూరి వెంకటేశ్వర్లు, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మి కుమారి, ఏపూరి బ్రహ్మం, కమటం వెంకటేశ్వర్లు,. సలీమ్, నరాటి ప్రసాద్, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, నరేంద్ర కుమార్, వై.భాస్కరావు, ఆకోజు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ వైభవం సంతరించుకుంటున్న సీపీఐ(ఎం)

- కార్యకర్తలలో జోష్ నింపిన జనచైతన్య యాత్ర

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం ఏజెన్సీలో 35 ఏండ్ల పాటు తిరుగులేని ఆదిపత్యంతో భద్రాచల మన్యాన్ని సమగ్ర అభివృద్ధి చేసిన సీపీఐ(ఎం) రాష్ట్ర విభజన అనంతరం కొంత బలహీనపడి మళ్లీ క్రమక్రమంగా తిరిగి పుంజుకుంటూ భద్రాచలం ఏజెన్సీలో ఎర్రజెండా పార్టీకి తిరుగులేదు అనే విధంగా పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది. 2018 ఎన్నికల్లో ఓటమి అనంతరం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడా విశ్వాసాన్ని కోల్పోకుండా తిరిగి ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి పోరాటాలను రూపొందించి, తద్వారా తిరిగి భద్రాచలంలో తిరుగులేని శక్తిగా అవతరిస్తుంది. భద్రాచలం నియోజవర్గంలోని ఐదు మండల ప్రధాన కూడలిలలో బహిరంగ సభలు నిర్వహించి పార్టీ విధానాన్ని ప్రజల్లోకి ఆ పార్టీ నాయకత్వం తీసుకెళ్లారు. మోటార్ సైకిల్ ర్యాలీలో స్వయాన తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ రావులే అగ్రభాగాన మోటార్ సైకిల్ నడుపుతూ కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ పట్టణ పురవీధుల్లో పర్యటించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు.

జన చైతన్య యాత్రకు సహకరించిన వారందరికీ విప్లవ అభినందనలు



భద్రాచలం ఏజెన్సీ సమగ్ర వృద్ధి కాంక్షిస్తూ భద్రాచలం నియోజ కవర్గంలో మతోన్మాదులకు చోటు లేదని చాటి చెప్పేందుకు భద్రాచలం నియోజకవర్గంలో రెండు రోజులపాటు కొనసాగిన యాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సీపీఐ(ఎం) భద్రాచలం నియోజవర్గ కమిటీ నుండి విప్లవ అభినందనలు. జన చైతన్య యాత్ర స్ఫూర్తితో కార్యకర్తలు, నాయకులు రెట్టింపు ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లో పనిచేసి, భద్రాచలం గడ్డపై ఎర్రజెండా ఎగిరేస్తాం.

- సీపీఐ(ఎం) నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు

వేసవి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

- 5బి పంప్ హౌస్‌ను తనిఖీ చేసిన ఏరియా జీఎం

నవతెలంగాణ-కొత్తగూడెం



వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని కార్మిక వాడల్లో నీటి సమస్య రాకుండ చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేశ్ అన్నారు. మంగళవారం రానున్న వేసవి దృష్టా, పివికే-5బి అడవిలో ఉన్న పంప్ హౌస్‌ను తనిఖీ చేశారు. పంప్ ఆపరేటర్ రక్షణ దృష్ట్యా పంప్ హౌస్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలన్నారు. రుద్రంపూర్ కాలనీకి సరిపడా తాగు నీరును మైన్ నుంచి ఫిల్టర్ బెడ్‌కు సరఫరాచేయాలన్నారు. రెండు బోర్ హోల్స్ నుంచి తప్పని సరిగా సుబ్మెర్సిబుల్ పంప్స్‌ను అమర్చి నడచే విధముగా చర్యలు తీసుకోవాలన్నారు. రుద్రంపూర్, గౌతంపూర్ కాలనీలో ఉంటున్న కాలనీ వాసులకు నీటి కొరకు ఎలాంటి ఇబ్బందీ పడవలసిన అవసరం లేదని తెలియజేసినారు. మైన్ ఏజెంట్ బూర రవీందర్‌కు, గ్రూప్ ఇంజినీర్ ఉపేందర్‌కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మైన్ ఏజెంట్ బి.రవీందర్, గ్రూప్ ఇంజినీర్ ఉపేందర్, సర్వేయర్ ప్రదీప్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు ప్రణాళికలు తయారు చేయండి

- ఉపరితల గని వ్యూ పాయింట్ పరిశీలించిన సింగరేణి డైరెక్టర్లు

నవతెలంగాణ-ఇల్లందు

ఏరియాలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్వి కే.శ్రీనివాస్, డైరెక్టర్ (పి.పి) జి.వెంకటేశ్వర రెడ్డి మంగళవారం పర్యటించారు. జెకె ఓసిలో కోయగూడెం ఉపతల గని వ్యూ పాయింట్ నుండి గనిలోని పని ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం 2022-23 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోపే సాధించినందుకు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెంరాజును అధికారులను, ఉద్యోగులను అభినంధించారు. రాబోయే ఆర్థిక సంవత్సర 2023-24 లక్ష్యాన్ని అధిగ మించడానికి ప్రణాళికలను ఇప్పటి నుండే తయారుచేసి వాటిని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం (ఈఅండ్ఎం) జి.ప్రభాకర్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహలాద్, గని మేనేజర్ పూర్ణ చందర్, సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, శివ శంకర్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు గిఫ్ట్ ఇవ్వాలి
డైరెక్టర్లను కలిసి సమస్యలు వివరించిన టీబీజీకేఎస్

కార్మికులు ఎంతో నైపుణ్యంతో సింగరేణి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ప్రమాద రహితంగా సాధిస్తున్నారు. ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా కార్మికులకు గిఫ్ట్ ఇవ్వాలని టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు రంగనాథ్ కోరారు. పర్యటించిన డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ వేంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీనివాస్‌ను టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ రంగనాథ్ కలిసి కొత్తగా ఏర్పాటు అయ్యే జెకెఓసి ఎక్స్ టేన్షన్ ప్రాజెక్ట్‌ను ఇప్పుడు నడుస్తున్న విధానంలోనే కోల్ సింగరేణి కార్మికుల ద్వారా తీపించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన డైరెక్టర్లు పరిశీలించి తగు చర్యలు తేకుంటామని తెలుపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోల, రామా రావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మండలంలో పలు పనులు పరిశీలన

నవతెలంగాణ-టేకులపల్లి

మండలంలోని బోడు, కొప్పురాయి, చుక్కాల బోడు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన బృహత్ ప్రకృతి వనాలను, బోడు, కొప్పురాయి మొక్కం, పెట్రంచేలక, ఎర్రాయి గూడెం గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నర్సరీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి దుద్దుకూరి బాలరాజు మంగళవారం పరిశీలించారు. బృహత్త పల్లె ప్రకృతి వనాలను, నర్సరీలను జాగ్రత్తగా కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కాలంగి శ్రీనివాస్, కార్యదర్శులు సరిత, కార్తీక్, రజిత, క్షేత్ర సహాయకులు నరేష్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత "శ్రీరామ నవమి" వేడుకలకు సహకరించండి

- జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి దేవస్థానం ఈఓకి వినతి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాచలంలో ఈ నెల 30వ తేదీన జరిగే శ్రీరామ నవమి, 31న నిర్వహించే మహా సామ్రాజ్య పట్టాభిషేకం వేడుకలను ప్లాస్టిక్ రహితంగా జరిపించాలని కోరారు జేడీ(జాయిన్ ఫర్ దేవలెప్మెంట్) ఫౌండేషన్ వారు, ఈ మేరకు భద్రాచలం దేవస్థానం ఈఓ ఎల్.రమాదేవిని కలిసిన జేడీ ఫౌండేషన్ సభ్యులు ఈఓకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ తప్పనిసరిగా దేవస్థానం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ హన్సి, సభ్యులు కదాలి నాగరాజు, యూసుఫ్ మియా, బేబీ హర్షిణి, శర్వాణి తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- సింగవరం సర్పంచ్ సోడి కొండయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం

చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారం తీసుకోవడం వలన ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని సింగవరం సర్పంచ్ సోడి కొండయ్య అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మారాయిగూడెం సెక్టారులో గల సింగవరం గ్రామంలో పోషన్ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పోషణ్ ప్రతిజ్ఞ చేపించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్టారు సూపర్వైజర్ ధనలక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు సుశీల, నిర్మల, అచ్చుమ్మ, విఓ లీడర్ కృష్ణవేణి, వార్డు సభ్యురాలు జోగమ్మ తల్లులు పాల్గొన్నారు.

తాలిపేరు ప్రాజెక్ట్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-చెర్ల



గులాబ్ తుఫాన్ కారణంగా సరిహద్దు ఛత్తీస్గడ్‌లో కురిసిన వర్షాలు, తాలిపేరు ప్రాజెక్ట్ పరీవాహక ప్రాంతంలో గత నాలుగు రోజులనుండి కురుస్తున్న వర్షాల వలన, ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 74.00 మీ కు గాను ప్రస్తుతం 73.56కు చేరుకున్నదని, ఇంకా నీటిమట్టం పెరిగితే తాళి పేరు ప్రాజెక్టు గేట్లు ఎత్తవలసి ఉంది కావున పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఈ తిరుపతి తెలిపారు. పూర్తి స్థాయి నీటి మట్టానికి అడుగున్నర మాత్రమే ఉన్నది, ప్రాజెక్ట్‌కు ప్రస్తుతం వరద నీరు ఇన్‌ఫ్లో 1050 క్యూసెక్కులగా వచ్చి చేరుతున్నదని తెలిపారు. కావున వరద ఉధృతిని బట్టి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున, దీనిని గమనించి, ప్రాజెక్ట్‌కు దిగువున ఉన్న తాలిపేరు, గోదావరి నదిలో ఎలాంటి కార్యకలాపాలు చేయకుండా జాగ్రత్త పడాలన్నారు.

దేశం ప్రగతి పథంలో పురోగమించాలి

- ప్రముఖ రచయిత యండి.ఉస్మాన్ ఖాన్ ఆకాంక్ష

నవతెలంగాణ-ములకలపల్లి

కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంతీయ బేధ భావాలకు అతీతంగా మనుషులంతా సుఖ సంతోషాలతో, శాంతీ సామరస్యాలతో, సోదర భావంతో కలసి, మెలసి సహజీవనం చేయాలని ప్రముఖ రచయిత యండి.ఉస్మాన్ ఖాన్ ఆకాంక్షించారు. గడిచిన కాలం నుండి గుణపాఠం నేర్చుకొని, భవిష్యత్తును బంగారుమయం చేసుకొనే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎన్నో ఆశలు, ఆశయాలతో శుభకృత్‌లోకి ప్రవేశించినవారు వాటిని ఏమేరకు సాకారం చేసుకున్నారోగాని, కాలమైతే తనకేమీ సంబంధమే లేనట్లు అప్రతిహతంగా సాగిపోయిందన్నారు. గడచిన శుభకృత్ నామ సంవత్సరం మనకు అనేక పాఠాలు నేర్పిందని, ఈ శుభోకృత్ నామ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, యావత్ భూమండలంపై శాంతి నెలకొనాలని, ప్రేమ, సహనం, పరోపకారం, సోదరభావం, సౌభ్రాతత్వం పరిఢవిల్లాలని, ఎల్లెడలా శాంతి నెలకొనాలని, దేశం ప్రగతి పథంలో పురోగమించాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ ఆయన శ్రీ శుభోకృత నామ ఉగాది శుభాకాంక్షలు అందజేశారు.



కోనోకార్పస్ మొక్కలు తొలగించాలి

- గ్రీన్ ఎర్త్ సొసైటీ సంస్థ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్

నవతెలంగాణ-పాల్వంచ



కోనోకార్పస్ మొక్కలు తొలగించాలని గ్రీన్ ఎర్త్ సొసైటీ సంస్థ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్ ఫారెస్ట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా అటవీశాఖ అధికారి రంజిత్ నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ కోనోకార్పస్ పువ్వుల నుండి విడుదలయ్యే పుప్పొడి వల్ల అలర్జీ, శ్వాసకోశ ఆస్తమా సమస్యలు వస్తాయని చాలా అధ్యయనాలు చూపిస్తున్నాయని వాటి మూలాలు (వేర్లు) కూడా తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని, జిల్లా వ్యాప్తంగా తొలగింపుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు దాసరి కిరణ్ కుమార్, పుప్పాల వెంటక కృష్ణ మురళీ, బానోత్ వేణు తదితరులు పాల్గొన్నారు.





కలెక్టర్ సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-చర్ల

మండల కేంద్రంలో సుమారు కోటి 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న మెటర్నటీవార్డ్ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆకస్మిక పర్యటన నిర్వహించారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్సీ నిధుల ద్వారా నిర్మాణం చేపట్టిన మెటర్నటి వార్డు పనులను పరీక్షించి పనులలో నాణ్యత లోపించకుండా చర్యలు చేపట్టాలని డీసిహెచ్ఎస్ డాక్టర్ రవికుమార్, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ సలీంలకు ఆదేశాలు ఇచ్చారు. 40 పడగల మెటర్నటి వార్డు నిర్మాణం త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి వచ్చేటట్టు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను సూచించారు. తొలుత సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న సెంట్రల్ లైబ్రరీ స్థలాన్ని పరిశీలించి ఆయన మాట్లాడారు. ఎల్డబ్ల్యూ నిధులతో నిర్మాణం చేపట్టనున్న లైబ్రరీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సుమారు ఎకరం భూమిలో లైబ్రరీ నిర్మించాలని ఆయన అన్నారు. స్థల పరిశీలన అయిన అనంతరం మెయిన్ మార్కెట్ సెంటర్‌లో ఉన్న ఇప్పటి లైబ్రరీని ఆయన పరిశీలించారు. ఇప్పుడు ఉన్న లైబ్రరీ స్థలం వెసులుబాటుగా లేదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఇప్పుడున్న లైబ్రరీ అలాగే ఉంచి దానిని ఆధునికరించడానికి నిధులు మంజూరు చేపిస్తానని స్థానిక ప్రముఖులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.భరణి బాబు, ఎంపీడీఓ కృష్ణ, సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సిమలమ్రి మురళీకృష్ణ, టీఆర్ఎస్ నాయకులు దొడ్డి తాతారావు, ఉపసర్పంచ్ శివ లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు దొడ్డి హరి నాగ వర్మ, ఆర్ఐ వరలక్ష్మి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ జగన్, డాక్టర్ కాంత్, కార్యదర్శి కే.కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

అధికారుల పై కలెక్టర్ గరం..గరం

దుమ్ముగూడెం : అధికారులపై కలెక్టం అనుదీప్ గరం గరం లాడారు. మంగళవారం ఆయన మండలంలో సుడి గాలి పర్యటన చేశారు. ముందుగా ములకపాడు గ్రామంలో 2 కోట్ల రూపాయలతో నిర్మించే క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్‌ను క్రీడా ప్రాంగణం బోర్డు ఎక్కడ ఏర్పాటు చేశారని అడిగారు. దీంతో గాలికి పడి పోయిందంటూ సమాధానం ఇచ్చారు. అనంతరం క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించి ఈఈ తానాజీ, డీఈ హరీష్‌ల పై ఫైర్ అయ్యారు. మ్యాప్ చూపించాలని అడగగా వారు సెల్ ఫోన్‌లో ఉన్న మ్యాప్ చూపించే ప్రయత్నం చేయగా అగ్రహం వ్యక్తం చేశారు. క్రీడా ప్రాంగణం పనులు ఎందుకు ప్రారంభించలేదని అడగగా వారు పొంతన లేని సమాధానం చెప్పడంతో ఈ నెలాఖరు నాటికి పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

మంచినీటి కోసం మిషన్ భగీరథ నీటిని ఉపయోగించుకోవాలని క్రీడా ప్రాంగణంలో ఉన్న పెద్ద చెట్టను తొలగించవద్దని సూచించారు. అనంతరం కాశీనగరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరుగుతున్న కంటి వెలుగు ప్రోగ్రాంను పరిశీలించి వైద్యాధికారి రేణుకారెడ్డితో మాట్లాడారు. అనంతరం చిన్నబండిరేవు గ్రామంలో బెస్ట్ పంచాయతీ కింత ఎంపికై రూ.20 లక్షలతో అన్ని హంగులతో నిర్మించిన పంచాయతీ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం పర్ణశాల వైద్యశాలను పరిశీలించి ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా ప్రోగ్రాంకు ఎంత మంది మహిళలు వస్తున్నారని వైద్యాధికారి రేణుకా రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఎంపీపీ రేసు లక్ష్మీ, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ చంద్రమౌళి, ఎంపిఓ ముత్యాలరావు, ఆర్ఐలు ఆదినారాయయణ, లక్ష్మయ్య, చిన్నబండిరేవు సర్పంచ్ కారం జయ తదితరులు ఉన్నారు.

పెనగడప గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం ఏరియా జి.ఎం జక్కం రమేశ్ ఆదేశాల మేరకు ఏరియా పరిధిలోని పెనగడప గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో ఆరోగ్య అవగాహన కల్పించారు. మెడికల్ క్యాంపుకు హాజరైన వారికి చెక్కెర వ్యాది, గుండెకు సంబంధించినవి, ఊబ కాయమునకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధుల నుండి కాపాడుకోవాలో, పాటించవలసి, ఆహార నియమాలు, సూచనలు, సలహాలు తెలిపారు. ఉచితంగా మందులను అందించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ డాక్టర్ యాస్మీన్, స్టాఫ్ నర్స్ సీమా, మేనేజర్ ఎన్విరాన్మెంట్ టి. సత్యనారాయణ, సీనియర్ పిఓ. ఎం.శ్రావణ్ కుమార్, పిట్ సెక్రెటరీ సిహెచ్. నాగరాజు, సర్పంచ్ ఎం.కళావతి, ఎంపిటిసి. ఏ.నాగమణి, ఉప సర్పంచ్ కె.సంతోష్, గ్రామస్తులు మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ సంబరాలు

నవతెలంగాణ-దమ్మపేట



దమ్మపేటకి రూ.5కోట్లతో సెంట్రల్ లైటింగ్, కోర్టు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలుపుతూ మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజల కోరికను మెచ్చా నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుత్ రావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, చిన్నశెట్టి సత్యనారాయణ, పార్టీ టౌన్ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, కో ఆప్షన్ సభ్యులు బుడే, చిట్టి బాబు, ఉన్నారు.

కమ్యూనిస్టు యోధులు బొల్లి రాములు, రాంబాబు : తమ్మినేని

- కమ్యూనిస్టుగా బతకాలని ఉద్యమ పాఠాలు నేర్పిన నాగేశ్వరరావు

నవతెలంగాణ-దుమ్ముగూడెం





దొర ఎందిరో దొర పెత్తనం ఎందిరో అనే కమ్యూనిస్టు ఉద్యమ పాఠాలను తన తమ్ముళ్లకు హిత బోధ చేసి ఒక్క రోజు అయినా ఒక్క సారైనా కమ్యూనిస్టుగా బతకాలి తమ్ముడా అంటూ తన ఇద్దరి తమ్ముళ్లను కమ్యూనిస్టు ఉద్యమాలకు అంకితం చేసి తన తమ్ముళ్లకు తానే స్వయంగా స్థూపం నిర్మించి ప్రతి ఏడాది వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆయనే తూరుబాక గ్రామానికి చెందిన బొల్లి నాగేశ్వరరావు. బొల్లి నాగేశ్వరరావు డివిజన్ ఉద్యమ నిర్మాతలు అయినటువంటి బండారు చందర్‌రావు, యలమంచి సీతారామయ్యలతో కలసి సీపీఐ(ఎం) పార్టీ బలోపేతానికి నేటికి కృషి చేస్తున్నారు. ఆనాడు బొల్లి నాగేశ్వరరావు కృషితో తూరుబాక, కన్నాయిగూడెం సీపీఐ(ఎం) గ్రామశాఖలు ఎర్పడ్డాయి. 1975 ఎమర్జెన్సీ సమయంలో కమ్యూనిస్టుల పై నిషేదం ఉన్న సమయంలో కమ్యూనిస్టు అగ్రనేతలకు ఆశ్రయం కల్పించారు. తమ్ముడు అమరజీవి బొల్లి రాంబాబు భద్రాచలం కేంద్రంగా పార్టీలో కీలకంగా పని చేయడంతో పాటు బండారు చందర్‌రావుతో కలసి డివిజన్ వ్యాప్తంగా పర్యటించేవారు. భూ పోరాటాలు, కూలీ పోరాటాలు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేసేవారు. డివిజన్ పార్టీ కార్యాలయం నిర్మాణలో కీలకంగా పని చేసి అనారోగ్యంతో మృతి చెందారు. బొల్లి నాగేశ్వరరావు మరో సోదరుడు బొల్లి రాములు మండలంలో పార్టీ బలోపేతానికి కీలకంగా పని చేయడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేసే వాడు. కాగా అనారోగ్యంతో రాములు మృతి చెందాడు. అన్న బొల్లి నాగేశ్వరరావు తన తమ్ముళ్లకు స్థూపం నిర్మించి ప్రతి ఏడాది వారిని స్మరించుకుంటూ వర్ధంతి వేడుకలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. కాగా వర్ధంతి వేడుకల సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వారి స్థూపం వద్ద నివాళులు అర్పించారు.

కుటుంబ సభ్యులను కమ్యూనిస్టులుగా : బొల్లి నాగేశ్వరరావు తన కుటుంబ సభ్యులను కమ్యూనిస్టులుగా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన పెద్ద కుమారుడు బొల్లి వెంకటరాజు విద్యార్థి దశ నుండే ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా విద్యుత్ ఉద్యోగిగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పని చేస్తున్నారు. రెండవ కుమారుడు బొల్లి సూర్యచందర్‌రావు పార్టీలో కీలకంగా పని చేయడంతో పాటు దుమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్ పని చేస్తున్నారు. రైతు సంఘం జిల్లా నాయకుడిగా కొనసాగుతున్నాడు. 2006లో తూరుబాక ఎంపీటీసీగా పని చేశారు. మూడవ కుమారుడు బొల్లి సత్య నారాయణ ప్రస్తుతం తూరుబాక ఉపసర్పంచ్‌గా రైతు సంఘం మండల నాయకుడిగా రైతాంగ సమస్యల పై నిత్యం పోరాటాలు నిర్వహిస్తుంటారు. నాగేశ్వరరావు మేనల్లుడు మల్లెల సత్యనారాయణ టీచర్‌గా యూటిఎఫ్ నాయకుడిగా కొనసాగుతున్నారు. సత్యనారాయణ దుమ్ముగూడెం మండల సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా పని చేశారు. నాగేశ్వరరావు సతీమణి అమరజీవి నర్సమ్మ మహా సాధ్వికురాలు. భర్త చేస్తున్న పోరాటంలో అండగా ఉంటూ ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఆమే చేతితో రుచికరమైన వంటలు ఒండి పెట్టేది. నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు మొత్తం కమ్యూనిస్టులుగా సేవా భావం కలిగి ఉన్నారనే చెప్పవచ్చు. రాములు, రాంబాబుల వర్ధంతిపై నవతెలంగాణ ప్రత్యేక కథనం.

బ్యాంకర్లు రుణాలు మంజూరులో లక్ష్యాన్ని సాధించాలి : కలెక్టర్

నవతెలంగాణ-పాల్వంచ





నిర్దేశించిన లక్ష్యం మేరా బాయన తరంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ అనుదీప్ తెలిపారు. కలెక్టరేట్‌లో అన్ని శాఖల బ్యాంకు అధికారులతో జిల్లా సంప్రదింపులు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 11 బానేత రంగాలను ఒక నాన్ ప్రధాని తరంగాన్ని పరిగణలోకి తీసుకొని వార్షిక రుణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని అట్టి రుణ ప్రాణాలకు లక్ష్యం 5310.56 కోట్లు రుణాలు మంజూరు లక్ష్యం కాక ఇప్పటివరకు 77.48 శాతంతో 4115 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో గత మూడేండ్ల కేటాయింపులను 15లోకి తీసుకొని వార్షిక రుణ ప్రణాళిక తయారు చేయాలని ఎల్డీఎంను ఆదేశించారు. బ్యాంకులు పాడిన తరంగాలకు నిర్దేశించిన విధంగా రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. వ్యవసాయంగా అభివృద్ధికి రుణాలు ఎంతో ముఖ్యమని చెప్పారు. రుణాలు మంజూరుతో రైతులు ఆధునిక వ్యవసాయం పరికరాలు కొనుగోలు వినియోగంతో అధిక ఉత్పత్తిని సాహించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. రానున్న సంవత్సరం ప్రాథమిక రంగాలకు కేటాయించిన నిధులు మేర రుణాలు మంజూరు చేయు విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. అంతర్జాల సేవలు అందుబాటులో లేని కారణంగా ప్రజలు పౌర సేవలతో పాటు బ్యాంకింగ్ సేవలు పొందడానికి ఆటంకం కలుగుతుందని బిఎస్ఎన్ఎల్ జియో ఎయిర్టెల్ సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించుటకు కార్యచరణ తయారు చేయాలని ఈడీఎంను ఆదేశించారు. అంతర్జాల సేవలు తో పాటు సెల్ఫోన్ సేవర్ అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. జనార్ధన్ యోజన పథకంలో బ్యాంకు ఖాతాలు ప్రారంభించడానికి అన్ని బ్యాంకులకు లక్ష్యానికేతయించాలని ఎల్డీఎంకు సూచించారు. ఈ సమావేశంలో ఎల్డిఎం రామిరెడ్డి, ఆర్బిఐ ఎటిఎం అనిల్ కుమార్, పరిశ్రమ శాఖ అధికారి సీతారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు, ఉద్యాన అధికారి మరియన్న, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, డీఆర్డిఏ, ఏపీడీ, ఏఎస్ఓ సురేష్ అన్ని బ్యాంకుల కంట్రోలర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- పోషణ పక్వాడ కార్యక్రమంలో సీడీపీఓ సీతారాములు

నవతెలంగాణ-అశ్వాపురం



గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని సీడీపీఓ సీతారాములు అన్నారు. గొల్లగూడెం, అశ్వాపురం అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పోషణ పక్వాడకా ర్యక్రమంలో భాగంగా ప్రధానంగా అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న మిల్లెట్స్ ఫుడ్ అవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి సుజాత, సూపర్వైజర్ సుశీల, అంగన్వాడి టీచర్లు భారతి, కొడారి రమాదేవి, అన్నపూర్ణ, మంగతాయారు, అరుణ, విజయ, రంగమ్మ, కమల, మల్లికాంబ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శంకర్ గొల్లగూడెం పాఠశాల హెచ్ఎం పాల్గొన్నారు.

టేకులపల్లి : టేకులపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం ఈనెల 20 నుండి ఏప్రిల్ మూడో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి కెఎం.తార మంగళవారం తెలిపారు. బొమ్మనపల్లి సెక్టార్, బోడు సెక్టార్, టేకులపల్లి సెక్టార్, గంగారం సెక్టార్‌లలో భార్యభర్తలతో మిల్లెట్స్ వంటలు వండించారు. తల్లులకు, గర్భిణీ బాలింతలకు అవగాహన కల్పించారు.

మా కళ నెరవేర్చిన మీకే మా మద్దతు

- సెంట్రల్ లైటింగ్, కోర్టు మంజూరు సంతోషకరం

నవతెలంగాణ-దమ్మపేట



అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట ప్రజల చిరకాల కోర్కెకైన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు రూ.5కోట్లు నిధులు, అలాగే కోర్టు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుని దమ్మపేట వాస్తవ్యూలు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. దమ్మపేట సొసైటీ డైరెక్టర్ చిన్నశెట్టి సత్యనారా యణ, పందిటి వెంకటేశ్వర్లు, కొరుకొండ భాస్కరరావు, చిన్నశెట్టి అప్పారావు, గోపి, సత్యనారాయణ, దేవయ్య, రాధాకృష్ణ మూర్తి తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నడూ లేని విధంగా మెచ్చా చొరవతో దమ్మపేటలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు.

మెచ్చాని కలిసిన ఉపాధి హామీ కాంట్రాక్ట్ ఉద్యోగులు

నియోజక వర్గానికి చెందిన ఉపాధి హామీ కాంట్రాక్ట్ ఉద్యోగులు మెచ్చా నాగేశ్వరరావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సెర్ప్ ఉపాధి హామీ పదకంలో 17 ఏండ్లుగా పని చేస్తున్న 3874 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు పే స్కేల్ ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి అందజేశారు. ఈ విషయంపై స్పందించిన మెచ్చా సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ సుధాకరరావు, కోశాధికారి జి.డి.ఆర్.పట్నాయిక్, టీఏ యూనియన్ కోశాధికారి రాఘవరావు పాల్గొన్నారు.

సీతమ్మ భూసేకరణను అడ్డుకున్న రైతులు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



రైతులకు కనీస సమాచారం లేకుండా సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణం కోసం అధికారులు చేస్తున్న సర్వేను అడ్డుకున్నట్లు సీతమ్మ సాగర్ భూనిర్వాసితుల చర్ల, దుమ్ముగూడెం మండలాల అధ్యక్షులు కొమరం దామోదర్‌రావు తెలిపారు. లక్ష్మీనర్సింహరావుపేట రెవిన్యూ గ్రామంలో గల భూముల్లో రైతులకు సమాచారం ఇవ్వకుండా జివిఆర్ కంపెనీకు చెందిన సూపర్వైజర్ సింహాచలం సిబ్బందితో జెండాలు పాతుతుండగా అడ్డుకున్నట్లు ఆయన తెలిపారు. ఉన్నతాధికారులు ఏఈ రాజేశ్వరి ఆదేశాల మేరకు సర్వే చేస్తున్నామని చెబుతున్నటికి ప్రాజెక్టు డిజైన్ చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. పనులను అడ్డుకున్న వారిలో రైతులు తుష్టి కామరాజు, పొడియం జానకిరావు, తెల్లం శ్రీనివాస్, పూనెం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదం ఏ దుష్ప్రభావాలు లేని వైద్యం : ఎంపీపీ

- పది విద్యార్థినీలకు ఆయుష్ కిట్‌లు పంపిణీ

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఎటువంటి దుష్ప్రభావం లేని సనాతన సాంప్రదాయ వైద్యం ఆయుర్వేదం అని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి అన్నారు. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆలోచన మేరకు వైద్యారోగ్య శాఖలోని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో బాలికా ఆరోగ్యం మెరుగు పరచడం కోసం రూపుదిద్దుకున్న "ఆయుష్ కిట్" పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు "ఆయుష్" వైద్య విధానం ద్వారానే మంచి ఆరోగ్యవంతంగా, సంపూర్ణ జీవనం సాగించారని తెలిపారు. అనంతరం దమ్మపేట మండలం నాగుపల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు సి.హెచ్.శోభారాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ రామక్రిష్ట, సిబ్బంది డిగ్గీ బాబు, పూర్వ ప్రధానోపాధ్యాయురాలు అమృత కుమారిలు పాల్గొన్నారు.

మణుగూరు : మహిళల్లో రక్తహీనతను ,పోషకాహార లోపాన్ని నివారించేందుకు న్యూట్రిషన్ కిట్ ఉపయోగపడుతుందని జడ్పిటిసి పోశం నర్సింహారావు అన్నారు. మంగళవారం గాంధీ బొమ్మ సెంటర్‌లో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినిలకు ఆయన న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల ఆయుర్వేద డాక్టర్ గుమ్మడి అరుణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అడపా అప్పారావు, మండల నాయకులు మడి వీరన్న బాబు, మాజీ ఎంపీటీసీ రవి, జడ్పీ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



దుమ్ముగూడెం : మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలో గల కస్తూర్బా బాలిక పాఠశాల విద్యార్థినులకు మంగళవారం న్యూట్రిషన్ కిట్స్ అందజేశారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అందజేసిన కిట్లను దుమ్ముగూడెం సర్పంచ్ మడి రాజేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయుష్ వైద్యురాలు ఉషారాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మోరంపల్లి బంజరు వైద్యురాలు జయ, పంచాయతీ కార్యదర్శి సందీప్, ప్రదానోపాధ్యాయురాలు శోభారాణి, వైద్య సిబ్బంది కందుల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

పండుగల్లో మన తెలుగువారికి అతిముఖ్యమైన పండుగ ఉగాది. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. మామిడితోరణాలూ, పచ్చిమామిడి కాయలూ, పిండివంటలతో అన్ని లోగిళ్లూ ఘుమఘుమలాడిపోతాయి. ముఖ్యంగా ఉగాది పచ్చడి కచ్చితంగా చేసుకుంటారు. ఎందుకంటే జీవితంలో కష్టాసుఖాలు కూడా ఉగాది పచ్చడి అంత సురిచికరంగా సౌకర్యవంతంగా మారి మన జీవన మనుగడకు దోహదం చేస్తాయని ఒక నమ్మిక. అయితే ఈ కాలంలో దొరికే వస్తువులతో ఉగాది పచ్చడి చేసుకుని సేవిస్తే కొన్ని రకాల వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని సైన్స్ చెబుతుంది. అయితే దీంతో పాటు బొబ్బట్లు, పూర్ణాలు, మామిడికాయ చిత్రాన్నం, కొబ్బరి లడ్డూలు వంటి ప్రత్యేమైన వంటకాలు ఉగాది రోజే చేస్తారు. ఈ శోభకృత్ ఉగాదికి కొన్ని వంటలు మీకోసం...

ఉగాది రుచులు..!!

ఉగాది పచ్చడి



కావల్సిన పదార్థాలు : వేపపువ్వు రేకులు - స్పూను, చెరుకు ముక్క - చిన్నది, కొబ్బరి ముక్క - చిన్నది, అరటిపళ్ళు - ఆరు, చింతపండు - నిమ్మకాయంత, మామిడికాయ - చిన్నది, బెల్లం - వంద గ్రాములు, పచ్చిమిర్చి - ఒకటి, ఉప్పు - చిటికెడు, ఏలకులు - రెండు, నీళ్ల - రెండు గ్లాసులు.

తయారు చేసే విధానం : ముందుగా చెరకు, కొబ్బరి, బెల్లం, పచ్చిమిర్చి, మామిడికాయలను చిన్న చిన్న ముక్కలుగా చేసుకుని విడివిడిగా పెట్టాలి. వేప పువ్వును శుభ్రపరిచి రేకల్ని మాత్రం పక్కన ఉంచుకోవాలి. ఏలకులు మెత్తగా చేసి పెట్టుకోవాలి. రెండు గ్లాసుల నీళ్ళల్లో చింతపండు బాగా పిసికి ఆ నీళ్ళను ఒక గిన్నెలోకి వడగట్టాలి. అందులో బెల్లం వేసి బాగా కలియబెట్టాలి. ఆ తర్వాత అరటిపళ్ళను బాగా ముద్ద చేసి ఆ నీళ్ళలో కలపాలి. ఎక్కడా అరటిపండు ముక్కలు ఉండకూడదు. అందులో చిటికెడు ఉప్పు, ఏలకల పొడి, చెరకు, కొబ్బరి, పచ్చి మిర్చి, మామిడి కాయ ముక్కల్ని వేసి బాగా కలపాలి. అంతే ఉగాది పచ్చడి రెడీ.

కొబ్బరి లడ్డూలు



కావాల్సిన పదార్థాలు : మిల్క్ మెయిడ్ లేదా కండెన్స్‌డ్ పాలు - కప్పు, కొబ్బరి తురుము - రెండు కప్పులు, సన్నగా తరిగిన డ్రైఫ్రూట్స్ (బాదం, జీడిపప్పు, కిస్ మిస్) - మూడు చెంచాలు, ఇలాచి పొడి - చెంచా.

తయారు చేసే విధానం : ముందుగా నాన్ స్టిక్ పాన్‌లో కొబ్బరి కోరుని రెండు నిమిషాలు పాటు వేయించుకోవాలి. ఇందులోనే కండెన్స్‌డ్ పాలు, డ్రైఫ్రూట్స్, ఇలాచి పొడి వేసి బాగా కలిపి దగ్గరకు రానివ్వాలి. ఒక పళ్లెంలోకి తీసుకుని చల్లారిన తర్వాత లడ్డుల్లాగా చుట్టుకోవాలి.

మామిడికాయ చిత్రాన్నం



కావల్సిన పదార్థాలు : అన్నం - కప్పు, తురుమిన మామిడకాయ -ఒకటి, పచ్చిమిర్చి - 10, పసుపు - చిటికెడు, పల్లీలు - అర కప్పు, కొత్తిమిర - కట్ట, తురిమిన కొబ్బరి - కప్పు, ఎండబెట్టిన మెంతి ఆకు - టీస్పూను, ఉప్పు తగినంత

తయారు చేసే విధానం : ముందుగా అన్నం వండి పక్కన పెట్టుకోవాలి. ఒక మిక్సీ జార్‌లో పచ్చి మిర్చి, ఇంగువ, పసుపు వేసి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఆ తర్వాత మరో బాణాలిలో నూనె వేడి చేసి అందులో ఆవాలు, మినపప్పు, పల్లీలు వేసి 2 నుండి 3 నిమిషాలు వేయించాలి. ఇందులో మిక్సీ జార్‌లో వేసుకున్న పేస్ట్ వేసి, ఆపై కొద్దిగా కరివేపాకు వేసి రెండు నిమిషాలు వేయించండి. ఇప్పుడు తరిగిన కొత్తిమీర, మేథి పౌడర్ వేసి, అందులో ఉడికించిన అన్నం, తురిమిన పచ్చి మామిడి తురుమును వేసి బాగా కలపండి. మామిడికాయ పుల్లగా ఉంటే అందులో టీస్పూన్ చక్కెరను కూడా కల పొచ్చు. ఇందులో తురిమిన కొబ్బరి, ఉప్పు వేసి అన్ని పదార్థాలను బాగా వేయించాలి.

పూర్ణం బూరెలు



కావలసిన పదార్థాలు : శనగపప్పు - పావు కిలో, బెల్లం - 200 గ్రా, యాలకుల పొడి - చిటికెడు, నెయ్యి - నాలుగు స్పూన్లు.

పూతపిండికి : మినపప్పు - గ్లాసు, బియ్యంపిండి - రెండు గ్లాసులు, ఉప్పు- చిటికెడు, నూనె - వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం : మినపప్పు రెండు గంటలు పాటు నానబెట్టుకుని మెత్తగా రుబ్బుకుని తడిపిన బియ్యం పిండిలో వేసి తగినంత ఉప్పు కలిపి ఒక గంట నాననివ్వాలి. శనగపప్పు కుక్కర్లో పప్పులా ఉడికించుకోవాలి. నీరు లేకుండా వడకట్టాలి.అందులో బెల్లం తరిగి కలపాలి. అదే పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి పై మిశ్రమం వేసి వేయించి ఉడికించాలి. నీరు ఇగిరిన తర్వాత మిశ్రమం ఓ గిన్నెలో వేసి చల్లార్చాలి. ఆ తర్వాత చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. ఈ ఉండలను రెడీగా ఉన్న పిండిలో ముంచి కాగిన నూనెలో వేసి దోరగా బంగారు రంగు వచ్చేవరకు వేయించి తీసుకోవాలి.

బొబ్బట్లు



కావలసిన పదార్థాలు : మైదా - అరకిలో, శనగపప్పు - పావుకిలో, బెల్లం - పావు కిలో, యాలకుల పొడి - చిటికెడు, నెయ్యి - సరిపడా.

తయారు చేసే విధానం : మైదాపిండి జల్లించి పెట్టుకోవాలి. ఆ పిండిలో సరిపడా నీరుపోసి ముద్దగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో శనగపప్పును వేసి మెత్తగా ఉడికించుకోవాలి. పప్పు ఉడికిన తర్వాత మిగిలిన నీటిని పూర్తిగా వంపేయాలి. ఈ పప్పులో బెల్లం తురుము, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కలిపిన తర్వాత చిన్నచిన్న ఉండలుగా చేసుకోవాలి. ఇప్పుడు మైదా పిండిని చిన్నచిన్న ఉండలుగా తీసుకోని రెడిచేసి పెట్టుకున్న శనగపప్పు ముద్దని మధ్యలోపెట్టి మళ్లీ ఉండలుగా చేసి కాస్త మందంగా చపాతిలా చేసి, పెనం మీద నెయ్యి వేసి కాల్చాలి.



పండుగ శోభ

పండుగంటేనే పచ్చని తోరణాలు, రంగురంగుల పూలతో అలంకరించిన గుమ్మాలు.. రంగవల్లికలతో తీర్చిదిద్దిన ముంగిళ్లు.. ఇలా ప్రతి ఇల్లూ ఓ సరికొత్త కళను సంతరించుకుంటుంది. అలాంటిది కొత్త సంవత్సరాది ఉగాది అంటే ఇంటి అలంకరణలో మరింత శ్రద్ధ వహిస్తుంటాం. అప్పుడే పండగ శోభ రెట్టింపవుతుంది. ఈ సంతోషం ఏడాదంతా మనతోనే ఉంటుంది. మరి ఈ ఉగాదికి ఇంటిని ఎలా ముస్తాబు చేసుకోవాలా అని ఆలోచిస్తున్నారా..?

➤ పండగైనా, శుభకార్యమైనా.. ఉదయాన్నే ఇంటి ముంగిట్లో ముచ్చటైన ముగ్గుల్ని తీర్చిదిద్దుకుంటాం. అలాగే ఉగాది రోజునా ఇంటి ముంగిట్లో రంగులు, పూలతో ముగ్గులు తీర్చిదిద్దితే ఇంటికి సగం పండగ కళ వచ్చేసినట్లే..! ఇక ముగ్గు త్వరగా వేయడానికి వీలుగా ప్రస్తుతం వివిధ డిజైన్లలో రూపొందించిన రంగోలీ స్టెన్సిల్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించండి.



➤ ఇక పండగ రోజున ఉదయాన్నే లేచి, తలస్నానం చేసి, కొత్త బట్టలు ధరించి.. ఇంటి గుమ్మాలకు పచ్చటి మామిడాకు తోరణాలు కట్టాలి. అలాగే గుమ్మం వద్ద అరటి చెట్టు కాండాలను కూడా నిలబెట్టచ్చు. తద్వారా ఈ పచ్చటి ఆకుల్లాగే మన జీవితం ఎప్పుడూ పచ్చగా, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ధనధాన్యాలతో తులతూగుతుందని చాలామంది నమ్మకం. ఇక మామిడాకులతో పాటు పూల దండల్ని కూడా గుమ్మాలకు వేలాడదీయచ్చు. ఇక రాత్రి పూట పండగ శోభ ఉట్టిపడేలా ఫ్లోరసెంట్ లైట్లతో ఇంటి ముంగిలిని అలంకరించచ్చు.

➤ అలంకరణతో పాటు ఆహ్లాదం కోసం ఇప్పుడు చాలామంది ఇండోర్ ప్లాంట్స్‌ని పెంచుకోవడం సాధారణమయింది. అలాగే కొంతమంది బయట దొరికే ఫ్లవర్‌వాజుల్నీ ఇంట్లో అలంకరించుకుంటారు. అయితే ఈ పండగ సందర్భంగా వీటిలో ఉండే ప్లాస్టిక్ పూలను తొలగించి.. చామంతి, బంతి.. వంటి నిజమైన పూలను అమర్చుకోవచ్చు. అంతేకాదు.. బయట దొరికే బ్లష్ ఫ్లవర్స్‌నీ మధ్యమధ్యలో చేర్చుకుంటే మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ఇక ఇంటి ముంగిట ఏర్పాటు చేసే పాత్రలోనూ నీళ్లు మార్చి రంగురంగుల పూలతో అలంకరిస్తే ఇంటికొచ్చే అతిథులకు స్వాగతం పలికినట్లుగా ఉంటుంది.



వుయ్ వాంట్ జేపీసీ..

న్యూఢిల్లీ : అదానీ వ్యవహారంపై దర్యాప్తు చేసేందుకు తమకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాల్సిందేనని ప్రతిపక్షాలు నినదించాయి. మంగళవారం పార్లమెంట్‌లో మొదటి అంతస్తులో ఉన్న ఎస్బీఐ బ్రాంచ్ కార్యాలయం ఎదుట ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. "వుయ్ వాంట్ జేపీసీ" అని ప్లకార్డులు చేబూని నినాదాల హెూరెత్తించారు. అదానీ-హిండెన్‌బర్గ్ వ్యవహారాన్ని జేపీసీ చేత దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్ స్టాక్ మ్యానిపులేషన్, ఆర్థిక మోసాలు వంటి అక్రమాలకు పాల్పడినట్టు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక తరువాత ఎస్బీఐ తీవ్రంగా దెబ్బతిన్నదని అన్నారు. ప్రధాని చర్చ నుంచి ఎందుకు పారిపోతున్నారని ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. "ప్రభుత్వం పార్లమెంటులో చర్చలను ఎందుకు నిలిపివేస్తోంది? సభను నిర్వహించడం, దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత కాదా?" అని ప్రశ్నించారు.

కొనసాగిన ప్రతిష్టంభన

అదానీ వివాదంపై జేపీసీ దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు, లండన్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని అధికార బీజేపీ సభ్యులు ఆందోళనతో పార్లమెంట్ సమావేశాలు తుడిచిపెట్టుకుపోతున్నాయి. పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిష్టంభన మంగళవారం కూడా కొనసాగింది. లోక్‌సభ ప్రారంభం కాగానే అధికార, ప్రతిపక్ష సభ్యుల ఆందోళనతో మధ్యాహ్నం రెండు గంటల వరకు సభ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ఆందోళన మధ్యే, కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ, కాశ్మీర్ కోసం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 1.118 లక్షల కోట్ల బడ్జెట్‌కు సంబంధించిన బిల్లును ఆమోదం పొందింది. జమ్మూ కాశ్మీర్ బడ్జెట్‌ను నినాదాల మధ్య ఒక్క నిమిషంలోనే మూజువాణీ ఓటుతో ఆమోదించారు. వెంటనే సభ గురువారానికి వాయిదా పడింది. రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అదానీ-హిండెన్‌బర్గ్ సమస్యపై చర్చను రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ తిరస్కరించారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. ఫలితంగా మధ్యాహ్నం రెండు గంటల వరకు రాజ్యసభ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో అదే పరిస్థితి కొనసాగడంతో సభ గురువారానికి వాయిదా పడింది.

రాజ్యసభ చైర్మెన్ సమావేశానికి ప్రతిపక్షాలు దూరం

రాజ్యసభ చైర్మెన్ మంగళవారం ఉదయం 11:30 గంటలకు అన్ని పార్టీలను సమావేశానికి పిలిచారు. అయితే ఈ సమావేశానికి బీజేపీ, వైసీపీ, టీడీపీ ఎంపీలు మాత్రమే హాజరయ్యారు. ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లు హాజరు కాలేదు. కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, సీపీఐ(ఎం), సీపీఐ, జేడీయూ, అన్నాడీఎంకే, ఎన్‌సీపీ, ఎస్పీ, శివసేన (ఠాక్రే), బీఆర్ఎస్, ఏజీపీ పార్టీల నాయకులు గైర్హాజరయ్యారు.

కేంద్ర మంత్రులతో మోడీ భేటీ

ప్రధాని మోడీ మంగళవారం ముఖ్యమైన కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల రెండో దశలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఉభయ సభల సమావేశాలు ప్రారంభమవడానికి ముందు ఈ భేటీ జరిగింది.

కనీస మద్దతు ధర లేకపోతే దేశ ఆహార భద్రతకు ముప్పు



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించకుంటే దేశ ఆహార భద్రత నాశనమవుతుందని ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ హెచ్చరించారు. కనీస మద్దతు ధరకు చట్టపరమైన రక్షణ కల్పించడం రైతులకే కాకుండా దేశానికి కూడా మేలు చేస్తుందన్నారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగిన ఉమ్మడి కార్మిక రైతుల కవాతు (మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ) సందర్భంగా మంగళవారం నాడిక్కడ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పీసీఐ)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆహ్వాన సంఘ చైర్మెన్ ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ మాట్లాడారు. కనీస మద్దతు ధర ఇవ్వకుంటే రైతులు అన్నదాత సాగు నుంచి తప్పుకుంటారు. ఇది భారతదేశంతో పాటు కొన్ని ఆఫ్రికన్ దేశాల ఆహార భద్రతలను గణనీయంగా ప్రభావితం చేస్తోందన్నారు. లేబర్ కోడ్‌లు, వ్యవసాయ చట్టాలతో నయా ఉదారవాద విధానాలను క్రూరంగా అమలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఉపాధి హామీకి నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం విధానాలకు కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులు బాధితులయ్యారని పేర్కొన్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఈ వర్గాలే కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. దేశ లౌకికవాదాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో కార్మిక, రైతు ఉమ్మడి పోరాటం ప్రధాన పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఏఐకేఎస్ ఉపాధ్యక్షుడు హన్నన్ మొల్లామాట్లాడుతూ.. ఉత్పత్తి వర్గాలైన కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. దేశంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఎంఎస్పీ కోసం రైతులు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ సంఘాల ఆధ్వర్యంలో ఐదు లక్షల మంది ఢిల్లీకి చేరుకుంటారని తెలిపారు. దీనికి ముందు కోటి మందికి చేరువయ్యేలా ప్రచార కార్యక్రమాలు పూర్తి చేస్తున్నామన్నారు. నాలుగు వందల జిల్లాల్లో ఉమ్మడిగా సభలు పూర్తి చేశామన్నారు.

సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ మాట్లాడుతూ దేశంలో 93 శాతం కార్మికులు అసంఘటిత రంగంలో ఉన్నారని, వారి భద్రత ప్రశ్నార్థకంగా ఉన్నదని అన్నారు. కనీస మద్దతు ధరకు చట్టపరమైన రక్షణ కల్పించాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ ప్రయివేటీకరణకు స్వస్తి పలకాలనీ, సంపన్నులపై అదనపు పన్నులు విధించాలని కోరుతూ ఈ ఆందోళన జరుగుతోందన్నారు. గత ఐదు నెలలుగా దేశవ్యాప్తంగా మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచారం చేస్తున్నామని, క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు ఈ ర్యాలీ సందేశం వెళ్తుందని తెలిపారు. ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ దేశంలో 25 కోట్ల మంది దళితులు ఉన్నారని, వారిపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ మద్దతుతో దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఏడు శాతం మంది గిరిజనులు ఉన్నారనీ, వారికి సంబంధించిన అటవీ హక్కుల చట్టాన్ని బీజేపీ నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీకి గతంలో 4 శాతం నిధులు కేటాయిస్తే, ఇప్పుడు 1.3 శాతానికి తగ్గించారని తెలిపారు. పార్లమెంట్‌లో ఎలాంటి చర్చ లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిస్తుందని దుయ్యబట్టారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు వన్ నేషన్, వన్ రేషన్ కార్డు తీసుకొచ్చారని విమర్శించారు.

దళితులపై దాడులు, నేరాలు..

న్యూఢిల్లీ : 2018-2021 మధ్యకాలంలో దళితులపై జరిగిన దాడులు, నేరాలకు సంబంధించి 1,89,945 కేసులు నమోదయ్యాయని మంగళవారం పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడించింది. పోలీసు, శాంతిభద్రతలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలుజేయటంపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం తరుచూ మార్గదర్శకాలు, సూచనలు జారీచేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్ కుమార్ మిశ్రా చెప్పారు.

2018 నుంచి ఇప్పటివరకూ దళితులపై జరిగిన దాడులు, నేరాల గణాంకాల్ని తెలపాలని, దాడి ఘటనలు, కేసులను పర్యవేక్షించే యంత్రాంగమేదైనా ఉందా? అని బీఎస్పీ ఎంపీ గిరీష్ చంద్ర ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా అజయ్‌కుమార్ మిశ్రా పై సమాచారాన్ని విడుదల చేశారు.

దళితులపై జరుగుతున్న నేరాలు, ఘోరాల సమాచారాన్ని ఎన్‌సీఆర్‌బీ విడుదల చేస్తోందన్నారు. ఇందులో పొందుపర్చిన సమాచారాన్నే ఆయన తన సమాధానంలో ప్రస్తావించారు. గత రెండేండ్లలో న్యూఢిల్లీలో ప్రజాప్రతినిధులపై జరిగిన దాడుల అంశాన్ని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ లేవనెత్తారు. కేంద్ర సహాయమంత్రి నిత్యానందరాయ్ స్పందిస్తూ.."ప్రజాప్రతినిధులపై దాడులకు సంబంధించి ఢిల్లీ పోలీసులు నాలుగు కేసులు నమోదుచేశారు. 16మందిని అరెస్టు చేశారు. రెండు కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు అయ్యింది. ఇలాంటి దాడులు జరగకుండా పోలీసు అధికారులు తమ తమ ప్రాంతంలో నిఘా ఉంచాలని ఆదేశించా"మని చెప్పారు.

రైతుల పట్ల బ్యాంకులు ఉదారంగా వ్యవహరించాలి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రుణ చెల్లింపుల విషయంలో బ్యాంకులు రైతుల పట్ల ఉదారంగా వ్యవహరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో రాష్ట్రంలో వ్యవసాయరంగం బలోపేతమైందన్నారు. దేశంలో వ్యవసాయ ఉత్పత్తుల సగటులో రాష్ట్రం మొదటి స్థానాన్ని ఆక్రమించిందని తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని వివరించారు. అందులో భాగంగా పామాయిల్ సాగును ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. ఆ రైతులకు బ్యాంకులు రుణాలు అందించాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో మంత్రి మాట్లాడారు. బ్యాంకులు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించి, వాటిని స్థాపించడంపై దృష్టి సారించాలని ఆదేశించారు. వాటి నుంచి ప్రజలకు ఉపాధి కలిగే అవకాశాలపై బ్యాంకులు అధ్యయనం చేయాలన్నారు. ప్రతి జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రభుత్వం ఇది వరకే దృష్టి పెట్టిందని చెప్పారు.డెయిరీ రంగాన్ని లాభసాటి వ్యాపారంగా మార్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అందుకుగానూ బ్యాంకులు డైరీ రంగంపై అధ్యయనం చేసి ప్రణాళికాబద్ధంగా సహకరించాలని తెలిపారు. రుణాలకు సంబంధించి బ్యాంకులు కేవలం పట్టణాల్లోని ఆస్తులు, భూములనే ప్రామాణికంగా తీసుకుంటున్నాయని చెప్పారు. విదేశీ విద్యకు ఉన్న రుణ గరిష్ట పరిమితి రూ.7.5 లక్షలు ఇస్తున్నారనీ, దాన్ని పెంచాలని సూచించారు. నాణ్యమైన వేరుశనగ ఉత్పత్తులకు తెలంగాణ అనువైన ప్రాంతమని, అందులో దక్షిణ తెలంగాణ మరింత అనుకూలమని చెప్పారు. అలాంటి పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకులు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. 2022 - 23 సంవత్సరానికి గాను వ్యవసాయ రంగానికి రుణ లక్ష్యంలో బ్యాంకులు చేరుకున్నాయనీ, ఈ రుణాల విషయంలో మరింత ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఆర్థిక శాఖ కార్యదర్శి రొనాల్డ్‌రాస్, ఎస్ఎల్‌బీసీ అధ్యక్షులు అమిత్ జింగ్రాన్, జీఎం నాబార్డ్ డాక్టర్ వై.హరగోపాల్, ఆర్‌బీఐ డీజీఎం కేఎస్ చక్రవర్తి పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ కేసులో సిట్ దూకుడు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు మరోసారి తనిఖీలు చేశారు. హైదరాబాద్, మహబూబ్‌నగర్, జగిత్యాలలో మూడు చోట్ల ఏకకాలంలో సోదాలు చేశారు. మంగళవారం ఉదయం హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయానికి నిందితులను తీసుకొచ్చిన అధికారులు కొద్దిసేపటికే రేణుకతోపాటు ఆమె భర్త ఢాక్యానాయక్‌ను బయటకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి లంగర్‌హౌస్‌కు వెళ్లారు. ఆ తర్వాత సన్ సిటీలోని కాళీ మందిర్ సమీపంలో ఉన్న వారి స్నేహితులు, బంధువులను ప్రశ్నించారు. అంతేకాకుండా రేణుక సొంతూరు మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్‌కు సిట్ బృందం వెళ్లింది. అక్కడ వారి బంధువులను, స్నేహితులను ప్రశ్నించినట్టు తెలిసింది. రాజశేఖర్ సొంతూరు జగిత్యాల జిల్లా తాటిపల్లికి వెళ్లిన మరో బృందం అనుమానితులను విచారించినట్టు తెలిసింది. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలు, మనీ ట్రాన్సాక్షన్స్‌తోపాటు సన్నిహితులు, వారి బంధువులు ఎవరైనా పరీక్షలు రాశారా అనే కోణంలో ఆరా తీసినట్టు తెలిసింది. పరీక్ష రాసిన గోపాల్, నీలేష్‌కు నీలేష్ సోదరుడు రాజేంద్రనాయక్ డబ్బులు సమకూర్చిన విషయంపై ఆరా తీశారు. మేడ్చల్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కేతావత్ శ్రీనివాస్‌కు గోపాల్, నీలేష్‌కు ఎప్పటి నుంచి పరిచయం ఉందన్న కోణంలో విచారించారు. ఈ క్రమంలో పలు కీలక ఆధారాలతోపాటు మరికొన్ని ప్రశ్నాపత్రాలను సేకరించినట్టు సమాచారం. ఇదిలా ఉండగా లీకేజీ కేసులో కీలక అంశాలు బయటకు రావడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు సైతం ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిసింది.



లక్ష్మణరేఖ దాటుతున్నదెవరు?

(మొదటిపేజీ తరువాయి)

సర్కార్‌కు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. ఒక రాష్ట్రంలో ప్రధాని మోడీ, బీజేపీ ముఖ్య నాయకుల సభలు, ప్రచారాలు, ప్రకటనలు ముగిసాక అక్కడ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావటం ఆనవాయితీగా మారింది. సీఈసీ పనితీరుపై ప్రతిపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మార్చి 2 నాటి తీర్పు వెలువరించింది. ఇది మోడీ సర్కార్‌కు రుచించలేదు. ప్రధాని, లోక్‌సభ ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన ఒక అత్యున్నత స్థాయి కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సభ్యుల నియామకం జరపాలని తన తీర్పులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయటం ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను పెంచుతుందని తీర్పులో పేర్కొంది.

అత్యున్నత స్థాయి కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి ఒక సభ్యుడు మాత్రమే. ఈసీ సభ్యుల ఎంపికలో ఆయన నేరుగా పాల్గొనరు. ఎలాంటి వీటో అధికారమూ ఆయనకు లేదు. ప్రభుత్వ పాలన (కార్యనిర్వాహకం)లో జోక్యం చేసుకోవటమన్న ప్రశ్నే ఇక్కడ లేదు. ఈ తీర్పును కేంద్రం జీర్ణించుకోలేక పోతోంది. ఈ నేపథ్యంలోనే కిరణ్ రిజిజు వ్యాఖ్యలున్నాయని తెలుస్తోంది. పార్లమెంట్ వేదికగా న్యాయవ్యవస్థ పనితీరును కేంద్రం తరుచూ తప్పుబడుతోంది. కొలీజియం అమల్లో లేకుండా చేయాలని రకరకాల నివేదికలు విడుదల చేస్తోంది. న్యాయ నియామకాల సిఫారసును కొలీజియం పునరుద్ఘాటించిన తర్వాత కూడా కేంద్రం న్యాయ నియామకాలను పెండింగ్‌లో ఉంచుతోంది. తాజాగా సీఈసీ, ఇతర సభ్యుల నియామకంపైనా సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యంత బలమైన రాజకీయ నాయకుడి ముందు బానిసలా నిలబడే వ్యక్తి ఆ స్థానంలో (సీఈసీ) ఉండరాదని సంచలన తీర్పు వెలువరించింది.

ఆటపాటతో చైతన్యం

- జన చైతన్య యాత్ర విజయవంతం కోసం..
- ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శిక్షణ



నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ఆటపాటలతో ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పించేందుకు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్టు పీఎన్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింహులు తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న రాష్ట్ర స్థాయి శిక్షణా శిబిరాన్ని మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో ప్రారంభించారు. జెండాను పీఎన్ఎం జిల్లా కార్యదర్శి సిర్పలింగం ఆవిష్కరించారు. ఈసందర్భంగా కట్టా నరసింహులు మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రను విజయవంతం చేసేందుకు రాష్ట్ర శిక్షణా శిబిరానికి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకున్నదని అన్నారు. శిక్షణా శిబిరం ముఖ్య ఉద్దేశం మోడీ ప్రభుత్వం విధి విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) చేపడుతున్న జన చైతన్య యాత్రను విజయవంతం చేయడం కోసం ఆటమాట పాటతో ప్రజలను చైతన్యం చేస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, ధరలు మిన్నంటాయని, పాటలు పాడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ ధ్యేయం అని అన్నారు. ఈ జన చైతన్య యాత్ర ఈనెల 24 నుంచి నిజామాబాద్ జిల్లాలో ప్రారంభం కానుందని, ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్, ఉపాధ్యక్షులు వినోద్, ప్రభాకర్, నాయకులు లావణ్య, శ్రావణి, అనిల్ తదితర కళా బృందం పాల్గొన్నారు.

'ధరల కారం'తో షడ్రుచుల పండుగ

- సవాలక్ష సమస్యల మధ్య ఉగాదికి ఆహ్వానం
- పచ్చడిలో చేదు, వగరు లోటు



నవతెలంగాణ - కరీంనగర్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధులు

జీవితమంటేనే కష్ట సుఖాల సమ్మేళనం. తీపి, చేదు, వగరు, పులుపు.. ఇలా జీవితంలో ఎదురయ్యే వివిధ అనుభవాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పచ్చడితో నూతన తెలుగు సంవత్సరాన్ని సరికొత్తగా ప్రారంభించడం అలవాటు. సరికొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టే పర్వదినంగా భావించే ఈ పండుగ వేళ కొత్త ఆశలు.. కొంగొత్త ఆశయాలకు అడుగులు వేయాలనుకుంటారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరల మోతతో రాబడి లేక.. ఖర్చేమో భారమై సవాలక్ష సమస్యల మధ్య ఉగాది ఉషస్సు ఏమోగానీ.. బతుకుజీవుడా! అన్నట్టుగా మారింది. షడ్రుచుల పచ్చడిలో ధరల కారమే పండుగ సంబురాన్ని దూరం చేస్తోంది. ఇంధన ధరలు మొదలుకుని బియ్యం, ఉప్పుపప్పులు, కూర గాయలు ఇలా ఏవి చూసినా కొనాలంటేనే భయపడే రోజులు వచ్చాయి. వచ్చే కాస్తోకూస్తో రాబడితో ఉగాది పండుగ భోజనమూ కండుపునిండా చేయని పరిస్థితులు నెలకొన్నాయి. ఒకప్పుడు వ్యవసాయం మీద ఆధారపడుతూ, ప్రకృతిని గమనించుకుంటూ సాగిన కాలంలో ఉగాది పెద్ద పండుగే. ఆకురాలు కాలం ముగిసి వసంత రుతువు మొదలయ్యే సమయం ఇది. వ్యవసాయపరంగా పొలం పనులను ఆరంభించే సమయం ఇది. ఎండిన పొలాన్ని తిరిగి తొలకరికి అనువుగా సిద్ధం చేసుకునేవాళ్లు. ఉగాది పచ్చడిలో కనిపించే షడ్రుచులూ జీవితంలో కష్టసుఖాలను సమానంగా తీసుకోవాలి అనే సూచనతోపాటుగా ప్రకృతి పరంగా ఆ కాలంలో వేప చిగుళ్లు, మామిడి ముక్కలను ప్రసాదంగా మార్చడం కనిపిస్తోంది. కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా ఉంది. ఉగాది పచ్చడిలో వేప పువ్వు చాలా కీలకం. ఆరు రకాల్లో వేప పువ్వు ఒక్కటి. చేదు గుణం కల్గిన వేపపువ్వు పచ్చడికి కమ్మదానాన్ని తీసుకొస్తుంది. ప్రస్తుతం వేప పువ్వు కానరావడం లేదు. కొద్దికాలంగా వేప చెట్లకు వైరస్ సోకి ఎండిపోతున్నాయి. వేప చెట్ల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. దాంతో ఉగాది పచ్చడిలో వేపపువ్వు వెలితి కనిపిస్తోంది. దీనిని కూడా కొనుక్కోవాల్సి వస్తోంది. పచ్చడిలో మరో కీలకమైన పదార్థం మామిడి. వగరు రుచిగా మామిడి కాయలు పచ్చడిలో వాడుతారు. అయితే ఇటీవల కురిసిన వడగండ్ల వర్షంతో పెద్ద మొత్తంలో మామిడి తోటలు దెబ్బతిన్నాయి. ఎలా ఉన్నా ఉన్నదాంట్లో ఉగాది వేడుకలు నిర్వహించేందుకు ప్రజలు సిద్ధం అయ్యారు.

ధరలు ఇలా..

మార్కెట్‌లో మినపప్పు కిలో రూ. 170, గోధుమ పిండి కిలో రూ. 60కి చేరుకుంది. చింతపండు సాధారణ రకం రూ.100 నుంచి రూ.120, నెంబర్‌వన్ రకం రూ.200లకు చేరింది. మంచి నూనె ధర వింటే సామాన్యులకు కండ్లు బైర్లు కమ్ముతున్నాయి. రిఫైన్డ్ ఆయిల్ కిలో రూ.180, మంచి నూనె కిలో రూ.170 నుంచి రూ.190 ధర పలుకుతోంది. పంచదార కిలో రూ.50కి పెరిగింది. ఆరేండ్లలో ఇంత అధికంగా ధరలు పెరిగిన పరిస్థితి చూడలేదని ప్రజలు చెబుతున్నారు. రూ. 100 పట్టుకుని మార్కెట్‌కు వెళ్తే మూడు రకాల కూరగాయలూ రాని పరిస్థితి నెలకొంది.

ఎరువు కావాలంటే 'కులం' చెప్పాలి

- కేంద్ర మంత్రి భగవంత్ కుబ

న్యూఢిల్లీ : ఎరువుల కొనుగోలు సమయంలో ఎరువుల విక్రయ కేంద్రాల (పీఓఎస్) వద్ద రైతులు 'కులం' పేరు నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిబంధన పెట్టింది. సమాచార సేకరణకే ఈ నిబంధన పెట్టినట్టు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి భగవంత్ కుబ తెలిపారు. ఎరువుల కొనుగోలు సమయంలో రైతుల కులం వివరాలు కోరుతున్నారా? అంటూ తమిళనాడుకు చెందిన పీఎంకె రాజ్యసభ సభ్యుడు అన్బుమణి రాందాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి మంగళవారం లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. భవిష్యత్తులో కులాల ఆధారంగా రైతులకు ఎరువులపై రాయితీ వర్తింపజేసే ఆలోచన ఏమైనా ఉందా? అని ఎంపీ ప్రశ్నించగా అటువంటి యోచన పరిగణనలో లేదని కేంద్ర మంత్రి వెల్లడించారు.

10,302 ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీ

ప్రభుత్వ రంగ సంస్థల్లో 10,302 ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. 2023 జనవరి 1 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల్లో 5,768 ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులు, 4,534 ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

రైతులకు ఏపిలోనే అత్యధిక రుణభారం

దేశంలో రైతులపై అత్యధిక రుణభారం ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. ప్రతి రైతుపై సగటున రూ.2,45,554.00 అప్పు ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ ఖరాడి వెల్లడించారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రతి రైతుపై అప్పు విషయంలో దేశంలో ఐదో స్థానంలో తెలంగాణ నిలిచింది. తెలంగాణలో ప్రతి రైతుపై రూ.1,52,113 అప్పున్నట్టు మంత్రి తెలిపారు.

రూ.6,627.86 విద్యుత్ బకాయిలు ఏపీకి తెలంగాణ చెల్లించాలి

తెలంగాణకు 2014 జూన్ 2 నుంచి 2017 జూన్ 10 వరకు విద్యుత్ సరఫరా చేసినందుకు ఆ రాష్ట్రం తమకు రూ.6,627.86 కోట్లు (2021 ఏప్రిల్ 30 నాటికి) చెల్లించాల్సి ఉందని ఆంధ్రప్రదేశ్ తెలిపిందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. విద్యుత్ సరఫరా చేసినందుకు గానూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌కు (2022 జులై 31 నాటికి) అసలు రూ.3,441,78 కోట్లు, ఆలస్యం చేసినం దుకు సర్‌చార్జి కింద రూ.3,315.14 కోట్లు (మొత్తంగా రూ.6,756.92 కోట్లు) చెల్లించాల్సి ఉందని కేంద్ర విద్యుత్ శాఖ ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.





సీఐటీయూలో 2,400 మంది చేరిక..

- పోరాట సంఘంలోకే బీడీ కార్మికులు, టేకేదార్లు
- బీడీ రంగంపై ఆంక్షలు ఎత్తేయాలి
- చట్టబద్ధ సౌకర్యాల కోసం పోరు : ఎస్ రమ



నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కామారెడ్డి జిల్లా దొమకొండ, బీబీపేట్ మండలాల నుంచి సుమారు 2400 మంది బీడీ కార్మికులు సీఐటీయూలో చేరారు. పోరాట సంఘంలోనే భాగస్వామ్యం అవుతామంటూ వివిధ సంఘాలకు రాజీనామా చేసి సీఐటీయూ జెండా పట్టారు. మంగళవారం కామారెడ్డి జిల్లా దొమకొండలోని పైడిమర్రి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వివిధ సంఘాల నుంచి కార్మికులు సీఐటీయూలో చేరారు. వారిని బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కార్మిక హక్కుల పోరాటాలకు సీఐటీయూ కేరాఫ్‌గా నిలిచిందన్నారు. కార్మికుల చట్టబద్ధ సౌకర్యాల సాధనకు కామారెడ్డి జిల్లాలో భవిష్యత్తు ఉద్యమాలు చేపడతామని, జిల్లాను పోరాట కేంద్రంగా మలుస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ రంగంపై తీవ్రమైన ఆంక్షలు విధిస్తూ మహిళల ఉపాధి దెబ్బతిస్తున్నాయని విమర్శించారు. ప్రత్యామ్నాయ ఉపాధి చూపకుండా ఆంక్షలు విధించడం సరికాదని అన్నారు. కామారెడ్డి జిల్లాలో ఈ రంగంపై లక్షన్నరకు పైగా కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని వివరించారు. కార్మికులకు 24 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే టేకేదార్లు, చాట, ప్యాకర్లు, బీడీ కార్మికుల్లో అర్హులైన అందరికీ జీవనభృతి కల్పించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని అన్నారు. బీడీ కార్మికుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్‌లో జరుగుతున్న అవకతవకలను సవరించాలన్నారు. కార్మికులకు రావాల్సిన చట్టబద్ధ సౌకర్యాలన్నీ కల్పించాలని, లేకపోతే కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నాగారపు ఎల్లయ్య, బీడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌తో పాటు దశరథం, శంకర్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, శివాజీ, లక్ష్మీనారాయణ, రవి, నరహరి, చందు, శ్రీనివాస్, నర్సింలు రాజ్యలక్ష్మయ్య, మహాదేవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి

ఇష్టాగోష్ఠిలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిట్ ద్వారా ఈ వ్యవహారం పూర్తిగా బయటపడబోదంటూ అనుమానం వ్యక్తం చేశారు. సిట్ అంటే సిట్, స్టాండ్ మాత్రమేనని ఎద్దేవా చేశారు. గతంలో సిట్ విచారించిన కేసులన్నీ ఎక్కడపోయాయని ప్రశ్నిం చారు. డ్రగ్స్, నయీమ్ ల్యాండ్, గోల్డ్ స్టోన్ ప్రసాద్, హౌసింగ్ బోర్డు, ఎమ్మెల్యే కొనుగోలు అంశంపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు. మంగళవారం అసెంబ్లీలోని సీఎల్పీ కార్యాలయంలో ఇష్టాగోష్ఠిగా విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు భర్తీ చేసిన ఉద్యోగాల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఇదే అంశంపై హైకోర్టులో గంట సేపు వాదనలు జరిగాయని వివరించారు. ఇప్పటి వరకు సిట్ విచారించిన విషయాలు తమకు కూడా తెలపాలని కోరినట్టు వివరించారు. సిట్ రిపోర్ట్‌ను కోర్టుకు అందజేయడంతోపాటు తమకూ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పేపర్ లీకేజ్ విషయం ప్రవీణ్, రాజశేఖర్‌కే పరిమితం కాలేదన్నారు. చైర్మెన్, సెక్రెటరీలు, శంకర్ లక్ష్మిని బాధ్యులుగా చేర్చాలన్నారు. టీఎస్‌పీఎస్సీలో ఉన్న సిస్టమ్‌కు బాధ్యత ఐటీ శాఖదేనన్నారు. ఈ క్రమంలో పిరియాడికల్ అడిట్ చేయాలని సూచిం చారు. చిరు ఉద్యోగులతో కేసును మూసే కుట్ర జరుగుతున్నదని చెప్పారు. న్నారు. మంత్రి కేటీఆర్ తెలివిగా నా పరిధిలోకి రాదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. టీఎస్‌పీఎస్సీ తాళాల గుత్తిని ఆంధ్రోడి చేతిలోనే పెట్టారనీ, సిట్ విచారణ అధికారి ఏఆర్ శ్రీనివాస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తేననిన్నారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల విచారణ సమగ్ర చేయాలంటూ కోరిన కారణంగానే, తనకు నోటీసులిచ్చారని తెలిపారు.











ఆగస్ట్ 11న భోళా శంకర్

చిరంజీవి, మెహర్ రమేష్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'భోళా శంకర్'. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఉగాది పండగని పురస్కరించుకుని మేకర్స్ మెగా అభిమానులకు మంచి అప్డేట్ ఇచ్చారు. ఆగస్ట్ 11, 2023న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్‌లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు.

ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో చిరంజీవి, కీర్తి సురేష్, తమన్నా ముగ్గురూ పండగ కళ ఉట్టిపడేలా అందంగా ఉండటం విశేషం. ఇప్పటికే విడుదలైన 'భోళా శంకర్' ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంలో కీలక పాత్రల్లో ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. తమన్నా కథానాయికగా నటిస్తుండగా, కీర్తి సురేష్ చిరంజీవికి చెల్లెలుగా కనిపించనుంది.













Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886